www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

శుక్రవారం | 26-9-2025 | పేజీలు: 16 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 66 సంచిక (Issue) : 162 | శ్రీ విశ్వావసునామ సంవత్సరం, దక్షిణాయనం, శరదృతువు, ఆశ్వయుజమాసం, శుక్లపక్షం; తిథి: చవితి ఉ.9.33 తదుపరి పంచమి; నక్షత్రం: విశాఖ రా.10.09 తదుపరి అనూరాధ; వర్జ్యం: రా.2.38-4.26; దుర్ముహూర్తం: ఉ. 8.31-9.19, మ.12.30-1.18; అమృతఘడియలు: మ.12.15-2.03; రాహుకాలం: ఉ.10.30-12.00; సూర్యోదయం: 6.08; సూర్యాస్తమయం: 6.04 | హైదరాబాద్ సిటీ*

Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

స్పోర్ట్స్



పాకిస్థాన్‌తోనే భారత్ ఫైనల్

బంగ్లాపై పాక్ ఉత్కంఠ గెలుపు

● ఆసియాకప్

దుబాయ్: ఆసియాకప్ చరిత్రలో మొట్టమొదటి సారిగా భారత్-పాకిస్థాన్ జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్‌కు రంగం సిద్ధం కానుంది. గురువారం సూపర్-4లో బంగ్లాదేశ్‌తో జరిగిన లో స్కోరింగ్ థ్రిల్లర్‌లో పాక్ బౌలర్లు విశేషంగా రాణించారు. దీంతో 11 రన్స్ తేడాతో నెగ్గిన దాయాది, ఈనెల 28న భారత్‌తో టైటిల్ ఫైట్‌లో తలపడనుంది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన పాక్ 20 ఓవర్లలో 8 వికెట్లకు 135 పరుగులు చేసింది. మహ్మద్ హారిస్ (31) మహ్మద్ నవాజ్ (25), షహీన్ అఫ్రీది (19) రాణించారు. టస్కిన్‌కు మూడు.. రిషాద్, మెహెదీ హసన్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. ఆ తర్వాత స్వల్ప ఛేదనలో బంగ్లా బ్యాటర్లు పూర్తిగా తేలిపోయారు. దీంతో 20 ఓవర్లలో 9 వికెట్లకు 124 పరుగులే చేసి ఓడింది. షమీమ్ (30) ఒంటరి పోరాటం చేశాడు. పవర్‌ప్లేలోనే 36/3 స్కోరుతో జట్టు ఓటమి దిశగా పయనించింది. అలాగే వరుస విరామాల్లో పాక్ బౌలర్లు వికెట్లు తీస్తూ ఒత్తిడి పెంచారు. దీంతో స్వల్ప లక్ష్యమే అయినా బంగ్లా గట్టెక్కలేకపోయింది. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ షహీన్, రౌఫ్‌లకు మూడేసి, సయీమ్‌కు 2 వికెట్లు దక్కాయి.

చివర్లో కోలుకుంది..

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన పాక్‌ను బంగ్లా బౌలర్లు ఏమాత్రం కుదురుకోనీయలేదు. తొలి ఓవర్ నుంచే వికెట్ల పతనం సాగింది. అయితే చివర్లో హారిస్, నవాజ్‌ల ఆటతో కాస్త పరువు నిలుపుకొంది. మొదటి పది ఓవర్లలో పాక్ 46/4 స్కోరుతో తీవ్ర ఇబ్బందుల్లో పడింది. ఈ దశలో వంద రన్స్ కూడా కష్టమే అనిపించింది. కానీ మహ్మద్ హారిస్, నవాజ్‌ల హిట్టింగ్‌తో పరుగులు వేగంగా వచ్చాయి. ఆఖరి ఐదు ఓవర్లలో 52 పరుగులు చేసిన పాక్ పోరాడగలిగే స్కోరందుకుంది.

మిడిలార్డర్‌లో జితేష్‌కు చాన్స్?



లంకతో సూపర్-4 పోరు నేడు ● రాత్రి 8 గం. నుంచి సోనీ నెట్‌వర్క్‌లో..

దుబాయ్: ఆసియా కప్ ఫైనల్ బెర్త్‌ను ఇప్పటికే ఖరారు చేసుకొన్న భారత్.. సూపర్-4లో శుక్రవారం శ్రీలంకతో జరిగే ఆఖరి మ్యాచ్‌లో తలపడబోతోంది. భారత్‌కు ఈ మ్యాచ్ నామమాత్రమేగనుక కొన్ని ప్రయోగాలు చేసే అవకాశం ఉంది. వికెట్ కీపర్/బ్యాటర్ సంజూ శాంసన్ మిడిలార్డర్‌లో ఇమడలేక పోతుండడంతో.. ఆ స్థానంలో జితేష్ శర్మకు చాన్స్ దక్కొచ్చు. ఫినిషర్‌గానూ అతడిని పరీక్షించడానికి ఇదే చివరి చాన్స్ కూడా. కాగా, టీమిండియాను ఎక్కువ ఆందోళనకు గురిచేస్తున్న సమస్య ఫీల్డింగ్. టోర్నీలో మొత్తం 10 క్యాచ్‌లు చేజార్చగా.. ఒక్క బంగ్లాతో మ్యాచ్‌లోనే ఐదు క్యాచ్‌లు వదిలేశారు. ఫీల్డింగ్ కోచ్ దిలీప్ ఇటీవలే ప్రత్యేకంగా సాధన చేయించిన తర్వాత కూడా భారత ఫీల్డర్లలో మార్పు రాలేదు. కనీసం ఫైనల్ నాటికైనా టీమిండియా ఫీల్డింగ్ మెరుగుపడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కెప్టెన్ సూర్యకుమార్ వైఫల్యం జట్టును మరింత ఒత్తిడికి గురిచేస్తోంది. అభిషేక్ శర్మ అదరగొడుతున్నా.. గిల్ టీ20 తరహాలో బ్యాటింగ్ చేయలేకపోవడం విమర్శలకు దారితీస్తోంది. ఇక స్టార్ పేసర్ బుమ్రాకు విశ్రాంతినిచ్చే అవకాశం ఉంది. మరోవైపు రెండు వరుస ఓటములతో టోర్నీ నుంచి అవుటైన లంక.. ఈ మ్యాచ్‌లోనైగా గెలిచి పరువు దక్కించుకోవాలనుకొంటోంది.

జట్లు (అంచనా): అభిషేక్, గిల్, సూర్యకుమార్, తిలక్ వర్మ, శాంసన్/జితేష్ (వికెట్ కీపర్), శివం దూబే, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, కుల్దీప్, వరుణ్ చక్రవర్తి, బుమ్రా/అర్షదీప్ సింగ్.

శ్రీలంక: పథుం నిస్సంక, కుశాల్ మెండిస్ (వికెట్ కీపర్), కుశాల్ పెరీరా, అసలంక (కెప్టెన్), కమిందు మెండిస్, షనక, హసరంగ, కరుణరత్నే, చమీర, తీక్షణ.

రాహుల్ హాఫ్ సెంచరీ

● భారత్ 'ఎ' 169/2



లఖ్‌నవూ: కేఎల్ రాహుల్ (74 రిటైర్డ్ హర్ట్) హాఫ్ సెంచరీతో సత్తా చాటడంతో ఆస్ట్రేలియా 'ఎ' జట్టుతో రెండో అనధికార టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో భారత్ 'ఎ' 169/2 స్కోరు చేసింది. 412 పరుగుల లక్ష్య ఛేదనలో..విజయానికి మనోళ్లు చివరి రోజు 243 పరుగులు చేయాల్సి ఉంది. ఓవర్‌నైట్ 16/3తో రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ఆసీస్ 'ఎ' 185 రన్స్‌కే కుప్పకూలింది. బ్రార్, మానవ్ చెరో మూడు, సిరాజ్, యశ్ ఠాకూర్ రెండేసి వికెట్లు పడగొట్టారు. తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 'ఎ' 420, భారత్ 'ఎ' 194 రన్స్ చేశాయి.

'ఆసియా ఆర్చరీ'కి జ్యోతి సురేఖ

న్యూఢిల్లీ: కాంపౌండ్ ఆర్చర్ జ్యోతి సురేఖ ఆసియా ఆర్చరీ చాంపియన్‌షిప్‌నకు ఎంపికైంది. గురువారం సోనేపట్‌లో జరిగిన సెలెక్షన్ ట్రయల్స్‌లో అద్భుత ప్రదర్శన కనబరచిన సురేఖ ఎనిమిదోసారి ఈ టోర్నీ బెర్త్‌ను పట్టేసింది. నవంబరు 7 నుంచి 14 వరకు బంగ్లాదేశ్‌లో ఈ చాంపియన్‌షిప్ జరగనుంది.



భారత్ 'ఎ' మహిళల విజయం

బెంగళూరు: షఫాలీ వర్మ (70), మమత (56 నాటౌట్) అర్ధ శతకాలతో మెరవడంతో..వన్డే వరల్డ్ కప్ వామప్ మ్యాచ్‌లో భాగంగా గురువారం న్యూజిలాండ్‌పై భారత్ 'ఎ' మహిళలు నెగ్గారు. తొలుత కివీస్ 273/9 స్కోరు చేసింది. అనంతరం వర్షం వల్ల కుదించిన మ్యాచ్‌లో మనోళ్లు 39.3 ఓవర్లలో 226/6 స్కోరు చేసి గెలుపొందారు.

ఇంగ్లండ్ భారీ విజయం : భారత మహిళలతో జరిగిన మరో వామప్ మ్యాచ్‌లో ఇంగ్లండ్ 153 పరుగులతో నెగ్గింది. తొలుత ఇంగ్లండ్ 50 ఓవర్లలో 340/9 స్కోరు చేసింది. బ్రంట్ (120 రిటైర్డ్ హర్ట్) శతక్కొట్టింది. భారీ ఛేదనలో భారత్ 34 ఓవర్లలో 187 పరుగులకే కుప్పకూలింది. ఈ మ్యాచ్‌లో హైదరాబాద్ బౌలర్ అరుంధతి రెడ్డి గాయపడింది. ఆమెను వీల్‌చైర్‌లో బయటికి తీసుకెళ్లాల్సివచ్చింది.

పడిక్కళ్‌కు చోటు

వైస్ కెప్టెన్‌గా జడేజా

నితీశ్ కుమార్ ఫిట్ ● కరుణ్‌పై వేటు

వెస్టిండీస్‌తో సిరీస్‌కు భారత జట్టు



పడిక్కళ్





న్యూఢిల్లీ: వెస్టిండీస్‌తో జరిగే రెండు టెస్టుల సిరీస్ కోసం భారత క్రికెట్ జట్టును గురువారం ప్రకటించారు. 15 మందితో కూడిన బృందానికి శుభ్‌మన్ గిల్ నేతృత్వం వహిస్తుండగా, వైస్ కెప్టెన్‌గా ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజాను నియమించారు. ఇంగ్లండ్ పర్యటనలో డిప్యూటీగా వ్యవహరించిన రిషబ్ పంత్ గాయం నుంచి ఇంకా కోలుకోలేదు. ప్రస్తుతం ఆసియాకప్ కోసం దుబాయ్‌లో ఉన్న కెప్టెన్ గిల్, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్, కోచ్ గంభీర్ సమావేశమై జట్టును ప్రకటించారు. అక్టోబరు 2 నుంచి అహ్మదాబాద్‌లో తొలి టెస్టు జరుగనుంది. మరోవైపు దులీప్ ట్రోఫీ, భారత్ 'ఎ' జట్ల తరఫున విశేషంగా రాణించిన దేవ్‌దత్ పడిక్కళ్‌కు మరోసారి పిలుపందింది. గతేడాది అతను రెండు టెస్టులాడాడు. అలాగే గాయం నుంచి కోలుకున్న ఆంధ్ర ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డిని సెలెక్టర్లు ఎంపిక చేశారు. పంత్ గాయంతో దూరంకావడంతో ధ్రువ్ జురెల్ ప్రధాన కీపర్‌గా ఉండనుండగా, అతడికి బ్యాకప్‌గా ఎన్.జగదీశన్‌ను తీసుకున్నారు. అయితే ఇంగ్లండ్‌తో సిరీస్ ఆడిన కరుణ్ నాయర్, పేసర్ శార్దూల్ ఠాకూర్‌కు మాత్రం జట్టులో చోటు దక్కలేదు. కరుణ్ నుంచి తాము ఎక్కువగా ఆశించినప్పటికీ అతను నిరాశపర్చినట్టు చీఫ్ సెలెక్టర్ అగార్కర్ అభిప్రాయపడ్డాడు. అటు తనపై వేటుకు కారణమేంటో సెలెక్టర్లనే అడగాలని కరుణ్ తేల్చాడు. రిజర్వ్ ఓపెనర్‌గా ఉన్న అభిమన్యు ఈశ్వరన్, పేసర్ ఆకాశ్ దీప్‌లను ఇరానీ కప్‌లో రెస్టాఫ్ ఇండియాకు ఎంపిక చేశారు. మరో పేసర్ అర్షదీప్ సింగ్‌ను కూడా పరిగణనలోకి తీసుకోలేదు. పని ఒత్తిడి కారణంగా స్టార్ పేసర్ బుమ్రాకు విశ్రాంతినిస్తారనే కామెంట్స్ వినిపించినా అతడిని కూడా ఆడించబోతున్నారు. స్పిన్ విభాగంలో అక్షర్, జడేజా, కుల్దీప్, సుందర్ ఉన్నారు.

భారత టెస్టు జట్టు: గిల్ (కెప్టెన్), రవీంద్ర జడేజా, జైస్వాల్, రాహుల్, సాయి సుదర్శన్, పడిక్కళ్, జురెల్, జగదీశన్, నితీశ్ కుమార్, వాషింగ్టన్ సుందర్, అక్షర్, కుల్దీప్ యాదవ్, బుమ్రా, సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ.



సూర్య

రాజకీయ వ్యాఖ్యలొద్దు..

సూర్యకు రెఫరీ మందలింపు

పాక్ క్రికెటర్లపై భారత్ ఫిర్యాదు

దుబాయ్ : పాకిస్థాన్‌తో ఆసియా కప్ గ్రూప్ దశ మ్యాచ్ అనంతరం చేసిన వ్యాఖ్యలతో టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ చిక్కుల్లో పడే పరిస్థితి ఎదురైంది. ఈ వ్యాఖ్యలపై ఐసీసీకి పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో బీసీసీఐ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, క్రికెట్ ఆపరేషన్స్ మేనేజర్‌తో కలిసి సూర్యకుమార్ విచారణకు హాజరయ్యాడు. రాజకీయ ప్రేరేపిత వ్యాఖ్యలకు దూరంగా ఉండాలని ఈ సందర్భంగా సూర్యకు రెఫరీ సూచించినట్టు తెలిసింది. అయితే ఆ వ్యాఖ్యలకుగాను సూర్యకుమార్‌కు విధించే శిక్షను రెఫరీ నిర్ధారించలేదు. కానీ..సూర్య వ్యాఖ్యలు లెవల్-1 తప్పిదంగా భావిస్తున్నారు. దాంతో అతడిని హెచ్చరించడమో లేదంటే మ్యాచ్ ఫీజులో 15 శాతం కోత విధించడమో చేస్తారని టోర్నమెంట్ వర్గాలు వెల్లడించాయి. సూర్యకుమార్ చేసిన వ్యాఖ్యలపై పాకిస్థాన్ జట్టు యాజమాన్యం తనకు రెండు నివేదికలు అందజేసిందని మ్యాచ్ రెఫరీ రిచీ రిచర్డ్‌సన్ భారత జట్టు యాజమాన్యానికి ఈ-మెయిల్ పంపాడు. పాకిస్థాన్ చేసిన ఫిర్యాదులు, అందుకు సంబంధించిన ఆధారాలను పరిశీలిస్తే.. సూర్యకుమార్ వ్యాఖ్యలు క్రికెట్ ప్రతిష్ఠను భంగపరిచేలా ఉన్నట్టు తెలుస్తోందని రిచర్డ్‌సన్ పేర్కొన్నాడు.

సూర్య ఏమన్నాడంటే..

ఈనెల 14న పాకిస్థాన్‌తో మ్యాచ్‌లో భారత్ ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. మ్యాచ్ తర్వాత సూర్య మాట్లాడుతూ.. 'పహల్గామ్ దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు అండగా నిలిచేందుకు ఇంతకంటే అద్భుతమైన సమయం ఉండదు. ఆ కుటుంబాలకు మేం సంఘీభావం ప్రకటిస్తున్నాం. అసమాన ధైర్య సాహసాలు ప్రదర్శించిన మా భద్రతా బలగాలకు ఈ విజయాన్ని అంకితం చేయాలనుకుంటున్నాం' అని అతడు చెప్పాడు. అంతేకాదు..బీసీసీఐ, తమ ప్రభుత్వ సూచన మేరకు మ్యాచ్ తర్వాత ప్రత్యర్థి జట్టు క్రికెటర్లతో కరచాలనం చేయలేదని కూడా సూర్యకుమార్ తెలిపాడు.

హారిస్, ఫర్హాన్‌పై భారత్ ఫిర్యాదు

పాక్ ఆటగాళ్లు హారిస్ రౌఫ్, సాహిబ్‌జాదా ఫర్హాన్‌పై ఐసీసీకి బీసీసీఐ ఫిర్యాదు చేసింది. ఈనెల 21న భారత్‌తో మ్యాచ్ సందర్భంగా వారు ప్రవర్తించిన తీరు రెచ్చగొట్టేవిధంగా ఉందని ఆ ఫిర్యాదులో పేర్కొంది. తమపై భారత్ సైనిక చర్య విఫలమైందన్న కోణంలో..విమానం కూలిపోతున్న తీరుగా పాక్ పేసర్ రౌఫ్ సైగలు చేశాడు. అలాగే భారత ఓపెనర్లు అభిషేక్, గిల్‌ను రౌఫ్ దూషించాడు. ఇక..అదే మ్యాచ్‌లో హాఫ్ సెంచరీ సంబరాన్ని ఓపెనర్ ఫర్హాన్ 'గన్ ఫైరింగ్' తరహాలో చేసుకున్నాడు.

నేడు పాక్ క్రికెటర్ల విచారణ

బీసీసీఐ చేసిన ఫిర్యాదుపై పాకిస్థాన్ ఆటగాళ్లు రౌఫ్, ఫర్హాన్‌లను రెఫరీ రిచీ రిచర్డ్‌సన్ శుక్రవారం విచారించనున్నాడు. బంగ్లాదేశ్‌తో పాకిస్థాన్ మ్యాచ్ ఆడుతున్న నేపథ్యంలో గురువారం వారిని విచారించలేదు.

బిజినెస్

అమ్మకానికి హైదరాబాద్ 'సైబర్ పెరల్'

క్యాపిటల్‌ల్యాండ్ ఇండియా ట్రస్ట్ వెల్లడి

న్యూఢిల్లీ: ప్రముఖ ప్రాపర్టీ ట్రస్ట్ క్యాపిటల్‌ల్యాండ్ ఇండియా ట్రస్ట్ (క్లింట్) చెన్నై, హైదరాబాద్‌లోని తన రెండు వాణిజ్య ఆస్తులను అమ్మకానికి పెట్టింది. ఈ రెండు ఆస్తులను రూ.1,103 కోట్లకు విక్రయించేందుకు ఇప్పటికే ఒక సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నట్టు తెలిపింది. హైదరాబాద్, హైటెక్ సిటీ సమీపంలోని సైబర్‌పెరల్, చెన్నైలోని సైబర్ వేల్ టవర్లు ఈ సంస్థ చేతిలో ఉన్నాయి. 2007లో సింగపూర్ స్టాక్ ఎక్స్ఛేంజీలో లిస్టయిన తర్వాత క్లింట్ ఆస్తులను అమ్మడం ఇదే మొదటిసారి. అనేక ఐటీ, బీఎఫ్ఎస్ఐ కంపెనీలు కొలువు తీరిన ఈ రెండు వాణిజ్య ఆస్తుల విస్తీర్ణం 14 లక్షల చదరపు అడుగులు (ఎస్ఎఫ్‌టీ)గా ఉంది.

హైదరాబాద్‌లో 'బీసీజీ' కార్యాలయం

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): మరో ప్రముఖ అమెరికా సంస్థ హైదరాబాద్‌లో కొలువు తీరింది. మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీ రంగంలో ఉన్న బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ (బీసీజీ) హైదరాబాద్‌లో తన కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపింది. ముంబై, ఢిల్లీ, చెన్నై, బెంగళూరు తర్వాత భారత్‌లో హైదరాబాద్ తమకు ఐదో స్థానమని బీసీజీ తెలిపింది. భారత్‌లో పెరుగుతున్న వ్యాపార అవకాశాలను దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్‌లోనూ తమ కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపింది.

వెండీ కొండెక్కె..

ఆల్‌టైం రికార్డు స్థాయికి కేజీ సిల్వర్ ధర..

హైదరాబాద్‌లో రూ. 1.50 లక్షలకు చేరిక



న్యూఢిల్లీ: బంగారంతో పాటు వెండి కూడా కొండెక్కుతోంది. సామాన్యులకు అందనంత పైకి ఎగబాకుతోంది. ఢిల్లీ మార్కెట్లో కిలో వెండి ధర గురువారం రూ.1,000 పెరిగి సరికొత్త జీవిత కాల గరిష్ఠ స్థాయి రూ.1.40 లక్షలకు చేరింది. హైదరాబాద్ మార్కెట్లో ఇప్పటికే రూ.1.50 లక్షలకు పెరిగింది. ఫ్యూచర్స్ మార్కెట్లోనూ కొత్త రికార్డును సృష్టించింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో డిసెంబరు డెలివరీ కాంట్రాక్టు ధర రూ.3,528 (2.63 శాతం) పెరిగి రూ.1,37,530కి చేరగా.. 2026 మార్చి కాంట్రాక్టు రేటు రూ.3,431 (2.53 శాతం) పెరుగుదలతో రూ.1,38,847కు ఎగబాకింది. అంతర్జాతీయంగా దీని ధరలు పెరగడమే ఇందుకు కారణం. ఇంటర్నేషనల్ మార్కెట్లో ఔన్స్ సిల్వర్ రేటు ఒక దశలో 45 డాలర్ల పైకి చేరి కొత్త ఆల్‌టైం రికార్డు స్థాయిని నమోదు చేసింది.

ఈ ఏడాదిలో 56 శాతం అప్

గత ఏడాది చివరి నాటికి ఢిల్లీ మార్కెట్లో రూ.89,700 స్థాయిలో ఉన్న కిలో వెండి ధర.. ఈ ఏడాదిలో ఇప్పటికే రూ.50,300 (56 శాతం) పెరిగింది. ఒక ఏడాదిలో వెండి ధరలు 50 శాతానికి పైగా పెరగడం ఇదే తొలిసారి. గడిచిన పదేళ్లలో వెండికిదే అత్యధిక వార్షిక పెరుగుదల కూడా.

పదేళ్లలో వెండి ధరల పెరుగుదల

సంవత్సరం	కిలో ధర (రూ.)	పెరుగుదల (%)
2016	39,930	19.0
2017	38,425	-3.8
2018	38,245	-0.5
2019	46,665	22.0
2020	67,383	44.4
2021	61,979	-8.0
2022	68,092	9.9
2023	73,395	7.8
2024	86,017	17.2
2025 (ఇప్పటివరకు)	1,40,000	56.0

కారణాలివీ..

- ట్రంప్ సుంకాలతో పెరిగిన అంతర్జాతీయంగా వాణిజ్య అనిశ్చితి పెరగడం
- ఫెడ్ రేట్లు తగ్గుతున్న సమయంలో డాలర్, యూఎస్ బాండ్ల రిటర్నుల రేట్లు తగ్గటంతో ఇన్వెస్టర్లు బంగారం, వెండి వంటి విలువైన లోహాల్లోకి పెట్టుబడులు మళ్లిస్తుండటం
- పారిశ్రామిక రంగాల్లో, ఎలక్ట్రానిక్ ఉపకరణాల తయారీలో వెండి వినియోగం పెరగడం
- దేశీయంగా పండగ సీజన్ గిరాకీ, రూపాయి క్షీణత కూడా వెండి ధరలను మరింత పైకి ఎగదోస్తున్నాయి.

హెచ్-1బీ వీసాల ఫీజులపై బేఫికర్

క్లయింట్లపైనే 30-70 శాతం భారం

కంపెనీల లాభాలకూ ఢోకా ఉండదు: క్రిసిల్

న్యూఢిల్లీ: హెచ్-1బీ వీసాల ఫీజును డొనాల్డ్ ట్రంప్ సర్కారు లక్ష డాలర్లకు పెంచిన ప్రభావం, భారత ఐటీ కంపెనీలపై పెద్దగా ఉండదని దేశీయ పరపతి రేటింగ్ సంస్థ క్రిసిల్ వెల్లడించింది. భారత ఐటీ సర్వీస్ కంపెనీలు ట్రంప్ పెంచిన వీసా ఫీజులో 30 నుంచి 70 శాతం భారాన్ని అమెరికా క్లయింట్లకే బదిలీ చేసే అవకాశం ఉన్నందున, వాటి నిర్వహణ లాభాలపైనా ఈ పెంపు ప్రభావం పెద్దగా ఉండదని స్పష్టం చేసింది. ఈ కంపెనీల నిర్వహణ లాభాలు గత ఏడాదితో పోలిస్తే, వచ్చే ఆర్థిక సంవత్సరం మహా అయితే 10-20 బేసిస్ పాయింట్లు (100 బేసిస్ పాయింట్లు ఒక శాతానికి సమానం) తగ్గే అవకాశం ఉందని అంచనా వేసింది. అమెరికా ప్రభుత్వం నిన్నమొన్నటి వరకు ఒక్కో హెచ్-1బీ వీసాపై 2,000 డాలర్ల నుంచి 5,000 డాలర్లు ఫీజుగా వసూలు చేసింది. ఈ నెల 21 నుంచి ఈ మొత్తాన్ని లక్ష డాలర్లకు పెంచిన సంగతి తెలిసిందే. దీంతో ఐటీ పరిశ్రమ వర్గాల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ఈ నేపథ్యంలో క్రిసిల్ ఈ నివేదిక విడుదల చేయడం విశేషం. నివేదిక ప్రధానాంశాలు..

- గత ఆర్థిక సంవత్సరం భారత ఐటీ కంపెనీల విదేశీ ఆదాయంలో అమెరికా వాటా 53 శాతం
- వీసాల ఫీజు పెంచినా ఈ ఆదాయానికి పెద్దగా ఢోకా ఉండకపోవచ్చు
- ప్రస్తుతం అమెరికాలోని భారత ఐటీ కంపెనీల ఉద్యోగుల జీతభత్యాల్లో హెచ్-1బీ వీసాల ఫీజు భారం శాతం 0.02-0.05 శాతం మాత్రమే
- హెచ్-1బీ వీసాల ఉద్యోగులు 35 శాతం వద్ద స్థిరంగా ఉన్నా, వచ్చే ఆర్థిక సంవత్సరం జీతాల ఖర్చులో వీసాల ఫీజు భారం ఒక శాతం మించుతుంది
- హెచ్-1బీ వీసాల ఉద్యోగులు 35 శాతాని కంటే తగ్గితే, ఫీజుల భారం 0.3-0.6 శాతం వరకు ఉండే అవకాశం
- హెచ్-1బీ ఉద్యోగులను క్రమంగా తగ్గించుకుంటున్న భారత ఐటీ కంపెనీలు
- 2017-25 మధ్య ఏటా సగటున 9 శాతం చొప్పున తగ్గిన హెచ్-1బీ ఉద్యోగులు
- హెచ్-1బీ వీసాల తిరస్కరణ రేటు పెరగడంతో నియర్‌షోర్ కేంద్రాలు, స్థానికుల నియామకంపై దృష్టి పెట్టిన భారత ఐటీ కంపెనీలు
- వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచే ఐటీ కంపెనీలపై ఫీజుల పెంపు ప్రభావం

బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)



	24 క్యారెట్లు	22 క్యారెట్లు	కేజీ వెండి
హైదరాబాద్	1,14,440 ▼	1,04,900 ▼	1,50,000 ▲
విజయవాడ	1,17,500 ▲	1,11,500 ▲	1,41,000 ▲
విశాఖపట్నం	1,16,630 ▼	1,05,100 ▼	1,50,000 ▲
రాజమండ్రి	1,14,440 ▼	1,04,900 ▼	1,37,900 ▼
ప్రొద్దుటూరు	1,18,000 ▼	1,08,560 ▼	1,39,900 ▲
ముంబై	1,13,349 ▼	1,03,828 ▼	1,37,040 ▲

ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)

26వ తేదీ



హైదరాబాద్	540	విజయవాడ	550
వరంగల్	542	గోదావరి	540
చిత్తూరు	578	విశాఖపట్నం	530
		డజను గుడ్లు రూ. 72	

ఫామ్‌గేట్ ధర — **వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్**



హైదరాబాద్	100	విజయవాడ	115
వరంగల్	100	గుంటూరు	117
కరీంనగర్	100	ఒంగోలు	117
మహబూబ్‌నగర్	100	చిత్తూరు	92
కర్నూలు	100	నెల్లూరు	97
విశాఖపట్నం	122	అనంతపురం	97
గోదావరి	115		

రూ.11 లక్షల కోట్లు

తగ్గిన జీఎస్‌టీ రేట్లు అమల్లోకి వచ్చిన తొలి రోజు జరిగిన డిజిటల్ చెల్లింపులివి..

ఎలా	ఎంత
ఆర్‌టీజీఎస్	8.2 లక్షల కోట్లు
నెఫ్ట్	1.6 లక్షల కోట్లు
యూపీఐ	82,477 కోట్లు

న్యూఢిల్లీ: జీఎస్‌టీ రేట్లు తగ్గడంతో వినియోగదారుల్లో కొనుగోళ్ల ఉత్సాహం వెల్లివిరిసింది. ఆర్‌బీఐ తాజా గణాంకాలే ఇందుకు నిదర్శనం. జీఎస్‌టీ రేట్లు తగ్గిన తొలి రోజున (ఈ నెల 22న) దేశంలో డిజిటల్ చెల్లింపులు ఏకంగా రూ.11 లక్షల కోట్లకు పెరిగాయి. అంతక్రితం రోజు (ఈనెల 21)న నమోదైన రూ.1.1 లక్షల కోట్ల డిజిటల్ పేమెంట్స్‌తో పోలిస్తే దాదాపు 10 రెట్లు అధికమయ్యాయి.

డిజిటల్ చెల్లింపులు ఈ మార్గాల్లో ..

- యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ)
- నేషనల్ ఎలక్ట్రానిక్స్ ఫండ్ ట్రాన్స్‌ఫర్ (నెఫ్ట్)
- రియల్ టైమ్ గ్రాస్ సెటిల్‌మెంట్ (ఆర్‌టీజీఎస్)
- ఇమ్మీడియెట్ పేమెంట్ సర్వీసెస్ (ఐఎంపీఎస్)
- డెబిట్, క్రెడిట్ కార్డులు

25% పెరిగిన ఈ-కామర్స్ విక్రయాలు: మార్కెట్ రీసెర్చ్ సంస్థ రెడ్‌సీర్ ప్రకారం.. జీఎస్‌టీ తగ్గిన తొలి రెండు రోజుల్లో ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా విక్రయాలు 23-25 శాతం మేర పెరిగాయి. ఈ-కామర్స్ లావాదేవీల్లో క్రెడిట్ కార్డు ద్వారా చెల్లింపులు దాదాపు 6 రెట్లు పెరిగి రూ.10,411 కోట్లకు, డెబిట్ కార్డు ద్వారా పేమెంట్స్ 4 రెట్లు పెరిగి రూ.814 కోట్లకు చేరాయి.

మార్కెట్ మదుపరుల్లో 25% మహిళలే..

12 కోట్లు దాటిన ఎన్ఎస్ఈ ఇన్వెస్టర్ బేస్

న్యూఢిల్లీ: దేశంలో అతిపెద్ద ఈక్విటీ ట్రేడింగ్ వేదికైన నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీ (ఎన్ఎస్ఈ) ఇన్వెస్టర్లు ఈ నెల 23 నాటికి 12 కోట్లు దాటారు. గత 8 నెలల్లో ఇన్వెస్టర్ల సంఖ్య మరో కోటి (11 కోట్ల నుంచి 12 కోట్లకు) పెరిగిందని ఎన్ఎస్ఈ గురువారం వెల్లడించింది. మొత్తం ఇన్వెస్టర్లలో 25 శాతం (ప్రతి నలుగురిలో ఒకరు) మహిళలేనని తెలిపింది.

14 ఏళ్లకు తొలి కోటి..

ఈ ఏడాది జనవరిలో ఎన్ఎస్ఈ విశిష్ట ఇన్వెస్టర్ల సంఖ్య 11 కోట్లు దాటింది. ఎక్స్ఛేంజీ కార్యకలాపాలు ప్రారంభించిన 14 ఏళ్లకు తొలి కోటి ఇన్వెస్టర్ల మైలురాయిని చేరుకుంది. ఆ తర్వాత ఏడేళ్లకు రెండు కోట్లకు చేరింది. ఆపై 3.5 ఏళ్లలో మూడు కోట్లు దాటింది. ఆ తర్వాత ఏడాదికి పైగా కాలంలో (2021 మార్చి నాటికి) 4 కోట్లకు ఎగబాకింది. అంటే, 4 కోట్ల ఇన్వెస్టర్లను సాధించేందుకు ఎక్స్ఛేంజీకి పాతికేళ్లకు పైగా సమయం పట్టింది. ఆ తర్వాత ప్రతి 6-7 నెలలకు ఇన్వెస్టర్లు కోటి మేర పెరుగుతూ వచ్చారు.

23.5 కోట్లు: ఈ నెల 23 నాటికి ఎన్ఎస్ఈలో నమోదైన మొత్తం ఇన్వెస్టర్ అకౌంట్ల సంఖ్య

33 ఏళ్లు: ఎక్స్ఛేంజీలోని 12 కోట్లకు పైగా విశిష్ట ఇన్వెస్టర్ల సగటు వయసు. దాదాపు 40 శాతం మంది 30 ఏళ్లలోపు వారే.

99.85 శాతం: ఎన్ఎస్ఈ ఇన్వెస్టర్లు దేశంలోని 99.85 శాతం పిన్ కోడ్‌లలో విస్తరించి ఉన్నారు.

మహారాష్ట్ర టాప్: రాష్ట్రాల వారీగా చూస్తే, 1.9 కోట్ల ఇన్వెస్టర్లతో మహారాష్ట్ర అగ్రస్థానంలో ఉంది. ఉత్తర ప్రదేశ్ (1.4 కోట్లు), గుజరాత్ (1.03 కోట్లు) ఆ తర్వాత స్థానాల్లో ఉన్నాయి.

25,000 దిగువకు నిఫ్టీ

సెన్సెక్స్ 556 పాయింట్లు డౌన్

ముంబై: స్టాక్ మార్కెట్ ప్రామాణిక సూచీలు వరుసగా ఐదో రోజూ నష్టపోయాయి. సెన్సెక్స్ 555.95 పాయింట్లు కోల్పోయి 81,159.68 వద్దకు జారుకోగా.. నిఫ్టీ 166.05 పాయింట్లు పతనమై 25,000 దిగువ స్థాయి 24,890.85 వద్ద ముగిసింది. ఈక్విటీ వర్గాల సంపదగా పరిగణించే బీఎస్ఈ నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.3.21 లక్షల కోట్ల మేర తరిగిపోయి రూ.457.35 లక్షల కోట్లకు పడిపోయింది. విదేశీ సంస్థాగత పెట్టుబడుల నిరవధిక ఉపసంహరణ, హెచ్1బీ వీసా ఫీజు పెంపు ఆందోళనలు, అంతర్జాతీయ మార్కెట్ల బలహీన సంకేతాలు ఇందుకు ప్రధాన కారణం. సెన్సెక్స్‌లోని 30 నమోదిత కంపెనీల్లో 25 నష్టపోయాయి.

ఫుడ్ ప్రాసెసింగ్‌లో రూ.65,000 కోట్ల పెట్టుబడులు

కర్నూలులో రిలయన్స్‌ప్లాంట్

తెలంగాణ, ఏపీల్లో కోకా-కోలా బాట్లింగ్ ప్లాంట్లు

న్యూఢిల్లీ: భారత ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో రూ.65,000 కోట్ల పెట్టుబడులకు రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ (ఆర్‌సీపీఎల్), మరో మూడు కోకా-కోలా బాట్లింగ్ కంపెనీలు ముందుకు వచ్చాయి. ఈ మొత్తంలో ఆర్‌సీపీఎల్ ఒక్కటే రూ.40,000 కోట్లు ఇన్వెస్ట్ చేయనుంది. ఢిల్లీలో గురువారం నుంచి శనివారం వరకు మూడు రోజుల పాటు జరుగుతున్న వరల్డ్ ఫుడ్ ఇండియా సదస్సు తొలి రోజునే ఇందుకు సంబంధించిన ఎంఓయూలపై సంతకాలు చేసినట్టు కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల శాఖ మంత్రి చిరాగ్ పాశ్వాన్ తెలిపారు. ఈ సదస్సులో రూ.లక్ష కోట్ల మేరకు పెట్టుబడి ఒప్పందాలు కుదరవచ్చన్న ఆశాభావం ప్రకటించారు. కాగా ఆర్‌సీపీఎల్ రూ.1,500 కోట్లకు పైగా పెట్టుబడితో సమీకృత ఆహార, పానీయ ఉత్పత్తుల తయారీ ప్లాంట్లు ఏర్పాటు చేయనుందన్నారు. మహారాష్ట్రలోని కటోల్, నాగ్‌పూర్, ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలులో ఈ ప్లాంట్లు ఏర్పాటు కానున్నాయి.మరోవైపు ఎస్ఎల్ఎంజీ బెవరేజెస్, హిందుస్థాన్ కోకా-కోలా బెవరేజెస్, కాంధారీ గ్రూప్ కంపెనీలు ఉమ్మడిగా రూ.25,760 కోట్ల పెట్టుబడులకు ఎంఓయూలు కుదుర్చుకున్నాయి. ఈ కంపెనీలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు ఉత్తరప్రదేశ్, బీహార్, కర్ణాటకల్లో కొత్త బాట్లింగ్ యూనిట్లు ఏర్పాటు చేయనున్నాయి.



www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

వాంగ్‌చుక్ సంస్థకు విదేశీ నిధులు కట్! 2

ఎఫ్‌సీఆర్ఏ లైసెన్సును రద్దు చేసిన కేంద్రం

లద్దాఖ్‌లో హింసకు ఆయనే కారణమని ప్రకటించిన మరుసటి రోజే కీలక నిర్ణయం

లద్దాఖ్‌లో కర్ఫ్యూ, 50 మంది అరెస్టు

కేంద్రం నన్ను బలిపశువును చేస్తోంది: వాంగ్

శుక్రవారం | 26-9-2025 | పేజీలు: 16 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 66 సంచిక (Issue) : 162

శ్రీ విశ్వావసునామ సంవత్సరం, దక్షిణాయనం, శరదృతువు, ఆశ్వయుజమాసం, శుక్లపక్షం; తిథి: చవితి ఉ.9.33 తదుపరి పంచమి; నక్షత్రం: విశాఖ రా.10.09 తదుపరి అనూరాధ; వర్జ్యం: రా.2.38-4.26; దుర్ముహూర్తం: ఉ. 8.31-9.19, మ.12.30-1.18; అమృతఘడియలు: మ.12.15-2.03; రాహుకాలం: ఉ.10.30-12.00; సూర్యోదయం: 6.08; సూర్యాస్తమయం: 6.04 | హైదరాబాద్ సిటీ*

Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

సర్కార్ చేతికి మెట్రో!

ఇక మొదటి దశ నిర్వహణ ప్రభుత్వానిదే..

13 వేల కోట్ల రుణం చెల్లింపునకు అంగీకారం.. కంపెనీ వాటా కింద ఎల్ అండ్ టీకి 2 వేల కోట్లు

కంపెనీ ప్రతినిధులతో చర్చలు.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో కుదిరిన ఒప్పందం

ముందు చెప్పిన ఆంధ్రజ్యోతి



ఎల్‌అండ్‌టీ కంపెనీ ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. చిత్రంలో సీఎస్ రామకృష్ణారావు, ఎన్వీఎస్ రెడ్డి

రెండో దశ మెట్రోకు మార్గం సుగమం.. హైదరాబాద్ నగర చరిత్రలో మరో అధ్యాయం

ఎల్ అండ్ టీతో భాగస్వామ్య ఒప్పందం కుదిరితేనే రెండో దశకు అనుమతిస్తామని కేంద్రం షరతు

ప్రతిష్టంభన తొలగించేందుకు చొరవ చూపిన సీఎం.. చర్చలకు వచ్చిన ఎల్ అండ్ టీ సీఎండీ

రెండో దశలోనూ భాగస్వామి కావాలన్న సీఎం.. రవాణా వ్యాపారం వదులుకున్నామన్న సీఎండీ

కావాలంటే మొదటి దశ ఇచ్చేస్తామని ఆఫర్.. స్వీకరించేందుకు సరేనన్న రాష్ట్ర ప్రభుత్వం

మెట్రో చేతిలో 260 ఎకరాలు.. ప్రభుత్వమే అమ్ముకోవచ్చు.. అప్పు భారం కాదని అధికార్ల అంచనా

హైదరాబాద్, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ నగర భవిష్యత్తుకు సంబంధించి కీలకమైన ముందడుగు పడింది. మెట్రో రైలు సేవలను నగరమంతా విస్తరించేందుకు అవసరమైన రెండో దశ, మూడో దశ మెట్రోల నిర్మాణానికి అడ్డంకులు తొలగిపోయాయి. రెండు, మూడు దశల్లో ఏ రకంగానూ భాగస్వామ్యం పంచుకోవడానికి సిద్ధంగా లేని ఎల్ అండ్ టీ సంస్థను సాగనంపి, తొలిదశ మెట్రోను స్వాధీనం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దాంతో దేశంలోనే తొలి ప్రైవేటు మెట్రో.. ప్రభుత్వపరం అవుతోంది. సీఎం రేవంత్ రెడ్డి గురువారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎల్ అండ్ టీ ప్రతినిధులతో చర్చలు జరిపారు. మెట్రో మొదటి దశ కింద ఉన్న రూ.13 వేల కోట్ల అప్పులను ప్రభుత్వం తీసుకోవడానికి అంగీకరించారు. హైదరాబాద్ మెట్రో రైల్ స్పెషల్ పర్పస్ వెహికిల్‌లో ఎల్ అండ్ టీ భాగమైన రూ.5,900 కోట్ల మొత్తంలో రూ.2000 కోట్లు వన్ టైం సెటిల్‌మెంట్ కింద చెల్లించేందుకు సమ్మతి తెలిపారు. ఈ ప్రక్రియ ముగిసిన వెంటనే మెట్రో తొలిదశ నిర్వహణ ప్రభుత్వం చేతికి వస్తుంది. రెండోదశ పనులకు

మిగతా 10వ పేజీలో...

కాళేశ్వరంపై రంగంలోకి సీబీఐ!

ఎన్డీఎస్ఏ, విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఘోష్ కమిషన్ దర్యాప్తు నివేదికల్వండి

సీఎస్‌కు సీబీఐ అధికారుల లేఖ

నివేదికలు పరిశీలించాకే న్యాయ సలహా మేరకు ప్రాథమిక దర్యాప్తు

ఐఏఎస్‌ల పాత్ర ఉన్నందున కేంద్రం అనుమతి తప్పనిసరి

కేసీఆర్, హరీశ్‌ల కోసం గవర్నర్ అనుమతి

అన్నీ వచ్చాకే పూర్తి స్థాయి దర్యాప్తు

హైదరాబాద్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా జరిగిన అవకతవకలపై విచారణ జరపాలని రాష్ట్ర ప్రభుత్వం నుంచి విజ్ఞప్తిని అందుకున్న సీబీఐ ఈ అంశంపై ప్రాథమిక ఆధారాలు సేకరించడం ప్రారంభించింది. కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై సీబీఐ విచారణ కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల మొదటి వారంలో సీబీఐకి లేఖ రాసింది. తెలంగాణకు సంబంధించి సీబీఐ కేసుల నమోదుకు అనుమతి నిరాకరిస్తూ

మిగతా 9వ పేజీలో...

స్మితా సభర్వాల్‌పై చర్యలొద్దు

కాళేశ్వరం కమిషన్ నివేదిక ఆధారంగా ఆమెపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దు 3

కేసీఆర్, హరీశ్, ఎస్కే జోషి పిటిషన్లతో కలిపి స్మిత వేసిన పిటిషన్‌పై విచారణ: హైకోర్టు



రాష్ట్రంలోనూ 69% రిజర్వేషన్లు

కరుణానిధి స్ఫూర్తితో అమలు

స్థానిక ఎన్నికల్లో ఓబీసీలకు 42%, ఎస్సీ, ఎస్టీలకు 27 శాతం

తమిళనాడు తరహాలో తెలంగాణలో 'విద్యార్థులకు అల్పాహార పథకం'

వచ్చే విద్యాసంవత్సరం నుంచి అమలు

ప్రభుత్వ పాఠశాలల్లో ఇకపై నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ కూడా..

చెన్నైలో తమిళనాడు ప్రభుత్వం నిర్వహించిన భారీ సభలో సీఎం రేవంత్

రేవంత్ నాయకత్వంలో అన్ని రంగాల్లో తెలంగాణ ముందంజ: స్టాలిన్

చెన్నై, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి స్ఫూర్తితో తెలంగాణలో గణనీయంగా రిజర్వేషన్లు అమలు చేయబోతున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓబీసీలకు 42 శాతం, ఎస్సీ, ఎస్టీలకు 27 శాతం మొత్తంగా 69 శాతం రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటించారు. అలాగే, తమిళనాడు ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న 'విద్యార్థులకు అల్పాహార పథకం'ను వచ్చే విద్యా సంవత్సరం నుంచి తెలంగాణలోనూ అమలు చేస్తామని, ప్రభుత్వ పాఠశాలల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులను కూడా నిర్వహిస్తామని వెల్లడించారు. 'విద్యలో తమిళనాడు అగ్రస్థానం' పేరిట చెన్నైలోని నెహ్రూ ఇండోర్ స్టేడియంలో

మిగతా 10వ పేజీలో...

'స్థానికం'.. సర్వం సిద్ధం! 10

నేడు ఏ క్షణమైనా జీవో.. ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండండి: సీఎం 3



హైదరాబాద్ బాగ్‌అంబర్‌పేటలో సీఎం చేతుల మీదుగా ప్రారంభానికి సిద్ధమైన బతుకమ్మకుంట చెరువు

బతుకమ్మ కుంటకు పునరుజ్జీవం 9

కబ్జాలు, పిచ్చిమొక్కలతో నిండిన ఆ కుంటకు జీవం పోసిన హైడ్రా

14ఎకరాల్లో చెరువు.. కబ్జాలతో 5.15 ఎకరాలకు.. రూ.7.15 కోట్లతో పునరుద్ధరణ

పిక్నిక్ స్పాట్‌గా సర్వాంగసుందరంగా ముస్తాబు.. నేడు ప్రారంభించనున్న సీఎం రేవంత్

రేపు గ్రూప్-1 అభ్యర్థులకు నియామక పత్రాలు.. శిల్పకళావేదికలో అందజేయనున్న సీఎం

వాయుసేన శక్తికి మరింత తేజస్

హెచ్‌ఏఎల్ నుంచి 97 దేశీయ యుద్ధ విమానాల కొనుగోలుకు రక్షణ శాఖ ఒప్పందం

రూ. 62 వేల కోట్లతో భారీ డీల్

105 కంపెనీల భాగస్వామ్యం.. ఏటా 11 వేల ఉద్యోగాలు.. 2027-28 నుంచి సరఫరా



న్యూఢిల్లీ, సెప్టెంబరు 25: మన వాయుసేన నుంచి మిగ్-21 యుద్ధ విమానాలకు వీడ్కోలు పలుకుతున్న వేళ దేశీయ యుద్ధ విమాన కొనుగోళ్ల కోసం ఓ పెద్ద ఒప్పందం జరిగింది. హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్‌ఏఎల్) నుంచి వాయుసేన కోసం 97 తేజస్ ఎంకే-1ఏ జెట్లను రూ. 62,370 కోట్లతో కొనుగోలు చేయడానికి రక్షణ మంత్రిత్వ శాఖ ఒప్పందం చేసుకుంది. 97 యుద్ధ విమానాల్లో సింగిల్ సీట్ ఫైటర్ ఎయిర్ క్రాఫ్ట్‌లు 68, రెండు సీట్ల శిక్షణ విమానాలు 29 ఉన్నాయి. వీటితో అనుబంధ పరికరాలు కూడా భారత వాయుసేనకు అందించాల్సి ఉంటుంది. 2027-28 నుంచి ఈ తేలికపాటి యుద్ధ విమానాల (ఎల్‌సీఏ) సరఫరా

మిగతా 2వ పేజీలో...

స్వదేశీ సిమ్యులేటర్లు

రక్షణ రంగంలో మరో మైలురాయి! 10

టీ-వర్క్స్ వేదికగా ఉత్పత్తి.. ధర తక్కువ, నాణ్యత ఎక్కువ

ఫైటర్ జెట్ సిమ్యులేటర్ దిగుమతి చేసుకుంటే 50 కోట్లు

దేశీయంగా 25-30 కోట్లకే తయారీ.. నవకానికే నాంది

ఇంజనీర్లకు ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు ప్రశంస

ఆలయ భూములకు 'హైడ్రా' రక్షణ!

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో భూముల అప్పగింతకు ప్రతిపాదన


హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో మంత్రి కొండా సురేఖ భేటీ

ఆలయ భూముల కబ్జాలు, పరిరక్షణ చర్యలపై చర్చ

త్వరలో సీఎం ముందుకు ఫైల్.. ఆమోదం రాగానే రంగంలోకి..

రాష్ట్రవ్యాప్తంగా దేవాదాయ భూములు అన్యాక్రాంతం

స్వాధీనం కోసం కొనసాగుతున్న ప్రత్యేక డ్రైవ్



హైదరాబాద్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఖాళీ స్థలాలు ఎక్కడ కనిపించినా కబ్జాల పాలవుతున్నాయి. ప్రభుత్వ, ప్రైవేటు భూములన్న తేడా లేకుండా ఆక్రమణలకు గురవుతున్నాయి. అందులోనూ ఆలయాల భూములు, స్థలాల ఆక్రమణ విచ్చలవిడిగా సాగుతోంది. ఈ క్రమంలో దేవుడి భూముల పరిరక్షణకు దేవాదాయ శాఖ సిద్ధమైంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రభుత్వ భూములు, నాలాలు, చెరువుల ఆక్రమణలను సమర్థవంతంగా అడ్డుకుంటున్న 'హైడ్రా'కు దేవాదాయ భూముల పరిరక్షణ బాధ్యతలు అప్పగించాలని ప్రాథమికంగా నిర్ణయించింది. రాష్ట్రంలో ప్రైవేటు వ్యక్తులు, ట్రస్టీల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఆలయాలు కాకుండా దేవాదాయ శాఖ పరిధిలోకి వచ్చే ఆలయాలు, మఠాలు మొత్తం 12,645 ఉన్నాయి. వాటికి 84,195 ఎకరాల వరకు భూమి ఉంది. అయితే ఇందులో నాలుగో వంతు భూములు, స్థలాలు కబ్జాల

మిగతా 10వ పేజీలో...



ఇక గ్రూప్-2, 3 భర్తీపై దృష్టి!

19 నెలల్లోనే గ్రూప్-1 ప్రక్రియను పూర్తిచేసిన టీజీపీఎస్సీ

గత 40 ఏళ్లలోనే అత్యంత తక్కువ వ్యవధిలో భర్తీ

గ్రూప్-2లో 783 పోస్టులు, గ్రూప్-3లో 1365

ఇప్పటికే పూర్తైన పరీక్షలు, ఫలితాల వెల్లడి

హైదరాబాద్, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): గ్రూప్-1 నియామకాల ప్రక్రియ పూర్తయింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక మొట్టమొదటిసారిగా నిర్వహించిన గ్రూప్-1ను కేవలం 19నెలల్లోనే పూర్తిచేసిన టీజీపీఎస్సీ. తాజాగా గ్రూప్-2, గ్రూప్-3 నియామక ప్రక్రియనూ పూర్తిచేయడంపై దృష్టి పెట్టింది. ఉమ్మడి రాష్ట్రం నుంచి ఇప్పటిదాకా గత 40 ఏళ్లలో మొత్తం ఐదుసార్లు గ్రూప్-1 పరీక్ష నిర్వహించగా అత్యంత తక్కువ సమయంలో ప్రక్రియ పూర్తయిన సందర్భం ఇదే. వాస్తవానికి గ్రూప్-1 నియామక ప్రక్రియ పూర్తయ్యాకే భర్తీ చేస్తే బ్యాక్‌లాగ్ పోస్టులు ఉండవని భావించిన కమిషన్.. గ్రూప్-2, గ్రూప్-3 ప్రక్రియను పక్కనబెట్టింది. కోర్టు తీర్పుతో గ్రూప్-1ను విజయవంతంగా పూర్తి చేసిన కమిషన్, 2022 నోటిఫికేషన్‌లో ఇచ్చిన గ్రూప్-2లోని 783 పోస్టులు, 2023లో ఇచ్చిన

మిగతా 9వ పేజీలో...

దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల నిందితుడు

అక్తర్ ఉరిపై స్టే

జైల్లో అతడి ప్రవర్తనపై 8 వారాల్లోగా నివేదిక ఇవ్వాలని అధికారులకు సుప్రీంకోర్టు ఆదేశం

తదుపరి విచారణ 12 వారాలకు వాయిదా



న్యూఢిల్లీ, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల కేసు నిందితుడు అసదుల్లా అక్తర్ ఉరిశిక్షపై సుప్రీంకోర్టు గురువారం స్టే విధించింది. 2013లో దిల్‌సుఖ్‌నగర్‌లో జనసమ్మర్దం ఉన్న ప్రాంతంలో రెండుచోట్ల జరిగిన బాంబు పేలుళ్లలో 18 మంది మరణించగా.. 131 మంది తీవ్రగాయాలపాలైన సంగతి తెలిసిందే. ఆ పేలుళ్లకు కారకులైన నిషేధిత ఇండియన్ ముజాహిదీన్ సహవ్యవస్థాపకుడు యాసిన్ భత్కల్, అక్తర్ సహా ఐదుగురికి ఉరి శిక్ష విధిస్తూ 2016 డిసెంబరులో ఎన్ఐఏ కోర్టు ఇచ్చిన తీర్పును ఈ ఏడాది ఏప్రిల్‌లో తెలంగాణ హైకోర్టు సమర్థించింది. ఢిల్లీ జైలులో ఉన్న అక్తర్ ఈ తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేశాడు. జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్‌వీ అంజారియాతో కూడిన ధర్మాసనం ఆ పిటిషన్‌ను విచారించి.. 8 వారాల్లోగా దీనిపై నివేదికివ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. అంతవరకూ అతడి మరణశిక్షపై స్టే విధిస్తున్నట్టు తెలిపింది. ఈ కేసులో ప్రొబేషన్ అధికారులు నివేదిక సమర్పించాలని, జైల్లో నిందితుడి ప్రవర్తన, అతడికి అప్పజెప్పిన పని గురించి జైలు సూపరింటెండెంట్ నివేదిక సమర్పించాలని సుప్రీం కోరింది. అక్తర్ మానసిక స్థితిపై ప్రభుత్వ ఆసుపత్రి నుంచి నివేదిక సమర్పించాలని కూడా బెంచ్ ఆదేశించింది. తదుపరి విచారణను 12 వారాలకు వాయిదా వేసింది.



రైలు పైనుంచి నింగిలోకి దూసుకెళ్తున్న అగ్ని-ప్రైమ్ క్షిపణి

రైలు పైనుంచి క్షిపణి 2

అగ్ని-ప్రైమ్ పరీక్ష సక్సెస్

తొలిసారిగా రైలుపై నుంచి పరీక్షించిన డీఆర్డీవో

2 వేల కి.మీల దూరంలోని లక్ష్యాన్ని ఛేదించే సామర్థ్యం

రైల్ నెట్‌వర్క్‌తో దేశంలో ఎక్కడికైనా తరలించే చాన్స్

మద్యం దుకాణాలకు.. నేటి నుంచే దరఖాస్తులు 10

నోటిఫికేషన్ విడుదల.. అక్టోబరు 18 వరకు దరఖాస్తులు

ఫీజు రూ.3 లక్షలకు పెంపు.. 23న లాటరీతో కేటాయింపు

2025 డిసెంబరు 1 - 2027 నవంబరు 30 దాకా కాలవ్యవధి

దుకాణాల్లో గౌడ్లకు 15%, ఎస్సీలకు 10%, ఎస్టీలకు 5% కోటా

వాంగ్‌చుక్ సంస్థకు విదేశీ నిధులు కట్!

- ఎఫ్‌సీఆర్ఏ లైసెన్సును రద్దు చేసిన కేంద్రం
- లద్దాఖ్‌లో హింసకు ఆయనే కారణమని ప్రకటించిన మరుసటి రోజే కీలక నిర్ణయం

లేహ్, సెప్టెంబరు 25: లద్దాఖ్‌లో బుధవారం చెలరేగిన హింసకు కారణం విద్యావేత్త, సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుకేనని ఆరోపించిన కేంద్ర హోం శాఖ.. ఆయనపై చర్యలకు ఉపక్రమించింది. ఆయన స్థాపించిన 'లద్దాఖ్ విద్యా సాంస్కృతిక ఉద్యమం' అనే సంస్థకు విదేశీ నిధులు అందకుండా బ్రేక్ వేసింది. ఆ సంస్థకు విదేశీ విరాళాల నియంత్రణ చట్టం (ఎఫ్‌సీఆర్ఏ) కింద జారీ చేసిన లైసెన్సును గురువారం రద్దు చేసింది. ఆ సంస్థ పలుమార్లు ఎఫ్‌సీఆర్ఏను ఉల్లంఘించినట్లు గుర్తించామని సీబీఐ వర్గాలు చెబుతున్నాయి. కొంతకాలంగా వాంగ్‌చుక్ సంస్థ ఆర్థిక లావాదేవీలపై సీబీఐ విచారణ జరుపుతున్నా ఇంతవరకు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదు. అయితే లద్దాఖ్‌లో హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్న మరుసటి రోజే కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఇదిలా ఉండగా.. రాష్ట్ర హోదా కోసం నిరసనలు హింసాత్మకంగా మారిన లద్దాఖ్‌లో గురువారం కర్ఫ్యూ విధించారు. అల్లర్లలో ప్రమేయం ఉన్న 50 మందిని అరెస్టు చేశారు. కాగా, తాను రెచ్చగొట్టే ప్రసంగాలు చేశానని, అందుకే లద్దాఖ్‌లో హింస చెలరేగిందన్న కేంద్ర హోం శాఖ అభియోగాన్ని వాంగ్‌చుక్ ఖండించారు. కేంద్రం సమస్య నుంచి తప్పించుకోవడానికి తనను బలిపశువును చేస్తోందని ఆరోపించారు. ప్రజా భద్రత చట్టం కింద తనను రెండేళ్లు జైలులో పడేయడానికి పథకం రచిస్తోందని ఆరోపించారు. తాను జైలుకు వెళ్లడానికైనా సిద్ధమేనన్నారు. తాను స్వేచ్ఛగా ఉన్నప్పుడు కంటే జైలులో ఉన్నప్పుడే ప్రభుత్వానికి సమస్యలు పెరుగుతాయన్నారు. తాము విదేశీ విరాళాలపై ఆధారపడలేదని ఆయన పేర్కొన్నారు.

కర్ణాటకలో కులగణనకు హైకోర్టు గ్రీన్‌సిగ్నల్

బెంగళూరు, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): కర్ణాటక ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సామాజిక, విద్య సర్వేకి (కులగణన) హైకోర్టు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. కులగణన చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం లేదని, శాస్త్రీయత లేదని రాష్ట్ర ఒక్కలిగ సంఘం, అఖిల కర్ణాటక బ్రాహ్మణ మహాసభ, మాజీ ఎమ్మెల్యే, సీనియర్ న్యాయవాది కేఎన్ సుబ్బారెడ్డి తదితరులు హైకోర్టులో పిటిషన్‌లను దాఖలు చేసిన విషయం తెలిసిందే. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ విభు బక్రు, న్యాయమూర్తి జస్టిస్ జోషిల ద్విసభ్య ధర్మాసనం ఈ పిటిషన్‌లను రెండురోజులపాటు విచారించింది. ఇరుపక్షాల వాదనలను ఆలకించింది. కులగణనపై స్టే ఇచ్చేందుకు నిరాకరిస్తూ గురువారం మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను డిసెంబరు రెండో వారానికి వాయిదా వేసింది.

కాగిత ఉత్పత్తులపై జీఎస్టీ పెంపు తిరోగమన చర్య

- ఐపీఎంఏ అధ్యక్షుడు పవన్ అగర్వాల్ ఆందోళన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 25: విద్యాభ్యాసం, అక్షరాస్యతలో కీలకమైన కాగితం, కాగిత మండలి ఉత్పత్తులపై జీఎస్టీని 12 నుంచి 18 శాతానికి పెంచడంతో వినియోగదారులపై మోయలేని భారం పడుతుందని భారతీయ కాగితం ఉత్పత్తి దారుల సంఘం(ఐపీఎంఏ) ఆందోళన వ్యక్తం చేసింది. ఇది తిరోగమన చర్య అని ఐపీఎంఏ అధ్యక్షుడు పవన్ అగర్వాల్ పేర్కొన్నారు. కాగితం ఉత్పత్తులపై జీఎస్టీ పెంచడంతో విద్య, ప్యాకేజింగ్, సూక్ష్మ చిన్న మధ్య తరగతి పరిశ్రమల(ఎంఎస్ఎంఈ)తోపాటు వినియోగదారులపై బారీగా ప్రతికూల ప్రభావం చూపుతుందని గురువారం ఓ ప్రకటనలో ఆయన తెలిపారు. 'నిత్యావసర వస్తువులు, ఆహార పదార్థాలు, ఫార్మాస్యూటికల్, ఎఫ్ఎంసీజీ ఉత్పత్తుల ప్యాకేజింగ్ వరకూ కాగితం అవసరం. దీంతో ఆయా రంగాల ఉత్పత్తుల ధరలు పెరగడం అనివార్యం' అని వెల్లడించారు.

భారత్‌తో ఇంధన, వాణిజ్య సంబంధాల విస్తరణ

- అమెరికా కోరుకుంటోందన్న ఆ దేశ ఇంధన మంత్రి రైట్

న్యూయార్క్, సెప్టెంబరు 25: భారత్‌తో అమెరికా వాణిజ్యంతోపాటు ఇంధన సహకారాన్ని విస్తరించాలని కోరుకుంటోందని అగ్రరాజ్య ఇంధన శాఖ మంత్రి క్రిస్ రైట్ పేర్కొన్నారు. అమెరికాకు భారత్ అద్భుతమైన మిత్ర దేశమన్నారు. అయితే రాయితీతో రష్యా నుంచి భారత్ ముడిచమురును దిగుమతి చేసుకుంటున్న నేపథ్యంలో తమ దేశాల మధ్య విభేదాలు నెలకొన్నట్టు ఆయన అంగీకరించారు. బుధవారం న్యూయార్క్‌లో మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్ అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమే కాకుండా వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశమని, భారత్‌లో ఇంధన డిమాండ్ వేగంగా పెరుగుతోందని రైట్ పేర్కొన్నారు.

ఇకపై పోస్టల్ బ్యాలెట్లు పూర్తయ్యాకే

ఈవీఎం ఓట్ల లెక్కింపు: ఈసీ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 25: ఓట్ల లెక్కింపు ప్రక్రియలో మరింత పారదర్శకతను తెచ్చేందుకు ఎన్నికల సంఘం చర్యలు తీసుకుంది. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో మొదట పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు పూర్తయ్యాకే ఈవీఎం బ్యాలెట్ ఓట్ల లెక్కింపును మొదలుపెట్టాలని నిర్ణయించింది. ఈమేరకు కౌంటింగ్ ప్రక్రియను సవరిస్తూ నూతన మార్గదర్శకాలు జారీ చేసింది. ఇదివరకు కౌంటింగ్ రోజున సాధారణంగా ఉదయం 8గంటలకు పోస్టల్ బ్యాలెట్లు, 8:30కు ఈవీఎం బ్యాలెట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమయ్యేది. పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు పూర్తికాకున్నా ఈవీఎం బ్యాలెట్ల లెక్కింపు సాగిపోయేది. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో ఏకరీతి, స్పష్టత తీసుకురావడానికి ఎన్నికల సంఘం కొత్త నిర్ణయం తీసుకుంది. ఈ విధానం త్వరలో జరగనున్న బిహార్ అసెంబ్లీ ఎన్నికలతో అమల్లోకి రానుంది. అంగవైకల్యం ఉన్నవారు, 85ఏళ్లు పైబడిన వృద్ధులు ఇంటివద్ద నుంచే ఓటు వేసేలా ఈసీ ఇటీవల తీసుకున్న నిర్ణయం వల్ల పోస్టల్ బ్యాలెట్ల సంఖ్య బాగా పెరిగింది.

ఎన్నికల ప్రచారానికి అక్రమ నిధులు...

ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడు సర్కోజీకి ఐదేళ్ల జైలు

పారిస్, సెప్టెంబరు 25: ఎన్నికల ప్రచారానికి అక్రమంగా నిధులు పొందినట్టు రుజువు కావడంతో ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడు నికోలస్ సర్కోజీ (70)కి గురువారం పారిస్ క్రిమినల్ కోర్టు ఐదేళ్ల జైలు శిక్ష విధించింది. ఈ తీర్పుపై ఆయన అప్పీలు చేసినప్పటికీ శిక్ష వాయిదా పడదని, ఆయన జైలులో ఉండాల్సినదేనని స్పష్టం చేసింది. అయితే జైలుకు వెళ్లాల్సిన తేదీని తరువాత ప్రకటిస్తామని తెలిపింది. 2007 ఎన్నికల సందర్భంగా ఆయన లిబియా దేశం నుంచి అక్రమంగా నిధులు పొందినట్టు కేసు నమోదైంది. లిబియాకు పాశ్చాత్య దేశాలతో దౌత్య సంబంధాలు మెరుగుపడేలా కృషి చేస్తానంటూ అప్పటి ఆ దేశ అధినేత మహమ్మర్ గడాఫీకి హామీ ఇచ్చి ప్రతిఫలంగా ఎన్నికల కోసం నిధులు పొందారని కోర్టు తెలిపింది.

వాయుసేన శక్తికి మరింత 'తేజస్'

(మొదటిపేజీ తరువాయి)

ప్రారంభం కానుంది. తదనంతరం ఆరేళ్లలో సరఫరా ప్రక్రియ పూర్తవుతుంది. గతంలో 2021లో 46,898 కోట్లతో 83 తేజస్ ఎంకే-1ఏ ఎయిర్‌క్రాఫ్ట్‌ల కొనుగోలుకు ఇలాంటి ఒప్పందమే జరిగింది. తాజా ఒప్పందానికి ఈ ఏడాది ఆగస్టు 19న ప్రధాని ఆధ్వర్యంలో జరిగిన భద్రతా వ్యవహారాలపై క్యాబినెట్ కమిటీ అనుమతి ఇచ్చింది. గతంలోని ఒప్పందం కంటే ఈ ఒప్పందంలోని ఎయిర్‌క్రాఫ్ట్‌ల్లో 64% అధికంగా దేశీయ పరికరాలు, 67 అదనపు పరికరాలు ఉంటాయి. అలాగే ఉత్తమ్ యాక్టివ్ ఎలక్ట్రానికల్లీ స్కాన్ ఆరే (ఏసా) రాడార్, స్వయం రక్ష కవచ్ సూట్‌తో పాటు క్లిష్టమైన ఉపరితలాల్లో విమానాన్ని నియంత్రణలో ఉంచే యాక్టుయేటర్స్ కూడా ఉంటాయి. వాయుసేనలో మిగ్-21 వంటి పాత తరం విమానాలను ఉపసంహరిస్తున్నందున వాటి స్థానంలో అధునాతన సింగిల్ ఇంజన్ తేజస్ విమానాలను ప్రవేశపెట్టనున్నారు. భారత వాయుసేన అవసరాలను ఈ దేశీయ విమానాలు తీర్చగలవని భావిస్తున్నారు. చివరి మిగ్-21 స్క్వాడ్రన్‌లకు శుక్రవారం తుది వీడ్కోలు పలుకుతున్న వేళ ఈ ఒప్పందం జరగడం విశేషం. తేజస్ విమానాల తయారీ, సరఫరా ప్రాజెక్టులో 105 కంపెనీలు భాగస్వామ్యం కానున్నాయని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ ఒప్పంద కాలంలో ఏటా 11,750 ఉద్యోగాలు వస్తాయని చెప్పింది. దేశీయ ఏరోస్పేస్ రంగానికి ఇది పెద్ద ఊతమిస్తుందని పేర్కొంది. అధికారికంగా 42 ఫైటర్ స్క్వాడ్రన్‌లకు అనుమతి ఉండగా, వాటి సంఖ్య 31కి పడిపోయిన నేపథ్యంలో యుద్ధ విమానాల సేకరణపై ఐఏఎఫ్ దృష్టి పెట్టింది.

తేజస్‌కు అమెరికా ఇంజన్లు లేనట్లేనా?

దేశీయ తేజస్ మార్క్2 విమానాలకు అమెరికా సంస్థ జనరల్ ఎలక్ట్రిక్(జీఈ) ఎఫ్-414 ఇంజన్లను అమర్చకపోవచ్చనే ప్రచారం జరుగుతోంది. అగ్రరాజ్యం కక్షసాధింపు నేపథ్యంలో ఫ్రాన్స్‌కు చెందిన శాఫ్రాన్ ఎస్ఏ కలసి భారత్‌లో ఇంజన్‌లు అభివృద్ధి చేసే అవకాశం ఉందని బ్లూమ్‌బెర్గ్ తన కథనంలో పేర్కొంది. ఆ కంపెనీ నుంచి భారత్ ఇంజన్లు కొనుగోలు చేస్తుందా లేక కలసి తయారు చేస్తుందా అనే విషయంలో స్పష్టత లేదంది. వాస్తవానికి తేజస్ మార్క్-2 జెట్‌ఇంజన్ల కోసం బైడెన్ అధ్యక్షుడిగా ఉన్నపుడు జీఈ ఇంజన్లను భారత్‌లోనే సంయుక్తంగా తయారు చేయడానికి అంగీకారం కుదిరింది. అయితే ఇటీవల ఇరు దేశాల మధ్య అభిప్రాయబేధాలు తీవ్రమైన నేపథ్యంలో ఇంజన్ల ఒప్పందంపై నీలినీడలు కమ్ముకొన్నాయి.

రైలుపై నుంచి క్షిపణి

అగ్ని-ప్రైమ్ పరీక్ష సక్సెస్.. తొలిసారి రైలు నుంచి పరీక్షించిన డీఆర్‌డీవో



రైలు ఆధారిత మొబైల్ లాంచర్ నుంచి అగ్ని-ప్రైమ్ క్షిపణిని పరీక్షిస్తున్న డీఆర్‌డీవో

అల్వాల్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): భారత రక్షణ వ్యవస్థలోకి మరో సరికొత్త అస్త్రం వచ్చి చేరింది. తొలిసారి రైలుపై నుంచి ప్రయోగించదగిన మధ్యశ్రేణి అగ్ని-ప్రైమ్ క్షిపణి పరీక్షను డీఆర్‌డీవో గురువారం విజయవంతంగా నిర్వహించింది. రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధానించిన ప్రత్యేక మొబైల్ లాంచింగ్ వ్యవస్థపై నుంచి ఇలాంటి ప్రయోగం చేయడం ఇదే మొదటిసారి. ఈ పరీక్ష విజయవంతమైందని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఎక్స్‌లో వెల్లడించారు. అణుసామర్థ్యం కలిగిన అగ్ని ప్రైమ్ క్షిపణిని అతి తక్కువ సమయంలో అవసరమైన చోటుకి తరలించి ప్రయోగించేలా రైలు ఆధారిత మొబైల్ లాంచింగ్ వ్యవస్థను డీఆర్‌డీవో అభివృద్ధి చేసినట్టు ఆయన తెలిపారు. ఈ క్షిపణి పరీక్షను విజయవంతం చేసిన డీఆర్‌డీవో, స్ట్రాటజిక్ ఫోర్సెస్ కమాండ్ (ఎస్ఎఫ్‌సీ), సాయుధ దళాలను ఆయన అభినందించారు. ఈ పరీక్షను విజయవంతం చేసిన బృందాలను డీఆర్‌డీవో చైర్మన్ డాక్టర్ సమీర్ కామత్ అభినందించారు.

అగ్ని ప్రైమ్ అగ్ని-5

అగ్ని ప్రైమ్ మిస్సైల్‌లో అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించారు. ఇది 2 వేల కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను సైతం అలవోకగా ఛేదించగలదు. శత్రు రాడార్ల కళ్లుగప్పి వారి స్థావరాలపై కచ్చితమైన దాడులు చేయగలదు. రైల్ నెట్‌వర్క్‌తో అనుసంధానించడం వల్ల చాలా తక్కువ సమయంలోనే దేశంలోని ఏ సరిహద్దు ప్రాంతానికైనా వేగంగా తరలించవచ్చు. దీనిలోని నావిగేషన్ వ్యవస్థను ఆధునీకరించారు. ఈ పరీక్ష విజయవంతం కావడంతో భారత్ వద్ద ఉన్న అగ్ని-5 క్షిపణిపైనా చర్చ మొదలైంది. అగ్ని-ప్రైమ్ కూడా 'అగ్ని' శ్రేణికే చెందినప్పటికీ.. అగ్ని-5తో దీనికి పోలికలేదు. ఇవి రెండూ వేర్వేరు ప్రయోజనాల కోసం రూపొందించిన క్షిపణులు. అగ్ని ప్రైమ్.. నెక్ట్స్ జనరేషన్ మధ్యశ్రేణి బాలిస్టిక్ క్షిపణి. అణు సామర్థ్యం కలిగిన ఈ క్షిపణిని రైలు, లేదా రోడ్డు ఆధారిత మొబైల్ లాంచర్లపై నుంచి కూడా ప్రయోగించవచ్చు. దీనిలో సింగిల్ వార్‌హెడ్ ఉంటుంది. ఇక భారత్ వద్ద ఉన్న అత్యంత దీర్ఘశ్రేణి ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి అగ్ని-5. అణుసామర్థ్యం కలిగిన ఈ మిస్సైల్ 5వేల కిలోమీటర్లకంటే ఎక్కువ దూరంలోని లక్ష్యాలను ఛేదించగలదు. దీన్ని డీఆర్‌డీవో అభివృద్ధి చేసింది. ఇది మూడు వార్‌హెడ్లను మోసుకెళ్లగలదు. అవి ఒక్కొక్కటీ వేర్వేరు లక్ష్యాలను లక్ష్యంగా చేసుకుని ఛేదిస్తాయి.

మిగ్-21కు నేడు తుది వీడ్కోలు

- చండీగఢ్‌లో డీకమిషన్ కార్యక్రమం

చండీగఢ్, సెప్టెంబరు 25: ఆరు దశాబ్దాల సేవల అనంతరం భారత వాయుసేన సమరాశ్వాలైన మిగ్- 21 యుద్ధ విమానాలకు శుక్రవారం తుది వీడ్కోలు పలకనున్నారు. చండీగఢ్‌లో నిర్వహించే భారీ కార్యక్రమంలో రష్యా మూలాలున్న ఆ జెట్లు వాయుసేన నుంచి రిటైర్మెంట్ తీసుకోనున్నాయి. ఈ కార్యక్రమంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ముఖ్య అతిథిగా పాల్గొంటున్నారు. 1960వ దశకంలో కమిషన్ అయిన చోటే ఆరు దశాబ్దాల తర్వాత వాటిని డీకమిషన్ చేయనున్నారు. చివరిసారిగా మిగ్-21 బైసన్ ఎయిర్‌క్రాఫ్ట్‌ను శుక్రవారం చండీగఢ్‌లో ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ నడపనున్నారు. 1963లో తొలి మిగ్‌ను వింగ్ కమాండర్ దిల్బాగ్ సింగ్ నడిపారు. తర్వాత ఐఏఎఫ్ 870కి పైగా మిగ్-21లను సేకరించింది. పాక్‌తో 1965, 71లో జరిగిన యుద్ధాల్లో ఈ సూపర్ సోనిక్ జెట్లు కీలకపాత్ర పోషించాయి. 1999 కార్గిల్ యుద్ధంలోనూ, 2019 బాలాకోట్ ఎయిర్‌స్ట్రైక్‌ల్లోనూ కీలకంగా వ్యవహరించాయి. పలుమార్లు ఇవి కూలిపోవడంతో వీటి భద్రతా ప్రమాణాల లోటుపాట్లు వెలుగులోకి వచ్చాయి. కాగా, డీకమిషనింగ్‌లో 23 స్క్వాడ్రాన్‌కు చెందిన 6 మిగ్-21 జెట్స్ ల్యాండ్ అయిన తర్వాత వాటర్ క్యానన్లతో సెల్యూట్ చేస్తారు. వాటి పైలట్ల లో స్క్వాడ్రన్ లీడర్ ప్రియా శర్మ కూడా ఉన్నారు. బుధవారం జరిగిన రిహార్సల్స్‌లో ఆమె పూర్తి డ్రెస్‌లో పాల్గొని వార్తల్లో నిలిచారు. ఈ యుద్ధ విమానాలను చిట్టచివరిగా నడిపిన మహిళా ఫైటర్ పైలట్‌గా చరిత్ర లిఖించారు. చండీగఢ్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో చివరి మిగ్‌లను నడిపే ఆరుగురు ఐఏఎఫ్ పైలట్లలో మహిళా ఫైటర్ పైలెట్, స్క్వాడ్రన్ లీడర్ ప్రియా శర్మ ఒకరు.

లోకం తీరు



ప్రతి ఆయుధం మీద

మేకిన్ ఇండియా!

- చిప్‌ల నుంచి షిప్‌ల దాకా ఇక్కడే తయారీ
- జీఎస్టీతో అన్ని ధరలు తగ్గాయి: మోదీ



గ్రేటర్ నోయిడా, సెప్టెంబరు 25: చిప్‌ల నుంచి షిప్‌ల వరకు దేశంలోనే అన్నీ తయారయ్యే విధంగా ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. దేశ రక్షణ వ్యవస్థకు సంబంధించి అన్ని ఆయుధాల విడిభాగాల మీద 'మేక్ ఇన్ ఇండియా' ముద్ర ఉండేటట్లు చూస్తామని ప్రకటించారు. గురువారం ఆయన ఢిల్లీ శివారులోని గ్రేటర్ నోయిడాలో ఉత్తరప్రదేశ్ అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ, భారత సైనిక వ్యవస్థ కూడా దేశీయ ఆయుధాలనే కోరుకుంటోందని, ఇతర దేశాల మీద ఆధారపడకూడదనే అభిప్రాయంతో ఉందని తెలిపారు. రష్యా భాగస్వామ్యంతో ఉత్తరప్రదేశ్‌లో ఏకే-203 రైఫిళ్లను తయారు చేస్తున్నట్లు ప్రకటించారు. వీటి ఉత్పత్తి త్వరలో ప్రారంభం అవుతుందన్నారు. యూపీలో కేవలం రక్షణ ఉత్పత్తుల కోసం ప్రత్యేక కారిడార్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దేశంలో వ్యాపారులు చేసే చిన్నచిన్న తప్పులకు కూడా భారీ శిక్షలు పడే విధంగా చట్టాలు ఉన్నాయని, వాటిని సవరిస్తామని ప్రకటించారు. దేశంలో తయారయ్యే మొబైల్ ఫోన్లలో 55% ఉత్తరప్రదేశ్‌లోనే తయారవుతున్నాయని మోదీ వెల్లడించారు. ఇప్పుడు ప్రపంచంలో మొబైల్ ఫోన్ల తయారీలో భారత్ రెండో స్థానంలో ఉందని చెప్పారు. జీఎస్టీ సంస్కరణలతో టూత్‌పేస్ట్ మొదలు ట్రాక్టర్ల దాకా అన్ని వస్తువుల ధరలు తగ్గాయని ఆయన చెప్పారు.

ఇజ్రాయెల్ నరమేధంపై

మౌనం వీడండి

- గాజాలో వేలాదిమందిని చంపేస్తున్నా.. ఏమీ పట్టనట్టు ప్రధాని మోదీ పూర్తి మౌనం
- ఓ ఆంగ్ల పత్రికకు సోనియా సంపాదకీయం



న్యూఢిల్లీ, సెప్టెంబరు 25 : పాలస్తీనాపై ఇజ్రాయెల్ దాడులు చేస్తూ, ఇప్పటివరకు వేలాదిమంది పౌరులను, పిల్లలను చంపివేసినా మోదీ ప్రభుత్వం మౌనంగా ఉండటం సరికాదని కాంగ్రెస్ నాయకురాలు సోనియాగాంధీ అన్నారు. ఇజ్రాయెల్ చర్యను నరమేధంగా (జెనోసైడ్) దుయ్యబట్టిన ఆమె.. కనీస నైతికత, మానవత లేనివారే మోదీలా పూర్తి మౌనం వహిస్తారని ఆమె ఆక్షేపించారు. ఓ జాతీయ ఆంగ్ల పత్రికకు 'పాలస్తీనాపై భారత్ మౌనం, ఎడబాటు' అనే శీర్షికతో సోనియా సంపాదకీయం రాశారు. పాలస్తీనాకు మద్దతుగా భారత్ మరోసారి తన చారిత్రక నాయకత్వ పాత్రను పోషించాలని, పాలక దౌత్యనీతిని పక్కనబెట్టి దేశ ప్రజలు పాలస్తీనా కోసం మాట్లాడాలని ఆ వ్యాసంలో కోరారు. కాగా, పాలస్తీనా సమస్యపై పత్రికలకు సోనియా వ్యాసం రాయడం ఇది మూడోవది. కాగా, కాంగ్రెస్ వ్యవహారాలకు కొంతకాలంగా దూరంగా ఉంటున్న ఆ పార్టీ ఎంపీ శశిథరూర్ ఓ ఆంగ్ల పత్రికకు సోనియా రాసిన వ్యాసాన్ని సమర్థించారు. గాజాపై జరుపుతున్న మారణహోమం అన్ని హద్దులు దాటేసిందనీ, నిర్దయ దాడులను వెంటనే కట్టిపెట్టాలనీ ఇజ్రాయెల్‌కు తెలపాలని ఆయన వ్యాఖ్యానించారు.

దేశవ్యాప్త 'సర్'పై పార్టీలతో ఈసీ భేటీ!

రాష్ట్రాల సీఈవోలకు నిర్దేశం.. బిహార్ వివాదంతో కమిషన్ నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 25: బిహార్ తరహాలో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో త్వరలోనే ఓటర్ల జాబితాల ప్రత్యేక విస్తృత సవరణ (ఎస్ఐఆర్) నిర్వహించాలని కేంద్ర ఎన్నికల కమిషన్ (ఈసీ) నిర్ణయించింది. బిహార్లో రాజకీయ పార్టీలను సంప్రదించకుండా.. ఈ ప్రక్రియను చేపట్టి విపక్షాల ఆగ్రహానికి గురైన ఈసీ.. ఇప్పుడు దేశవ్యాప్త ప్రక్రియ మొదలుపెట్టే ముందే పార్టీలతో సంప్రదింపులు జరపాలని భావిస్తోంది. రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల ఎన్నికల ప్రధానాధికారు(సీఈవో)లు వాటితో సమావేశాలు జరపాలని నిర్దేశించింది. వాస్తవానికి దేశమంతటా ఎన్నికల జాబితాలను సవరించాలని జూన్ 24నే ఆదేశాలు జారీచేసింది. పార్టీలను సంప్రదించకుండా మర్నాటి నుంచే రిజిస్టరైన ఓటర్లంతా కొత్త ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తిచేసి.. సంబంధిత ధ్రువీకరణ పత్రాలను సమర్పించాలని ఆదేశించి.. ఆ ఫారాల పంపిణీ ప్రారంభించింది. బిహార్లో అసెంబ్లీ ఎన్నికలు ఉండడంతో హడావుడిగా అక్కడ ఎస్ఐఆర్ చేపట్టింది. సెప్టెంబరు 30న ఈ రాష్ట్ర ఓటర్ల తుది జాబితాను ప్రచురించి ఈ ప్రక్రియను ముగించాలని నిర్ణయించింది. ఈ లోపల కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ ఎస్ఐఆర్‌ను వ్యతిరేకిస్తూ ఆ రాష్ట్రంలో ఓటరు అధికార యాత్ర' నిర్వహించారు. బీజేపీతో ఈసీ కుమ్మక్కై ప్రతిపక్షాల ఓట్లను తొలగించాలని చూస్తోందని.. ఓట్ల చోరీ ద్వారా అధికారంలోకి రావాలని చూస్తోందని ఆయన ఆరోపించారు. దేశవ్యాప్త ఎస్ఐఆర్‌ను ఎప్పుడు ప్రారంభించాలో ఈసీ ఇంకా నిర్ణయించనప్పటికీ.. అందుకు సీఈవోలు ఎంతవరకు సన్నద్ధంగా ఉన్నారో ప్రత్యక్షంగా తెలుసుకోవడానికి ఈనెల 10న వారితో ఢిల్లీలో సమావేశంకూడా నిర్వహించింది. బిహార్లో ఈ ప్రక్రియ నిర్వహించేటప్పుడు ఎదురైన ఇబ్బందులు.. సజావుగా ముగించేందుకు తాము అమలు చేసిన వ్యూహాలు, విధానాలపై ఆ రాష్ట్ర సీఈవో ప్రజెంటేషన్ ఇచ్చారు. ఆ రాష్ట్రంలో భారీసంఖ్యలో నేపాల్, బంగ్లాదేశ్ చొరబాటుదారులకు ఓటు హక్కు పొందారన్న ఆరోపణల నేపథ్యంలోనే ఈసీ అక్కడ ఎస్ఐఆర్ చేపట్టింది. అయితే ఓటర్ల పౌరసత్వ చట్టబద్ధతను ప్రశ్నించడానికి కమిషన్‌కు ఎలాంటి అధికారమూ లేదని కాంగ్రెస్, ఆర్జేడీ సహా పలు ప్రతిపక్షాలు వాదించాయి. అసలు ఎస్ఐఆర్ చేపట్టే అధికారమే దానికి లేదంటూ సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. అయితే ఓటర్ల పౌరసత్వాన్ని నిర్ధారించే అధికారాన్ని 326వ అధికరణ తమకు దఖలు పరచిందని ఈసీ స్పష్టంచేసింది. భారతీయ పౌరులకు మాత్రమే ఓటర్లుగా నమోదు చేసుకునే హక్కుందని ఈ అధికరణ చెబుతోందని పేర్కొంది.

బిహార్లో ఈబీసీలకు సంపూర్ణ హక్కులు

- బీసీలు, దళితులు, గిరిజనులు, మైనారిటీలకు ప్రైవేటు కాలేజీలు, వర్సిటీల్లో రిజర్వేషన్: రాహుల్



న్యూఢిల్లీ, సెప్టెంబరు 25: బీజేపీ ఎన్ని అడ్డంకులు సృష్టించినా.. అబద్ధాలు ప్రచారం చేసినా.. బిహార్లో బీసీలకు సంపూర్ణ హక్కులు కల్పించేందుకు మహాగఠ్‌బంధన్ (మహాకూటమి) కట్టుబడి ఉందని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ స్పష్టంచేశారు. బుధవారం పట్నాలో 'అతి పిఛ్డా న్యాయ్ సంకల్ప్ పాత్ర'ను ప్రారంభించిన ఆయన.. గురువారం దీనిపై 'ఎక్స్'లో స్పందించారు. అత్యంత వెనుకబడిన వర్గాలు, బీసీలు, దళితులు, గిరిజనులు, మైనారిటీలను బలోపేతం చేసి.. వారికి మరింత భాగస్వామ్యం కల్పించేందుకు 'సంకల్ప్ పాత్ర'లో నిర్మాణాత్మక హామీలిచ్చామని తెలిపారు. ఈ వర్గాల అభ్యున్నతికి విద్యే కీలకమని.. ప్రైవేటు కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో వీరికి రిజర్వేషన్ కల్పిస్తామని.. ప్రైవేటు స్కూళ్లలో 50% కోటా ఇస్తామన్నారు. ఉద్యోగ నియామకాలకు సంబంధించి 'అర్హులైన అభ్యర్థులు లేరు' అనే అన్యాయ వ్యవస్థకు స్వస్తి పలుకుతామన్నారు. అసలైన సామాజిక న్యాయం, సమాన అభివృద్ధికి కచ్చితమైన గ్యారెంటీ ఇస్తున్నట్లు తెలిపారు.

ఓట్ల చోరీపై సంతకాల ఉద్యమం షురూ

ఓట్ల చోరీపై ఈసీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ దేశవ్యాప్తంగా సంతకాల ఉద్యమం ప్రారంభించింది. అక్టోబరు 15వ తేదీ వరకు ఇది కొనసాగుతుంది. 5 కోట్ల సంతకాలు సేకరించాలని సంకల్పించింది.

సభలో 'సినీ' రగడ

- కామినేని వ్యాఖ్యలకు బాలకృష్ణ కౌంటర్
- జగన్‌పై ధ్వజం.. చిరంజీవి ప్రస్తావన
- బాలయ్య మాటలపై చిరు తీవ్ర స్పందన

అమరావతి, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఏపీ శాసనసభ వేదికగా 'సినీ' రగడ రాజుకుంది. బీజేపీ ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ చేసిన వ్యాఖ్యలపై టీడీపీ ఎమ్మెల్యే, నటుడు బాలకృష్ణ తీవ్రంగా స్పందించారు. దీనికి ప్రతిస్పందనగా చిరంజీవి సుదీర్ఘ ప్రకటన విడుదల చేశారు. జగన్ సీఎంగా ఉండగా సినీ ప్రముఖులను అవమానించారని.. ఆయన వైఖరికి ఇదొక ఉదాహరణ అని కామినేని గురువారం సభలో పేర్కొన్నారు. దీనిపై వారి స్పందన, ప్రతిస్పందనలు ఇవి..

చిరంజీవి గట్టిగా అడిగితే...: కామినేని

జగన్మోహన్‌రెడ్డిది ఎంత సైకో మనస్తత్వమంటే.. చిరంజీవిని, ఆయన భార్య సురేఖను ఒకసారి రమ్మంటే వెళ్లినప్పుడు కారు పోర్టికోలోకి వెళ్లగానే జగన్ దంపతులు వచ్చి లోపలకు తీసుకెళ్లారు. తర్వాత సినిమా వాళ్ల సమస్యలపై చర్చించాలని అడిగితే ఆయనే (జగన్) జాబితా పంపారు. ఆ జాబితాలో బాలకృష్ణ, ఇతరులెవరూ లేరు. రాజకీయాలతో సంబంధం లేకుండా ఉంటున్న ప్రభాస్, మహేష్, రాజమౌళిని రమ్మన్నారు.. వాళ్లు రాబోమన్నా చిరంజీవి గారే రమ్మని అడగడంతో మొహమాటంతో వస్తే.. గేటు దగ్గరే కార్లు ఆపేశారు. అందరూ కార్లు దిగి లోపలకు వెళ్లారు. అక్కడ పోసాని కృష్ణమురళి లాంటి వారు ఉన్నారు. సీఎం గారు మిమ్మల్ని కలవట్లేదు.. సినిమాటోగ్రఫీ మంత్రి వచ్చి మాట్లాడతారని వారు అన్నారు అప్పుడు చిరంజీవి గారు కొద్దిగా గట్టిగానే.. అదేంటండి.. మీరు పిలిచారని నేను వీరందరినీ తీసుకొస్తే ఆయన రానంటారా.. అని అడిగారు. అప్పుడు జగన్ వచ్చారు. మీరొక తండ్రిలా సినిమా పరిశ్రమను జాగ్రత్తగా చూసుకోండని చిరంజీవి మంచి ఉద్దేశంతో రిక్వెస్ట్ చేస్తే.. ఆ వీడియో బయటకు రిలీజ్ చేశారు. ఎంత అవమానం? శాడిస్ట్ మెంటాలిటీకి ఇంతకన్నా ఉదాహరణ ఏమి కావాలి?'

గట్టిగా ఎవరడిగారు: బాలకృష్ణ



అప్పుడు ఇండస్ట్రీ వాళ్లందరూ సైకో గాడిని కలవడానికి వెళ్లినప్పుడు చిరంజీవి గారు గట్టిగా అడిగితే అప్పుడు ఈయన (జగన్) వచ్చాడు అన్నది అబద్ధం. అక్కడ గట్టిగా ఎవ్వడూ అడగలేదు.. సినిమాటోగ్రఫీ మంత్రిని కలవమన్నారు.. ఆ వీడియో పెట్టడం, అవమానించడం నిజం. ఆయన(చిరు) ఏదో పెద్దగా చెబితే ఈయన (జగన్) దిగొచ్చాడంటా.. గట్టిగా అడిగితే పంపించారా లోపలికి! ఆ రోజు గట్టిగా అడిగిన వారెవరూ లేరు. ఆయన(చిరంజీవి)కు అవమానం జరిగింది వాస్తవమే.

బాలకృష్ణ దొరకలేదు: చిరంజీవి

'ఏపీలో జగన్ ప్రభుత్వం ఉన్నప్పుడు తెలుగు చిత్ర పరిశ్రమలోని కొందరు నిర్మాతలు, దర్శకులు, ఫిల్మ్ చాంబర్ ప్రతినిధులు నా దగ్గరకు వచ్చి, నిర్మాణ వ్యయం పెరుగుతున్న దృష్ట్యా సినిమా టికెట్ల ధరల పెంపుదల గురించి ప్రభుత్వంతో మాట్లాడమని నన్ను కోరారు. వారి సూచనల మేరకు అప్పటి సినిమాటోగ్రఫీ మంత్రి పేర్ని నానితో ఫోన్‌లో మాట్లాడాను. ఆ తర్వాత ఒకరోజు మంత్రి నాకు ఫోను చేసి... జగన్ వన్ టు వన్ కలుస్తారని చెప్పి, లంచ్‌కి ఆహ్వానించారు. నేను సీఎం ని టవాసానికి వెళ్లగా ఆయన నన్ను సాదరంగా ఆహ్వానించారు. జగన్‌కు సినీ పరిశ్రమ ఇబ్బందుల్ని వివరించాను. సమయం ఇస్తే అందరం కలిసి వస్తామని ఆయనకు తెలిపాను. కొన్ని రోజుల తర్వాత మంత్రి నాని ఫోన్ చేసి కొవిడ్ రెండో దశ కొనసాగుతున్నందు వల్ల కేవలం ఐదుగురు మాత్రమే వస్తే బాగుంటుందని చెప్పారు. నేనప్పుడు ఓ పదిమందిమి వస్తామని చెబితే సరేనన్నారు. ఆ సమయంలో బాలకృష్ణను ఫోన్ ద్వారా సంప్రదించడానికి ప్రయత్నించాను. ఆయన అందుబాటులోకి రాలేదు. దాంతో నేను ఓ విమానం ఏర్పాటు చేసి ఆర్. నారాయణమూర్తితో సహా మరికొందరితో వెళ్లి ముఖ్యమంత్రిని కలిశాం.



బీఆర్ఎస్‌లో చేరిన కోనప్ప సోదరులు

గజ్వేల్/మర్కుక్/ఆసిఫాబాద్/హైదరాబాద్, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): కొమురంభీం-ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సోదరులు తిరిగి సొంత గూటికి చేరారు. గురువారం సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫాంహౌజ్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాజీ మంత్రి హరీశ్‌రావు.. కోనప్ప, ఆయన సోదరుడు, మాజీ జడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణారావుకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గత అసెంబ్లీ న్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీచేసిన కోనప్ప బీజేపీ అభ్యర్థి పాల్వాయి హరీశ్ బాబు చేతిలో ఓటమి పాలయ్యారు. అనంతరం ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ బీఆర్ఎస్‌లో చేరడంతో కోనప్ప అసంతృప్తితో గత ఏడాది మార్చిలో కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్‌లో తనకు తగిన గుర్తింపు ఇవ్వడంలేదని, నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయడంలేదని కోనప్ప కొన్ని నెలలుగా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం లేదు. ఈ నేపథ్యంలో గురువారం కోనప్ప సోదరులు బీఆర్ఎస్‌లో చేరారు. వారితో పాటు మాజీ మంత్రి జీ జగదీశ్వర్ రెడ్డి కూడా ఉన్నారు. అనంతరం కోనప్ప సోదరులు మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసినట్లు తెలిసింది.

కేసీఆర్‌తో కేటీఆర్, హరీశ్ భేటీ

ఫాంహౌజ్‌లో కేసీఆర్‌తో కేటీఆర్, హరీశ్‌రావు, జగదీశ్వర్ రెడ్డి భేటీ అయ్యారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ ప్రాథమిక విచారణ ప్రారంభించడంతో ఏం చేయాలన్న అంశంపై చర్చించినట్లు తెలిసింది. స్థానిక సంస్థల ఎన్నికలు, రిజర్వేషన్ల అంశంపై ప్రభుత్వం ఏం చేయబోతోందన్న అంశంతో పాటు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రూట్‌మ్యాప్‌పై చర్చించినట్లు తెలిసింది.

భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండండి

అధికారులకు సీఎం రేవంత్ ఆదేశాలు



హైదరాబాద్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో రానున్న రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికతో సీఎం రేవంత్‌రెడ్డి అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేశారు. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తూ, పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఆదేశించారు. రోడ్లపై వరద నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి అలాంటి చోట్ల ట్రాఫిక్‌ను ముందుగానే నిలిపివేయాలన్నారు. ప్రధానంగా విద్యుత్ శాఖ అత్యంత అప్రమత్తంగా ఉండాలని, కరెంటు సరఫరాలో అంతరాయం లేకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా విద్యుత్ తీగలు వేలాడుతూ ఉంటే వాటిని తొలగించాలని సూచించారు. వర్షం కురిసే సమయంలో అవసరమైతేనే ప్రజలు బయటకురావాలని కోరారు. ఇక హైదరాబాద్‌లో జీహెచ్ఎంసీ, హైడ్రాతో పాటు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని సీఎం ఆదేశించారని ముఖ్యమంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది.

సర్వీస్ రోడ్ల నిర్మాణ సమస్యలను పరిష్కరిస్తాం

- భూసేకరణ పరిహారం సకాలంలో రైతులకు చెల్లింపు
- గ్రీన్‌ఫీల్డ్ హైవే పనుల పరిశీలనలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అవినీతిని ఉపేక్షించేది లేదని హెచ్చరిక



ఖమ్మం జిల్లా పెరికశింగారంలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మంత్రి పొంగులేటి

వైరా, కల్లూరు, కూసుమంచి, హైదరాబాద్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): గ్రీన్‌ఫీల్డ్ హైవేలో సర్వీస్ రోడ్ల నిర్మాణపరంగా ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రైతులకు హామీ ఇచ్చారు. నేషనల్ హైవే ప్రాజెక్టు పరిధిలో భూములను కోల్పోయే రైతుల బాధను ప్రభుత్వం సున్నితంగా పరిగణిస్తోందని.. రైతుల భూ హక్కులకే మొదటి ప్రాధాన్యం ఉంటుందని హామీ ఇచ్చారు. భూములు కోల్పోయిన రైతులకు అందుబాటులోఉన్న స్థలంలో అప్రోచ్ రోడ్డు నిర్మించాలని హైవే అధికారులను కోరారు. భూసేకరణకు సంబంధించిన పరిహారాన్ని సకాలంలో రైతులకు అందించాలన్నారు. గురువారం సాయంత్రం మంత్రి.. వైరా, తల్లాడ, పెనుబల్లి మండలాల పరిధిలో గ్రీన్‌ఫీల్డ్ హైవే రోడ్డు నిర్మాణపనులు పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వీస్ రోడ్లతో రైతులకు ఎదురవుతున్న ఇబ్బందులను వారిని అడిగి తెలుసుకున్నారు. కల్లూరు మండలం ముత్తగూడెం వద్ద ఎంట్రీ నుంచి వైరా ఎగ్జిట్ వరకు ఆయన ప్రయాణించి పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి 5 కి.మీలకు ఒక అధికారిని నియమించి ఎన్‌హెచ్ డ్రైనేజీ వ్యవస్థను పరిశీలిస్తామని.. రైతుల సమస్యలు పరిష్కరించిన తర్వాతే ఎన్‌వోసీ జారీ చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. గ్రీన్‌ఫీల్డ్ హైవేలో నిర్మాణంలో భాగంగా ముత్తగూడెం, రేజర్ల, పెనుబల్లి, లింగాల, కల్లూరు, వైరా ప్రాంతాల్లో గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన మంత్రి అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో సమీక్షించారు. కాగా, బతుకమ్మ వేడుకల సందర్భంగా ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పెరికశింగారంలో 54 అడుగుల భారీ బతుకమ్మను పేర్చారు. ఇందుకు 7 క్వింటాళ్ల బంతి, టేకు, తంగేడు, గునుగు పూలను వినియోగించారు. ఈ బతుకమ్మ పేర్చేందుకు 25 మంది పదిగంటల పాటు శ్రమించారు. ఇక్కడ జరిగిన బతుకమ్మ వేడుకల్లో పొంగులేటి పాల్గొన్నారు. మరోవైపు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, చెల్లింపుల విషయంలో అవినీతికి పాల్పడినా.. నిరుపేదలైన లబ్ధిదారుల నుంచి పైసా వసూలు చేసినా సహించబోమని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల నుంచి లంచం డిమాండ్ చేసిన సంగారెడ్డి జిల్లాలోని పంచాయితీ కార్యదర్శిని సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. రంగారెడ్డి జిల్లా మాజిద్‌పూర్ గ్రామ కార్యదర్శిపై పూర్తి విచారణకు ఆదేశించామన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా తాండూరు మండలంలో ఇందిరమ్మ కమిటీసభ్యుడిపై క్రిమినల్ కేసు నమోదు చేశామని తెలిపారు.. ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు లబ్ధిదారుల నుంచి ఇందిరమ్మ కమిటీ సభ్యులు లంచం అడిగితే వెంటనే కమిటీ నుంచి తొలగించి క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఆదేశించినట్లు చెప్పారు. ఈ మేరకు మంత్రి గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో పేదలను ఇబ్బందిపెట్టి డబ్బుల వసూళ్లకు పాల్పడితే ఫిర్యాదు అందిన 24 గంటల్లోనే చర్యలు తీసుకుంటామని చెప్పారు. కాల్ సెంటర్‌కు వచ్చిన ఫిర్యాదును తక్షణం ఆయా జిల్లా కలెక్టర్, ఎస్పీకి పంపడంతోపాటు, సచివాలయంలోని తన కార్యాలయానికీ పంపించాలని అధికారులకు సూచించామని వివరించారు. లంచమడిగితే టోల్ ఫ్రీ నంబర్ 18005995991కు కాల్ చేసి ఫిర్యాదు చేస్తే 24 గంటల్లో చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. కాగా ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి అధికారులు లంచం డిమాండ్ చేసిన ఘటనల వివరాలను మంత్రి కార్యాలయం వెల్లడించడం గమనార్హం.

స్మితా సభర్వాల్‌పై చర్యలు వద్దు

- కాళేశ్వరం కమిషన్ నివేదిక ఆధారంగా ఆమెపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దు
- కేసీఆర్, హరీశ్, ఎస్కే జోషి పిటిషన్లతో కలిపి ఆమె వేసిన పిటిషన్‌పై విచారణ: హైకోర్టు



హైదరాబాద్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా ఐఏఎస్ అధికారి స్మితా సభర్వాల్‌పై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఈ వ్యవహారంలో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, అప్పటి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రిటైర్డ్ ఐఏఎస్ ఎస్కే జోషిలకు ఇచ్చిన విధంగానే స్మితా సభర్వాల్‌కు సైతం ఊరటనిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. పీసీ ఘోష్ కమిషన్ నివేదికను కొట్టివేయాలంటూ వారు దాఖలు చేసిన పిటిషన్లతో కలిపి స్మితా సభర్వాల్ పిటిషన్‌ను విచారిస్తామని పేర్కొంది. తదుపరి విచారణను అక్టోబర్ 7కు వాయిదా వేసింది. కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలకు సంబంధించి అప్పటి సీఎంవో అదనపు కార్యదర్శి స్మితా సభర్వాల్ నిర్లక్ష్యం కూడా ఉందని, ఆమెపై తగిన చర్యలు తీసుకోవాలని పీసీ ఘోష్ కమిషన్ నివేదికలో పేర్కొన్న విషయం తెలిసిందే. దీనిపై స్మితా సభర్వాల్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. గురువారం చీఫ్ జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ మొహియుద్దీన్ ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది, బీఆర్ఎస్ హయాంలో ఏపీ జీగా పనిచేసిన జే.రామచంద్రరావు వాదనలు వినిపిస్తూ.. స్మితా సభర్వాల్ ఒక అధికారిగా తన బాధ్యతలు నెరవేర్చారని వివరించారు. కానీ కమిషన్ నివేదిక కారణంగా ప్రభుత్వం ఆమెపై అటు శాఖపరమైన చర్యలు, ఇటు క్రిమినల్ చర్యలు తీసుకునేందుకు అవకాశం ఏర్పడిందని పేర్కొన్నారు. ఆ నివేదికను కొట్టివేయాలని కోరారు. ఇక ప్రభుత్వం తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. కాళేశ్వరం అవకతవకలపై రాష్ట్ర ప్రభుత్వం సీబీఐ దర్యాప్తునకు ఆదేశించిందని, కమిషన్ నివేదిక ఆధారంగా పిటిషనర్‌పై ఎలాంటి వ్యతిరేక చర్యలు తీసుకోబోమని పేర్కొన్నారు. ఈ అంశాలను నమోదు చేసుకున్న ధర్మాసనం.. స్మితా సభర్వాల్‌పై ఎలాంటి చర్యలు తీసుకోవద్దంటూ మధ్యంతర ఆదేశాలు జారీచేసింది.

మావోయిస్టు కోసా అంత్యక్రియలు పూర్తి

నివాళులర్పించిన ప్రజాసంఘాల నాయకులు

తంగళ్లపల్లి, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): అబూజ్‌మడ్ ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడు కోసా అలియాస్ కడారి సత్యనారాయణరెడ్డి అంత్యక్రియలు రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం గోపాల్‌రావ్‌పల్లిలో పూర్తయ్యాయి. వివిధ పార్టీల నేతలు, ప్రజాసంఘాల నాయకులు నివాళులర్పించారు. ఎర్ర జెండాలతో, విప్లవ గీతాలతో కడారి అంతిమయాత్ర 3 గంటల పాటు కొనసాగింది. భారత్ బచావో జాతీయ అధ్యక్షుడు గాదె ఇన్నయ్య, విరసం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాణి, పౌర హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి నారాయణరావ్ తదితరులు అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యం

- మంత్రి కోమటిరెడ్డి

హైదరాబాద్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): యువతలో నైపుణ్యాలను పెంచి వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ ప్రజాప్రభుత్వ లక్ష్యమని ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ (న్యాక్)ను అత్యుత్తమ నైపుణ్య అభివృద్ధి వేదికగా తీర్చిదిద్దేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సెప్టెంబరు 5న ఢిల్లీలో రాష్ట్రపతి చేతుల మీదుగా జాతీయ అవార్డు అందుకున్న న్యాక్ సీనియర్ ఇన్‌స్ట్రక్టర్ నక్క స్నేహలత గురువారం హైదరాబాద్‌లోని మంత్రుల నివాస సముదాయంలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ అంత్రప్రెన్యూర్‌షిప్ విభాగంలో ఉత్తమ టీచర్ అవార్డు అందుకున్న స్నేహలతను మంత్రి కోమటిరెడ్డి శాలువాతో సత్కరించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా 13 మంది అవార్డుకు ఎంపికవ్వగా స్నేహలతకు అవార్డు రావడం రాష్ట్రానికి గర్వకారణమని అన్నారు.

ఆంధ్రజ్యోతి
▲ తమసోమా జ్యోతిర్గమయ

మండుతున్న మంచు భూమి

పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ మీద నాలుగు కఠినమైన కేసులు పెట్టి ఏళ్ళపాటు జైల్లోకి నెడితే లద్దాఖ్ ప్రజా ఉద్యమం నశించిపోతుందని ఈ దేశపాలకులు నిజంగానే నమ్ము తున్నారా? ఆయన అడ్డదారిలో విదేశీ విరాళాలు పోగేస్తున్నాడన్న పేరిట సీబీఐ జరపబోతున్న విచారణతో లద్దాఖ్ ప్రజలు ఆయన పట్ల విశ్వాసాన్ని కోల్పోయి, వెంటనడవడం మానేస్తారా? దేశప్రజలంతా కుట్రదారుగా, దేశద్రోహిగా చూస్తారా? లద్దాఖీలకు ఆయనేమిటో, ఏ విలువలకు, ఆశయాలకు కట్టుబడివున్నాడో తెలుసు. సృజనాత్మక విద్యావేత్త, ఇంజనీర్ కూడా అయిన వాంగ్‌చుక్ జీవితం ఆధారంగా నిర్మితమైన 'త్రీ ఇడియట్స్' చూసిన దేశప్రజలు కూడా ఈ రామన్ మెగసెసే అవార్డు గ్రహీత తన మాతృభూమి పరిరక్షణ కోసం పడు తున్న ఆవేదనను గుర్తించకుండా, సహానుభూతిలేకుండా ఏమీ లేరు.

వాంగ్‌చుక్ రెచ్చగొట్టడం వల్లే మొన్నటి హింస జరిగిందని కేంద్రం అంటోంది. జెన్ జీ తరహా ఉద్యమాలను ఉదహరిస్తూ ఈయన లద్దాఖ్ కుర్రకారుని రెచ్చగొట్టాడని పాలకులు తమకు అనువైన వాదనలు చేస్తున్నారు. కానీ, యువజనం ఇలా రెచ్చిపోయేవరకూ పరిస్థితిని తెచ్చింది ఎవరు? చిన్న రాయికూడా గాలిలోకి లేవకుండా, అత్యంత శాంతియుతంగా వందలాదిమందితో వాంగ్‌చుక్ మైనస్ పదిడిగ్రీల చలిలో పలుమార్లు నిరశనదీక్షలు చేశాడు. ఆయన దీక్షకు కూర్చోవడం ఇది ఐదోసారి. ప్రతీసారీ ప్రాణాలకు తెగించి, దీక్ష కాలాన్ని పెంచుతూ ఢిల్లీ పెద్దల మనసు కరగాలని కోరుకున్నాడు. తమ గొంతు లద్దాఖ్ నుంచి సరిగా వినబడదేమోనని వందలాది కిలోమీటర్లు నడిచి, దేశరాజధానిలో దీర్ఘకాలం దీక్ష చేపట్టి పాలకుల పిలుపుకోసం ఎదురుచూశాడు. అయినా ఫలితం లేకపోయింది. కేంద్ర ప్రభుత్వం తమ ఉద్యమాన్ని ఇంత తేలికగా తీసిపారేయడానికి వాంగ్‌చుక్ అనుసరిస్తున్న శాంతిమార్గం కారణమని లద్దాఖ్ కుర్రకారు భావించేవరకూ పరిస్థితి వచ్చింది. హింసకు ఎవరు కారకులైనా శిక్షించవలసిందే. కానీ, రగులుతున్న లద్దాఖ్ ప్రజలను హింసకు ప్రేరేపించదలిస్తే వాంగ్‌చుక్ ఆ పని ఎంతో సునాయాసంగా ఎప్పుడో చేయగలిగేవాడు.

ఆయనను జైల్లోకి నెట్టడానికి ఆధారాలే అక్కరలేదు, పాలకుల దగ్గర సవాలక్ష మార్గాలు ఉంటాయి. న్యాయస్థానాలు బెయిల్ ఇవ్వడానికి కూడా జంకుతున్న, జైళ్ళలో మగ్గుతున్న ప్రజాఉద్యమ కారులలో ఈయన కూడా చేరిపోవచ్చు. కానీ, ఈ చర్యలు లద్దాఖ్ ప్రజలను తమకు మరింత దూరం చేస్తాయని తెలిసి కూడా పాలకులు అణచివేత మార్గాన్ని ఎంచుకోవడం విచిత్రం.

చైనా, పాక్ సరిహద్దు, చొరబాట్లు, దేశభద్రతలతో ముడిపడి వున్న కీలక ప్రాంతం కనుక, రాష్ట్ర హోదా ఇవ్వకూడదని కేంద్రం భావించడం సరైనదా కాదా అన్నది వేరే విషయం. ఐదేళ్ళక్రితం వరకూ అది రాష్ట్రమేననీ, ఆ హోదా ఢిల్లీ పాలకులకు ఎన్నడూ ఒక అడ్డంకి కాలేదన్న నిజాన్ని కూడా పక్కనబెడదాం. ఆరేళ్ళ క్రితం జమ్మూకశ్మీర్‌ను శిక్షించడంలో భాగంగా లద్దాఖ్ కేంద్రపాలిత ప్రాంతంగా మారినప్పుడు, మిగతా దేశ ప్రజల మాదిరిగా ఇక్కడి వారు కూడా ఏవో అద్భుతాలు జరిగిపోతాయనుకున్నారు. కానీ, ఏడాదిలోనే కలలు కరిగిపోవడం మొదలైంది. వివిధ తెగలకు నిలయమైన ఈ ప్రాంతంలో సాంప్రదాయికంగా ఉన్న హక్కులకు 370 అధికరణ రద్దుతో హామీ లేకుండా పోయింది. ఏడు దశాబ్దాలుగా లేని అభద్రత వారిని వెంటాడుతోంది. పైగా, కళ్ళముందు కశ్మీర్‌లో స్థానికతకు ఏ మాత్రం విలువలేకుండా అన్ని ద్వారాలూ తెరుచుకొని, సర్వమూ పరాయీకరణ జరుగుతున్న వేగం వారిలో కొత్తభయాలు పెంచింది. రాష్ట్ర ప్రతిపత్తిని కాదంటున్నప్పటికీ, ఆరవషెడ్యూల్ రక్షణలు, ఉద్యోగాలను స్థానికులకు రిజర్వుచేస్తూ ఓ ప్రత్యేక పబ్లిక్ సర్వీస్ కమిషన్, రెండు పార్లమెంటరీ సీట్లు ఇత్యాది డిమాండ్లను నెరవేర్చడం కేంద్రానికి కష్టం కాదు. ఆరో షెడ్యూల్‌లో చేర్చడం లద్దాఖ్ తెగల వారసత్వహక్కుల పరిరక్షణకు ఆవశ్యకమని షెడ్యూల్డ్ తెగల జాతీయ కమిషన్ కూడా స్పష్టంచేసింది. అలా జరిగినపక్షంలో అస్మదీయులకు భూ సంతర్పణలు, వనరుల అప్పగింత సులభం కాదు కనుక కేంద్రం ఆ ఊసెత్తడం లేదు. లద్దాఖీల ఈ డిమాండ్లన్నీ నెరవేరుస్తానని హామీ ఇస్తూ వచ్చిన బీజేపీ క్రమంగా తమపట్ల కఠినంగా వ్యవహరిస్తూండటంతో స్థానికుల్లో అనుమానాలు పెరిగి పోతున్నాయి. భూమి కార్పొరేట్లకు పోతుందనీ, ఉపాధి బయటవారు తన్నుకుపోతారనీ, కొండలు, లోయలు, పర్యావరణం దుంపనాశన మవుతాయన్న భయాలు హెచ్చుతున్నాయి. లద్దాఖీల ఆవేదనను, ఆరాటాన్ని పట్టించుకోకుండా చైనా, పాకిస్థాన్‌తో సరిహద్దులు పంచుకుంటున్న ఈ ప్రాంతంలో రాజకీయ విన్యాసాలు చేయడం శ్రేయస్కరం కాదు.

మన ప్రజాస్వామ్య కురుక్షేత్రం ధర్మక్షేత్రమేనా?

భారతదేశ ఎన్నికలు స్వేచ్ఛాయుతమూ, న్యాయ బద్ధమైనవేనా? పాలక పక్షం పాల్పడుతున్న ఎన్నికల అక్రమాలు ఓటర్ జాబితాలను రూపొందించే దశ నుంచే ప్రారంభమవుతున్నాయని, ఇందుకు భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) తోడ్పడుతోందని ఆరోపిస్తూ ఆ రాజ్యాంగ సంస్థకు వ్యతిరేకంగా ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ చేస్తున్న రాజీలేని పోరాటంతో ప్రారంభమైన చర్చ అది. ప్రశస్త సేవలు అందిస్తున్న ఒక ప్రజాస్వామిక సంస్థను అప్రతిష్ఠపాలు చేసేందుకే కాంగ్రెస్ నాయకుడు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మోదీ ప్రభుత్వ మద్దతుదారులు ఆరోపిస్తున్నారు. అధికారంలో ఉన్నవారికి ఇబ్బందికరమైన ప్రశ్నలు సంధించేందుకు సాహసించిన ఏకైక నాయకుడు రాహుల్ అని ఆయన విధేయులు వాదిస్తున్నారు. ఈ వాదప్రతివాదాల రణగొణ ధ్వనిలో మన మౌలిక ప్రశ్న–భారతదేశంలో ఎన్నికలు నిజంగా స్వేచ్ఛాయుతంగా, పక్షపాతరహితంగా జరుగుతున్నాయా? అన్నదానిపై నిష్పాక్షిక సమాధానాన్ని కోల్పోయింది.

ఆ ప్రశ్నకు సమాధానంగా నేను ఒక ప్రతిపాదన చేస్తున్నాను: భారతదేశంలో ఎన్నికలు చాలావరకు స్వేచ్ఛాయుతమే కానీ అవి తప్పకుండా నిష్పాక్షికంగా జరుగుతున్నాయని చెప్పలేము. జవహర్‌లాల్ నెహ్రూ (అవును, ఇప్పుడు విమర్శలు అవహేళనలకు గురవు తున్న ఆదర్శవాది నెహ్రూజీ) స్వాతంత్ర్యానంతరం సమస్త భారత ప్రజలకు వయోజన ఓటు హక్కు లభింపచేయడంలో ప్రముఖపాత్ర వహించారు. సార్వత్రిక వయోజన ఓటు హక్కు కల్పించడం చరిత్ర లోనే అతి పెద్ద జూదం అని రాజ్యాంగ సభలో చాలా మంది కొట్టివేశారు. భారత గణతంత్ర రాజ్యం మరింతగా విచ్ఛిన్నమయ్యేందుకే అది దారి తీస్తుందని కూడా వారు హెచ్చరించారు. 18 సార్వత్రిక ఎన్నికల అనంతరం ఎన్నికల ప్రజాస్వామ్యం పట్ల తన నిబద్ధత 'జూదం' కాదని, భవిష్యత్‌ను సముజ్వలంగా నిర్మించేందుకు ఉద్దేశించిన ప్రజాస్వామిక పెట్టుబడి అని, అది సమున్నత చరిత్రాత్మక లబ్ధిని సమకూర్చిందని గట్టిగా వాదించే సౌలభ్యాన్ని నెహ్రూకు చరిత్ర సమకూర్చింది.

1952లో ప్రప్రథమ సార్వత్రిక ఎన్నికలు ఆరు నెలల పాటు జరిగాయి. వాతావరణ సంబంధమైన, ఏర్పాట్ల పరమైన సవాళ్ల కారణంగా ఆ ఎన్నికల ప్రక్రియ సుదీర్ఘంగా సాగింది. దేశవ్యాప్తంగా 1.96 లక్షల పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేశారు. వాటిలో 27,527ను మహిళలకు రిజర్వ్ చేశారు. ఆనాడు దేశంలో 17.32 కోట్ల మంది అర్హులైన ఓటర్లు ఉన్నారు. వారిలో 45 శాతం మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. 2024లో 18వ సార్వత్రిక ఎన్నికల నాటికి దేశంలో అర్హులైన ఓటర్లు 96.8 కోట్ల మంది ఉన్నారు. దేశ వ్యాప్తంగా 10.5 లక్షల పోలింగ్ కేంద్రాల నేర్పాటు చేశారు. అర్హులైన ఓటర్లలో 64.6 కోట్ల మంది ఓటర్లు అంటే, 65.9 శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

కిరాయి గూండాలు పోలింగ్ బూత్‌లను పూర్తిగా స్వాధీనం చేసుకున్న రోజులు, దేశంలోని కొన్ని ప్రాంతాలలో బోగస్ ఓటింగ్ అనేది ఒక పరిపాటిగా ఉన్న రోజులు కూడా గుర్తు చేసుకుందాం. ఒక పోలింగ్ బూత్‌ను 'స్వాధీనం' చేసుకున్న ఘటనకు నేను ఒక ప్రత్యక్ష సాక్షిని. 1990లో మహారాష్ట్ర విధానసభ ఎన్నికలలో ముంబైలోని ఉమేర్‌ఖాది ప్రాంతంలో ఆ



ఘటన చోటుచేసుకుంది. మతపరమైన భావోద్రేకాలు ప్రబలంగా ఉన్న పరిస్థితుల్లో ఆ ఎన్నికలు జరిగాయి. ముంబైలోని ఒక నియోజకవర్గంలో శివసేన, ముస్లిం లీగ్ అభ్యర్థులు ప్రధాన ప్రత్యర్థులుగా ఉన్నారు. ఇరుపక్షాలవారు పోలీసులను లెక్కచేయకుండా పోలింగ్ బూత్‌లను స్వాధీనం చేసుకుని బ్యాలెట్ పత్రాలపై తమ అభ్యర్థికి అనుకూలంగా ముద్రలు వేశారు. అప్పటికి ఇంకా ఈవీఎమ్‌లు లేవు. టీవీ చానెల్స్ ముందునాటి రోజులవి.

ఓటర్లు ఇప్పుడు గతంలో కంటే చాలా చైతన్యశీలురుగా ఉన్నారు. తమ ప్రజాస్వామ్య హక్కుల గురించి వారికి మెరుగైన అవగాహన ఉన్నది. గత కాలంలో జాట్ దబాంగ్ (శక్తిమంతులు)లు సృష్టించిన దౌర్జన్య పూరిత పరిస్థితుల కారణంగా తమ తమ అవ్వలు, తాతలు, తల్లిదండ్రులు ఓటు వేయలేకపోయేవారిని

> భారత ఎన్నికల సంఘం తన విధి నిర్వహణలో అధికార పక్షం ఒత్తిళ్లకు లొంగకుండా స్వతంత్రంగా ఉండడమే కాకుండా, తన విధ్యుక్త ధర్మాన్ని చిత్తశుద్ధితో నిర్వహిస్తున్నట్టు కనిపించడం కూడా నిష్పాక్షిక ఎన్నికలకు చాలా ముఖ్యం. తటస్థ మధ్యవర్తిగా ఉండవలసిన రాజ్యాంగ సంస్థ ఇప్పుడు ఒక పక్షానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నట్టుగా కనిపిస్తోంది. ఈసీఐ వైఖరి భారత ప్రజాస్వామ్యానికి మేలుచేయదు.

హర్యానాలో నా పర్యటనల సందర్భంగా గ్రామీణ దళితులు పలువురు వివరించారు. అణగారిన కులాల వారిలో ప్రజాస్వామిక చైతన్యం బాగా ఉన్న రోజులివి. ప్రస్తుత కాలంలో అందునా 24 గంటల న్యూస్ చానెల్స్ యుగంలో అటువంటి ఘటనలు జరగడం అసంభవమే. అనేక అసమానతలు ప్రబలంగా ఉన్న మన సమాజంలో ఓటింగ్ రోజు ఒక విధంగా అరుదైన పౌర సమానత్వం వర్ధిల్లే శుభదినంగా ఉన్నది. ఆ రోజున జామ్‌నగర్ ఆయిల్ రిఫైనరీ కార్మికుడికి, ముకేశ్ అంబానీకి ఒకే విధమైన ఓటింగ్ హక్కు ఉంటుంది. ముంబైలోని ధారావి మురికివాడ వాసి కూడా గౌతమ్ అదానీలా ఠీవిగా పోలింగ్ బూత్‌లోకి ప్రవేశిస్తాడు.

భారత ఎన్నికలు చాలా వరకు స్వేచ్ఛాయుతమైనవే అయినప్పటికీ అవి తక్కువ నిష్పాక్షికతతో జరుగుతున్నాయి. సమానవకాశాలు కల్పించడం అనేది ఎన్నికల ప్రజాస్వామ్య ప్రాథమిక విశ్వాసం. పోటీ చేసే ప్రతి అభ్యర్థికి విజయావకాశాలు సమానంగా ఉండాలి. అయితే ఇప్పుడు అసమ పోటీలు మాత్రమే జరుగుతున్నాయి. అధికారంలో ఉన్న పార్టీ అభ్యర్థి తన ప్రత్యర్థుల కంటే అనేక ఎక్కువ అనుకూలతలు కలిగి ఉంటున్నాడు. అపార ధన బలం, సదా అందుబాటులో ఉండే ప్రభుత్వ వ్యవస్థల కారణంగా అధికార పార్టీ అభ్యర్థికి అనేక అనుకూలతలు సమకూరుతున్నాయి. ధన బలం అనేది మొదటి నుంచీ ఉన్నది. కాంగ్రెస్ ఆధిపత్య పార్టీగా ఉన్న కాలంలో ఆ పార్టీకి అపార ఆర్థిక వనరులు అందుబాటులో ఉండేవి. కాంగ్రెస్ ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులకు అటువంటి అవకాశాలు ఉండేవి కావు. ధనబలమే గెలుపోటములలో నిర్ణయాత్మకశక్తి కానప్పటికీ డబ్బు అపరిమితంగా ఉన్న పార్టీలకు చెప్పుకోదగ్గ విజయావకాశాలు పుష్కలంగా ఉంటాయి.

వ్యాపార, పారిశ్రామిక వర్గాల నుంచి ఆర్థిక వనరులు ఏదో ఒక విధంగా అన్ని పార్టీలకు లభిస్తాయి. అయితే ప్రభుత్వ వ్యవస్థలను ఎలా 'ఆయుధీకరణ' చేస్తున్నారన్నదే గెలుపోటములను నిర్ణయాత్మకంగా ప్రభావితం చేస్తుందని చెప్పవచ్చు. ప్రభుత్వ ఏజెన్సీలను నిస్సిగ్గుగా దుర్వినియోగపరిచి అధికారపక్షం అభ్యర్థులు పోటీలో ముందుండేలా చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలు అయిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, స్థానిక పోలీసుల సహకారంతో రాజకీయ ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకుంటున్నారు. ప్రభుత్వ నిధులు పూర్తిగా అందుబాటులో ఉండటం అధికారంలో ఉన్నవారికి ఒక ప్రధాన అనుకూలత. ఎన్నికలు జరిగిన ప్రతిసారీ అధికార పార్టీ పన్ను చెల్లింపుదారుల సొమ్మును సంక్షేమ ప్రయోజనాల పేరిట సంభావ్య అనుకూల ఓటర్లకు పంపిణీ చేస్తోంది. కొన్ని సంవత్సరాల క్రితం 'రేవడి' (ఉచితాలు) రాజకీయాలపై చర్చ జరగాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. చిత్రమేమిటంటే 'ఓట్లకు నోట్లు' ఆటలో ఇప్పుడు బీజేపీయే అగ్రగామిగా ఉన్నది. మహారాష్ట్రలో 'లడ్కీబహిన్' పథకం లేదా బిహార్‌లో ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన కింద మహిళలకు



■ రాజ్‌దీప్ సర్దేశాయి

దీపశిఖ

పదివేల రూపాయలు ఇవ్వడం మొదలైనవి అందుకు నిదర్శనాలు. మీడియా కథనాలను ప్రభావితం చేసేందుకు, నియంత్రించేందుకు ప్రభుత్వాధికారాలను ఉపయోగిస్తున్నారు. ఎన్నికలకు ముందు ప్రచార పర్వంలో భాగంగా వాణిజ్య ప్రకటనలతో మీడియా సంస్థలకు విశేష ఆర్థిక లబ్ధి సమకూరుస్తున్నారు. దీని వల్ల ప్రతిపక్షాలకు మీడియాలో న్యాయంగా లభించవలసిన ప్రాధాన్యం లభించడం లేదు.

భారత ఎన్నికల సంఘం విషయానికి వద్దాం. ఎన్నికల సమయంలో అపరిమిత అధికారాలు చెలాయించగల ఈ రాజ్యాంగ సంస్థ అన్ని పార్టీలకు సమానవకాశాలు లభించకపోవడంపై దృష్టి పెట్టేందుకు నిరాకరిస్తోంది. 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు ఆదాయపు పన్ను శాఖ కాంగ్రెస్ పార్టీకి 1990ల నాటి వ్యవహారాలకు సంబంధించి నోటీసులు జారీ చేసింది. ఆ పార్టీ బ్యాంకు ఖాతాలు స్తంభింపచేసింది. ఈసీఐ మౌనంగా ఉండిపోయింది. ఎన్నికల ప్రచారంలో మతపరమైన భావోద్రేకాలు రెచ్చగొట్టే ప్రకటనలు చేసినవారిపై చర్యలు చేపట్టలేదు. పెయిడ్ న్యూస్ అనే దురాచారం బాగా ప్రబలిపోయింది. ఇక ఇప్పుడు ఓటర్ జాబితాలలో మార్పులు, చేర్పుల్లో అవకతవకల గురించి వార్తలు ముమ్మరంగా వెలువడుతున్నాయి. వీటికి ప్రతిస్పందనగా ఈసీఐ ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టింది. తొలుత ఈ కార్యక్రమాన్ని అమలుపరుస్తున్న బిహార్‌లోనే దానిపై అనేక విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కర్ణాటకలో ఓటర్ జాబితాలలో మోసాలపై ఎఫ్ఐఆర్ దాఖలయినప్పటికీ పోలీసు దర్యాప్తునకు సహకరించేందుకు ఈసీఐ నిరాకరిస్తోంది. ఎన్నికల సంఘం అధికారపక్షం ఒత్తిళ్లకు లొంగకుండా సక్రమంగా వ్యవహరించడమే కాకుండా, తన విధ్యుక్త ధర్మాన్ని చిత్తశుద్ధితో నిర్వహిస్తున్నట్టు కనిపించడం కూడా నిష్పాక్షిక ఎన్నికలకు చాలా ముఖ్యం. తటస్థ మధ్యవర్తిగా ఉండవలసిన రాజ్యాంగ సంస్థ ఇప్పుడు ఒక పక్షానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నట్టుగా కనిపిస్తోంది. ఈసీఐ వైఖరి భారత ప్రజాస్వామ్యానికి మేలు చేయదు.

తాజా కలం: భారతదేశ ప్రప్రథమ ఎన్నికల కమిషనర్ సుకుమార్ సేన్ జీవితకథ ఆధారంగా ఒక బయోపిక్‌ను నిర్మించేందుకు నెట్‌ఫ్లిక్స్ సంకల్పించింది. గణితశాస్త్రవేత్తగా శిక్షణ పొంది, ఐసీఎస్ అధికారి అయిన విద్వజ్ఞుడు సుకుమార్ సేన్. ఆధునిక భారత ప్రజాస్వామ్య నిర్మాతగా ఆయన వారసత్వం సమున్నతమైనది. నెట్‌ఫ్లిక్స్ రూపొందించే ఆయన బయోపిక్ విడుదల అయినప్పుడు ఎన్నికల సంఘం ప్రధానాధికారి, ఆయన సహచర ఎన్నికల కమిషనర్లు, ఈసీఐ ఇతర ఉన్నతాధికారులు తప్పక చూస్తారని, చూడాలని ఆశిస్తున్నాను. సుకుమార్ సేన్ నుంచి వారు స్ఫూర్తి పొందాలి. మానవ దేహంలోని ఒక కీలక భాగం– వెన్నెముక–ను ఈసీఐ పునః పొందవలసిన అవసరం ఎంతైనా ఉన్నది.

(వ్యాసకర్త సీనియర్ జర్నలిస్ట్)

ఈ విపత్తులు, విలయాలు మన స్వయంకృతమే!

జడివాన, గాలివాన, తెరిపిలేని వర్షం, తెరిపిచ్చినా ముసురు, వదలని ముసురు, మళ్లీ కుంభవృష్టి, హో... ఇవి సాధారణ వానలా? కావు. 'చిల్లుబడ్డ' ఆకాశం కుమ్మరిస్తున్న విషాదాలు, మనలను చుట్టివేస్తోన్న విపత్తులు. ఈ వర్షాకాలంలో భారత ఉపఖండం ఉత్తరాది ప్రాంతాలలో సంభవించిన వరద బీభత్సం, జీవన విధ్వంసాన్ని వర్ణించేందుకు నా వద్ద మాటలు లేవు. రాష్ట్రాలకు రాష్ట్రాలు వరద తాకిడికి కుదేలయ్యాయి. గృహాలు, పాఠశాలలు, ఆసుపత్రులు కూలిపోయాయి; రోడ్లు, ఇతర ప్రాథమిక సదుపాయాలు ధ్వంసమయ్యాయి. సువిశాల సస్యశ్యామల క్షేత్రాలు నీట మునిగిపోయాయి. పశ్చిమ హిమాలయ ప్రాంతాలలో వరుసగా సంభవించిన మేఘ విస్ఫోటనాలతో భూమి సంద్రమయింది. కొండలు కూలిపోయాయి. ఆస్తినష్టం సరేసరి. స్వల్ప స్థాయిలోనే అయినప్పటికీ ప్రాణ నష్టం ఎంత బాధాకరం. కొండ అంచున సముద్రం, కష్టాల నావలో మనుగడ. మరోసారి నొక్కి చెప్పుతున్నాను: ఉపఖండ ఉత్తరాది ప్రాంతాలలో వర్షించిన కుంభవృష్టి తీవ్రత సాధారణమైనది కాదు. గత ఆగస్టులో పంజాబ్‌లో 24 రోజుల పాటు భారీ వర్షపాతం, అతి భారీ వర్షపాతం సంభవించింది. 24 గంటలలో 115 మిల్లీమీటర్ల వర్షం కురిస్తే అది భారీ వర్షపాతం అని, 204 మిల్లీమీటర్ల వర్షపాతం కురిస్తే అది అతి భారీ వర్షపాతమని భారత వాతావరణ విభాగం వర్గీకరించింది. అది కుండపోత కాదు, జలప్రళయమే సుమా!




■ సునీతా నారాయణ్

మట్టివాసన

హిమాలయాలు పరివేష్టితమై ఉన్న హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, జమ్మూ–కశ్మీర్‌లు వర్ష విలయసీమలై పోయాయి. గత మూడు నెలల్లో ఇంచుమించు 80 రోజుల పాటు హిమాచల్‌ప్రదేశ్ కొండ వాలు ప్రాంతాలన్నీ భారీ వర్షాల తాకిడికి గురయ్యాయి. ఈ ఉపద్రవానికి తోడు మేఘ విస్ఫోటనాల కారణంగా మెరుపు వరదలు! ప్రభుత్వ సమాచారం ప్రకారం 13 మేఘ విస్ఫోటనాలు సంభవించగా, వీటికి అదనంగా మరో పది మేఘ విస్ఫోటనాలు వాటిల్లినట్టు మీడియా వెల్లడించింది. ఈ విధ్వంసం ఎందుకు జరుగుతోంది? వాతావరణ అత్యవసర పరిస్థితి, సందేహం లేదు. అయితే అభివృద్ధి పేరిట మనం చేస్తున్న పనుల ఫలితమే ఈ ప్రళయాలు అన్న వాస్తవాన్ని కూడా విస్మరించకూడదు. ప్రకృతికి వాటిల్లే హానిని లక్ష్యపెట్టకుండా సాధిస్తున్న అభివృద్ధే ఈ విధ్వంసంగా పర్యవసిస్తోంది అనడం ఎంత మాత్రం సత్య దూరం కానేకాదు.

సరే, వాతావరణం ఎలా మారుతుందో తొలుత అర్థం చేసుకుందాం. వాస్తవమేమిటంటే ఈ వర్షాకాలం దుఃఖ రుతువుగా మారిపోవడానికి ప్రధాన కారణం వాతావరణ వ్యవస్థకు తీవ్ర అంతరాయమేర్పడడమే. ఈ విపరిణామం వాతావరణ మార్పుతో ముడివడివున్నది. భూ తాపం పెరిగిపోతున్న కొద్దీ వర్షపాతం మితిమీరుతోంది. కొన్ని రోజుల పాటు మరీ అత్యధికంగా ఉంటున్నది. ఇదే ఈ వర్షాకాలంలో మనం చూసింది. ఒక వర్షరుతువు అంతా సంభవించే మొత్తం వర్షపాతం కొద్ది గంటలలోనే వాటిల్లింది! ఈ విపరీత వాతావరణ పోకడలకు మరిన్ని కారణాలు ఉన్నాయి. పడమటి తుపానులు (మధ్యధరా సముద్రంలో పుట్టి భారత్, పాకిస్థాన్, అఫ్ఘానిస్థాన్, నేపాల్ మొదలైన దేశాలకు శీతాకాలంలో అకస్మాత్తుగా వర్షం, మంచును తీసుకువచ్చే అల్పపీడన తుపానులు) సాధారణ వాతావరణ పరిణామమనే విషయమని మనకు తెలుసు. ఈ వానాకాలం అవి మరింత తీవ్రమయ్యాయి. నైరుతి రుతుపవనాల కాలంలో అప్పుడప్పుడు ఒకటి లేదా రెండుసార్లు మాత్రమే సంభవించే ఈ పడమటి తుపానులు ఈ సెప్టెంబర్ మొదటివారం దాకా 19 పర్యాయాలు సంభవించాయి. ఈ పడమటి తుపానులు రుతుపవనాలతో ఘర్షించడం వల్లే ఉపఖండం ఉత్తరాది ప్రాంతాలలో ప్రళయకారక వర్షపాతం సంభవించింది.



> సముద్రాలు వేడెక్కడం, ఆర్కిటిక్ ప్రాంతంలో ఉష్ణోగ్రతలు పెరగడం, భూమధ్య రేఖ, ఉత్తర ధ్రువ ప్రాంతం మధ్య ఉష్ణోగ్రతలలో తేడా తగ్గిపోవడం మొదలైన కారణాల ఫలితంగా వాయు వ్యవస్థల్లో తీవ్ర అస్తవ్యస్తత నెలకొన్నది. ఈ అస్థిరతే ఇప్పుడు కుండపోత వర్షాలు, పెను వరదలుగా పర్యవసిస్తోంది. చూస్తుంటే ప్రకృతి మనపై పగ తీర్చుకుంటున్నట్టుగా ఉన్నది. ఈ విపత్కర పరిస్థితి ఇప్పుడిప్పుడే సమసిపోదు.

ఆర్కిటిక్ మహాసముద్రం నుంచి వీచే జెట్ ప్రవాహం (ట్రోపో ఆవరణలో 12 కిలోమీటర్ల కంటే ఎత్తులో అతివేగంగా ప్రవహించే పశ్చిమ పవనం. దీని వేగం గంటకు 120 నుంచి 370 కిలోమీటర్ల వరకు ఉంటుంది) అనే పవనాలతో పడమటి తుపానులు అనుసంధానమవడం వల్లే ఈ విలయం సంభవించిందని చెప్పవచ్చు. వాతావరణ మార్పు కారణంగా ఈ ఆర్కిటిక్ వాయు వ్యవస్థ బలహీనపడింది. ఈ పరిణామం ప్రపంచ వాతావరణ వ్యవస్థలకు తీవ్ర అంతరాయం కలిగిస్తోంది.

ఈ ఏడాది అరేబియా సముద్రం నుంచి ప్రభవించే వాయు వ్యవస్థలకు సైతం అంతరాయం ఏర్పడింది. అవి బంగాళాఖాతం నుంచి వచ్చే రుతుపవనాలకు వ్యతిరేకంగా తీవ్ర ఒత్తిడి కలిగించాయి. మొత్తం మీద సముద్రాలు వేడెక్కడం నుంచి ఆర్కిటిక్ ప్రాంతంలో ఉష్ణోగ్రతలు పెరగడం వరకు, భూమధ్యరేఖ, ఉత్తర ధ్రువ ప్రాంతం మధ్య ఉష్ణోగ్రతలలో తేడా తగ్గిపోవడం దాకా ఎన్నో కారణాల ఫలితంగా వాయు వ్యవస్థల్లో తీవ్ర అస్తవ్యస్తత నెలకొన్నది. ఈ అస్థిరతే ఇప్పుడు కుండపోత వర్షాలు, వరదల రూపంలో మనకు తీవ్ర తాకిడిని కలిగిస్తున్నాయి. చూస్తుంటే ప్రకృతి మనపై పగ తీర్చుకుంటున్నట్టుగా ఉన్నది. ఈ విపత్కర పరిస్థితి ఇప్పుడిప్పుడే సమసిపోదు. పైగా అది మరింతగా విషమిస్తుంది. ఇది ఖాయం.

మన కష్టాలకు వాతావరణ మార్పును తప్పుపట్టడం వల్ల ప్రయోజనం లేదు. అలాగే కర్మవాద వైఖరి– ప్రకృతి ఇలా వ్యవహరిస్తుంటే మానవులం మనమేం చేయగలం? –అన్న వైఖరిని కూడా విడనాడాలి. ఇది భగవంతుడి పని కానేకాదు. ఇది మనకు మనం కొనితెచ్చుకున్న సంక్షోభం. అది ఇప్పుడు పూర్తిగా మన వాకిట ఉన్నది. ఆర్థికాభివృద్ధికై మన వాతావరణంలోకి మితం లేకుండా మనం విడుదల చేస్తున్న కర్బన ఉద్గారాల ఫలితమే వాతావరణ మార్పు కదా. వ్యక్తుల, దేశాల దురాశ ఇందుకు అపరిమితంగా కారణమవుతోంది. ఎన్ని అని చెప్పను ఈ విషాదాల వృత్తాంతాలు?! 'అయిపోయిందేదో అయిపోయింది. ఇప్పటికైనా మనం మేల్కోవాలి' అని నేను చెప్పినప్పుడు నా మాటల్లోని ఆవేదనను మీరు అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నాను.

(సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ డైరెక్టర్ జనరల్, 'డౌన్ టు ఎర్త్' సంపాదకురాలు)

ప్రాణాంతకంగా మారుతున్న 'డీజే'లు

సుమధుర సంగీతానికి రాళ్లయినా కరుగుతాయి, రోగాలు కూడా నయమవుతాయి అని నానుడి. కానీ ఇప్పుడొస్తున్న డీజే సంగీతం ప్రాణాంతకంగా ఉంటోంది. వేలంవెర్రిగా నేడు అన్ని ఫంక్షన్లలో ఇదే రొద. ఇండోర్, అవుట్‌డోర్ ఈవెంట్లలోనూ ఆ రణగొణ ధ్వనులకే ప్రాధాన్యం. పెళ్లిళ్ల, ఉత్సవాలు, ఫంక్షన్లలో మోగుతున్న డీజే సౌండ్లకు గుండెలు ఆగిపోతున్నాయి. ఓ పక్క పోలీసులు హెచ్చరికలు చేస్తున్నా, మరోవైపు నిండు ప్రాణాలు నేల రాలుతున్నా, సరదా మూకలు ఏ మాత్రం వెనక్కి తగ్గడం లేదు. ఒకప్పుడు ఫంక్షన్లలో ఎక్కువగా సంప్రదాయ సంగీతం లేదా, బ్యాండ్‌మేళం లేదా, ఆర్కెస్ట్రా వంటివి ఉండేవి. వీటిలో గాయకులు సినిమా పాటలు పాడుతూ అందరినీ ఆహ్లాదపరిచేవారు. ఇప్పుడవేవీ లేవు. రోడ్లపై పెద్ద పెద్ద శబ్దాలతో ఊరేగింపులు నిర్వహిస్తున్నారు. రద్దీగా ఉండే జనావాసాల మధ్య అదే పనిగా ఏర్పాటు చేస్తున్న డీజే శబ్దాలను ఇష్టమున్నా లేకున్నా అక్కడివారంతా భరించాల్సి వస్తోంది. ప్రాణాంతకమైన ఈ భీకరశబ్దాలపై నిషేధపు ఉత్తర్వులను ఇటు నిర్వాహకులు గానీ అటు నియంత్రించాల్సిన వారు గానీ ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. దసరా ఉత్సవాల్లోనైనా డీజేలు పెట్టకుండా కట్టుదిట్టమైన చర్యలకు పోలీసులు ఉపక్రమించాలి. ఈ డీజేలకు మరి కొంతమంది బలి కాకుండా చూడాలి.

– డొంకాడ గోపాల్

ఈ బతుకమ్మ బిడ్డ రైతాంగ పోరాట మాతృమూర్తి

ఏడవ నిజాం నవాబు పాలనలో తెలంగాణ రైతులు ఎదుర్కొన్న దొరల దౌర్జన్యాన్ని, బహుజనులు ఎదుర్కొన్న వివక్షను, మహిళలు ఎదుర్కొన్న అన్యాయాలను ప్రతిఘటించిన చైతన్యజ్యోతి చాకలి ఐలమ్మ. ఆమె పోరాటం కేవలం భూమి కోసం జరిపింది కాదు. ఆత్మగౌరవం కోసం, సమానత్వం కోసం జరిగిన మహాసంగ్రామం. బానిసత్వానికి తలొగ్గకుండా తాము సాగుచేసిన భూమిపై హక్కు సాధించాలనే సంకల్పంతో నాడు పేదలు, రైతులు, కూలీలు సంఘటితమయ్యారు. ఈ పోరాటంలో ఐలమ్మ ముందు నడిచి, విజయం సాధించింది. అటువంటి ఐలమ్మ జయంతిని జరుపుకోవడం తెలంగాణ రైతాంగ పోరాట స్ఫూర్తిని తిరిగి ప్రజల్లో నాటడమే. ఆ స్ఫూర్తి నేడు కూడా సామాజిక న్యాయం కోసం, భూహక్కుల కోసం, సమాన హక్కుల కోసం పోరాడే వారికి ప్రేరణనిస్తుంది. రైతాంగ పోరాటంలో ఐలమ్మ పాత్రను గుర్తించడం ద్వారా మహిళా నాయకత్వాన్ని, అణగారిన వర్గాల పోరాట గాథలను గౌరవించడం అవుతుంది. అందువల్ల ఐలమ్మ జయంతి తెలంగాణ ప్రజలకు సామాజిక సమానత్వం, రైతాంగ హక్కులు, స్త్రీ శక్తి అనే త్రివేణి సంగమంను గుర్తుచేసే ప్రేరణాత్మక దినోత్సవం.

వరంగల్ జిల్లా, రాయపర్తి మండలం క్రిష్టాపురం గ్రామంలో సద్దుల బతుకమ్మ నాడు 1895, సెప్టెంబరు 26న ఓరుగంటి మల్లమ్మ, సాయిలుకు నాలుగవ సంతానంగా ఐలమ్మ జన్మించింది. పేద కుటుంబంలో జన్మించిన ఆమె, కష్టాలే తోడుగా పెరిగింది. కుటుంబం మొత్తం రోజువారీ కూలి పనులు, ఇతరుల పొలాల్లో కూలి చేయడం, బట్టలు ఉతకడంతో జీవనాధారాన్ని కొనసాగించేది. అణచివేత, పేదరికపు జీవన కఠోరత, దోపిడీలను తన కళ్ళముందే చూసి పెరిగిన ఐలమ్మ, చిన్న వయసులోనే అన్యాయానికి వ్యతిరేకంగా నిలబడే ధైర్యాన్ని సొంతం చేసుకుంది. ఆ కష్టాలే ఆమెను ఒక పోరాటకారిణిగా తీర్చిదిద్దాయి. తలవంచని స్వభావం, పోరాడే ధైర్యం చిన్నప్పుడే ఆమెలో రూపుదిద్దుకున్నాయి.

ఐలమ్మకు 11 ఏళ్లకే పాలకుర్తికి చెందిన చిట్యాల నర్సయ్యతో వివాహమైంది. ఆమెకు ఐదుగురు కుమారులు, ఒక కుమార్తె పుట్టారు. కుటుంబానికి జీవనాధారం దొరల ఇంట ఊడిగం, ఊరి జనాల బట్టల ఉతుకుడే. కానీ ఈ ఆదాయంతో కుటుంబాన్ని పోషించడం గగనమైంది. ఎదుగుతున్న కొడుకులతో భూమి సాగుచేసి, కష్టాన్ని కొంత తగ్గించుకోవాలన్న ఆలోచనతో పాలకుర్తి సమీపంలోని మల్లంపల్లి దొర కుటుంబానికి చెందిన ఉత్తంరాజు జయప్రదాదేవి వద్ద 40 ఎకరాల భూమిని మఖ్తకు తీసుకుంది. ఇది విస్నూర్ దేశముఖ్ రాపాక రామచంద్రారెడ్డికి కంటగింపైంది. "వ్యవసాయం నా జీవనాధారం, దొరల గడీలో వెట్టిచేయను" అని ఐలమ్మ స్పష్టంగా చెప్పింది. 1944లో వెట్టిచాకిరీని నిషేధించాలని పిలుపునిచ్చిన ఆంధ్ర మహాసభలో చేరి కష్టజీవులను సమీకరించి పోరాటానికి సిద్ధం చేసింది. ఒక ఆడది ముందుకొచ్చి దొరల ఆధిపత్యాన్ని సవాల్ చేయడాన్ని భరించలేక రామచంద్రారెడ్డి కక్ష పెంచుకున్నాడు. ఐలమ్మ కౌలుకు తీసుకున్న భూమిలో కాపుకొచ్చిన పంటను గూండాలతో కాజేయాలని యత్నించాడు. కానీ సంగపోళ్ల అండతో ఐలమ్మ గూండాలను తిప్పికొట్టింది. కాపుకొచ్చిన పంటను సురక్షితంగా ఇంటికి చేర్చింది. ఆ సమయంలో ఆమె "కొంగు నడుముకు చుట్టి, కొడవలి చేతబట్టి సింహంలా గర్జించిన తీరు, నా కళ్లలో ఇప్పటికీ కదలాడుతోంది" అని విప్లవ యోధుడు భీంరెడ్డి నర్సింహారెడ్డి తన ఆత్మకథ 'భూమిక'లో వర్ణించాడు. తెలంగాణా రైతాంగ పోరాట చరిత్రలో ఐలమ్మ పేరు ఓ వెలుగు దీపంలా నిలిచిపోయింది.

> తెలంగాణ రైతాంగ పోరాటంలో ఐలమ్మ పాత్రను గుర్తించడం మహిళా నాయకత్వాన్ని, అణగారిన వర్గాల పోరాట గాథలను గౌరవించడమే. సామాజిక సమానత్వం, రైతాంగ హక్కులు, స్త్రీ శక్తి అనే త్రివేణి సంగమంను గుర్తుచేసే ప్రేరణాత్మక దినోత్సవమే ఐలమ్మ జయంతి.



ఆంధ్ర మహాసభ (సంగం)లో చేరిన ఆమె అణగారిన కూలీలు, రైతులు, మహిళలను కలుపుకొని బలమైన రైతు సంఘాన్ని నిర్మించింది. దొరల ఆధిపత్యాన్ని ఎదిరించి, రైతుల పోరాటానికి తల్లిలా నిలిచింది. ఈ పోరాటంలో ఐలమ్మ తన కుటుంబాన్నే త్యాగం చేసింది. ఒక కుమారుడిని కోల్పోయింది. భర్తతో పాటు మరో ఇద్దరు కుమారులు జైలు పాలయ్యారు. అయినా వెనకడుగు వేయకుండా, జైలులో ఉన్న వారిని కలవడానికి ఒంటరిగా నడిచి వెళ్లేది. 1946–51 మధ్య విప్లవ తెలంగాణ రైతాంగ పోరాటం ఉధృతమైంది. నల్లగొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా వేలాది రైతులు సంగంలో చేరారు. వీరి ధైర్యానికి ఆదర్శంగా నిలిచింది ఐలమ్మ పోరాటం.

ఐలమ్మ పాలకుర్తి పొలాన్ని, పండిన వరి ధాన్యాన్ని రక్షించుకోవాలని నిలబడ్డప్పుడు అది ఒక వ్యక్తి కోసమే కాదు సమాజం కోసం నిలబడ్డ ఒక మహిళా స్వరం, దొర పట్ల ఒక స్పష్టమైన సవాల్ అయ్యింది. నల్లగొండ జిల్లా నాయకత్వం నాటి పరిస్థితులను విచారించి భీంరెడ్డి నర్సింహారెడ్డి, కట్కూరి రామచంద్రారెడ్డి, చకిలం యాదగిరిరావు వంటి నేతలు పాలకుర్తికి చేరి కార్యకర్తలలో ధైర్యసాహసాన్ని పూయించారు. దేశ్‌ముఖ్ పంపిన నాలుగు వందల గూండాల బృందాన్ని, అనుచరులను ఐలమ్మ కుటుంబం, స్థానిక వలంటీర్లు, సంఘ నాయకులు ఐక్యంగా ఎదుర్కొని, వారిని పొలంలో అడుగు పెట్టనీయకుండా చిత్తశుద్ధితో నిలిచారు. గూండాలు ఊరు వదిలిపోవడంతో ఐలమ్మపై ప్రజాభిమానం మొదలైంది. దొరల దౌర్జన్యాన్ని ధైర్యసాహసాలతో ఎదుర్కొన్న ఆమెను పాలకుర్తి ప్రజలంతా 'బాలనాగమ్మ' అని పిలిచారు.

పుచ్చలపల్లి సుందరయ్య పాలకుర్తికి వచ్చి ఐలమ్మ ఇంట్లో అరుణ పతాకాన్ని ఎగురవేసి, ఆమె కుటుంబంతో భోజనం చేసి, సోమనాథాలయ ఆవరణలో జరిగిన సమావేశంలో పాల్గొన్న సంఘటన ఐలమ్మ పోరాటానికి చరిత్రాత్మక ముద్ర వేసింది. ఐలమ్మ జీవితం– ధైర్యం, పట్టుదల, సమూహబలం, మహిళా నాయకత్వం, సామాజిక న్యాయం, రైతాంగ ప్రేమ వంటి విలువలను తెలంగాణ సమాజానికి అందిస్తోంది. ప్రతి తరానికి ఇది ఒక ప్రేరణ, మార్గదర్శకం. మహిళా విశ్వవిద్యాలయానికి ప్రభుత్వం ఆమె పేరు పెట్టడం సంతోషకరమైన విషయం.



■ ప్రొఫెసర్ సూర్యాధనంజయ్
వైస్ చాన్సలర్, వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం
(నేడు చాకలి ఐలమ్మ జయంతి)

గురువారం ఉష్ణోగ్రత గరిష్ఠం 26.2 కనిష్ఠం 22.8



భక్తి శ్రద్ధలతో...

నగరంలో బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ప్రభుత్వ కార్యాలయాలు, కళాశాలలతో పాటుగా వాడవాడలా బతుకమ్మలను అందంగా తీర్చిదిద్ది భక్తిశ్రద్ధలతో పూజలు చేసి నిమజ్జనం చేస్తున్నారు. గురువారం రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో మంత్రి సీతక్క పాల్గొని ఆడిపాడారు. అలాగే, రాష్ట్ర సచివాలయం ఆవరణ, కోఠీ ఉమెన్స్ కళాశాల, రవీంద్రభారతి తదితర ప్రాంతాల్లో నిర్వహించిన వేడుకల్లో ఉద్యోగులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

- ఫొటో : ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫొటోగ్రాఫర్



దేవీ వైభవం..



దేవీశరన్నవ రాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. గురువారం చార్మినార్ భాగ్యలక్ష్మి దేవాలయంలో నిర్వహించిన అమ్మవారి మహా హారతి కార్యక్రమంలో భారీగా భక్తులు పాల్గొన్నారు. అమ్మవారి దర్శనం కోసం బారులు తీరారు. కాగా, ఇసామియా బజార్‌లో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం ఎదుట భక్తులను ఆకట్టుకుంది.

- చార్మినార్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి)

కదలిక ఏది..?

సీఎం చెప్పినా.. కర్ణన్ హెచ్చరించినా ముందుకు సాగని హెచ్-సిటీ ప్రాజెక్టులు

- ఏజెన్సీలను ఎంపిక చేసి నెలలు అయినా పనులు ప్రారంభం కాని వైనం
- ఇంజనీరింగ్ ప్రాజెక్టుల విభాగం నిర్లక్ష్యం
- క్షేత్రస్థాయిలో పరిస్థితులు పట్టని వైనం
- రూ.2,038 కోట్ల పనులకు ఇప్పటికే టెండర్

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): పనులు వేగవంతం చేయాలని పలుమార్లు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు, నెలరోజుల వ్యవధిలోనే రెండు పర్యాయాలు సమీక్ష చేసి హెచ్చరించిన కమిషనర్ ఆర్‌వీ కర్ణన్.. అయినా జీహెచ్ఎంసీలోని ఇంజనీరింగ్ ప్రాజెక్టుల విభాగం అధికారుల తీరు మారడం లేదు. టెండర్లు పిలిచి, ఒప్పందాలు కుదుర్చుకోవడంపై శ్రద్ధ చూపుతున్న అధికారులు.. క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభించడంపై మాత్రం శ్రద్ధ కనబర్చడం లేదు. ఈ విషయాన్ని గుర్తించిన కమిషనర్ కర్ణన్ ఇటీవలి కాలంలో సమీక్షలు నిర్వహించడమే కాక, క్షేత్రస్థాయిలో స్వయంగా పర్యటిస్తూ ఎదురవుతున్న సవాళ్లను అధిగమించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. భూసేకరణ సమస్య పరిష్కారానికి యజమానులను ఒప్పిస్తున్నారు.



నల్గొండ ఎక్స్‌రోడ్స్ నుంచి ఒవైసీ కూడలి వరకు నిర్మాణంలోని స్టీల్‌బ్రిడ్జి

ఏజెన్సీలు ఎంపికైనా

మహానగరంలో ట్రాఫిక్ ఇబ్బందులకు చెక్ పెట్టేలా రూ.7032 కోట్లతో హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ ట్రాన్స్‌ఫర్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (హెచ్-సిటీ) ప్రాజెక్టులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రూ.2,308 కోట్లతో వివిధ ప్రాంతాల్లో నిర్మించనున్న వంతెనలు, అండర్‌పాస్‌ల నిర్మాణానికి టెండర్ ప్రక్రియ పూర్తయింది. రూ.56 కోట్లతో

మిగతా 6వ పేజీలో..



చెప్పినట్లు వినకపోతే

చంపేస్తా..!

వైద్యుడికి గే బెదిరింపులు

- డేటింగ్ యాప్‌లో పరిచయం
- శారీరకంగా కలవాలని ఒత్తిడి, ఆపై దాడి
- డబ్బులు ఇవ్వాలంటూ వేధింపులు

హైటెక్ సిటీ, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): డేటింగ్ యాప్‌లో పరిచయమైన వ్యక్తి (గే)తాను చెప్పినట్లు వినకపోతే చంపేస్తానంటూ ఓ వైద్యుడిని బెదిరించాడు. ఈ సంఘటన మాదాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసు ఇన్‌స్పెక్టర్ కృష్ణమోహన్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. డేటింగ్ యాప్‌లో వైద్యుడితో ఓ వ్యక్తి (గే) కలిగిన తేరాల శరణ్ భగవాన్‌రెడ్డికి పరిచయం ఏర్పడింది. వారం రోజులుగా ఇద్దరూ యాప్ ద్వారా చాటింగ్ చేసుకుంటున్నారు. అయితే, మనం కలుద్దామంటూ వైద్యుడిని ఈనెల 21న

మిగతా 6వ పేజీలో..

దశ.. దిశ మారనున్న మెట్రో

ప్రాజెక్టు నుంచి తప్పుకున్న ఎల్అండ్‌టీ

- అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రతిష్ఠలు.. 8 ఏళ్లకే వెనక్కి
- సంస్థను దెబ్బతీసిన కొవిడ్.
- అప్పుల ఊబినుంచి బయట పడలేక సతమతం..
- మెట్రోతో ముగిసిన ఎల్అండ్‌టీ ప్రయాణం



హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ మహానగరంలో ఎల్అండ్‌టీ మెట్రో కథ ముగిసింది. ఎన్నో సవాళ్లను దాటుకుని, ప్రతిష్ఠాత్మకంగా దేశంలోనే తొలిసారిగా పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) విధానంలో మెట్రోను నిర్మించిన సంస్థ ఇకపై మెట్రో కార్యకలాపాలకు దూరం కానుంది. ఇకపై ప్రభుత్వం ఆధ్వర్యంలోనే మెట్రో ప్రాజెక్టు కొత్త పుంతలు తొక్కనుంది.

2010లో ప్రస్థానం ప్రారంభం..

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టుకు రూపకల్పన జరిగింది. మొదట్లో సత్యం కంప్యూటర్స్‌కు అనుబంధ సంస్థగా ఉన్న మేటాస్ ఇన్‌ఫ్రా కంపెనీ మెట్రో రైలు ప్రాజెక్టును చేపట్టేందుకు 2008లోనే ప్రతిపాదనలు సిద్ధం చేసింది. అయితే, సత్యం కంప్యూటర్స్ సంక్షోభంతో ఆ ప్రతిపాదన అర్ధాంతరంగా ఆగిపోయింది. అనంతరం ఎల్అండ్‌టీ సంస్థతో 2010 సెప్టెంబర్ 4న అప్పటి ప్రభుత్వం పీపీపీ విధానంలో మెట్రో రైలు ప్రాజెక్టును చేపట్టేందుకు కన్సెషన్ అగ్రిమెంట్‌ను కుదుర్చుకుంది. దీంతో ఇది దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే అతి పెద్ద పీపీపీ ప్రాజెక్టుగా రికార్డుల్లోకి ఎక్కింది.

2017లో మెట్రో సేవలు ప్రారంభం..

హైదరాబాద్ మెట్రోరైలు మొదటి దశ సేవలను 2017 నవంబర్ 29న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. నాటినుంచి దశలవారీగా మూడు కారిడార్లలో మొత్తం 69 కి.మీ. మేరకు

మిగతా 8వ పేజీలో..



చిరుజల్లులతో తడిసి ఆహ్లాదకరంగా కనిపిస్తున్న ట్యాంక్‌బండ్

నగరంలో శీతలగాలులు

● పలు ప్రాంతాల్లో మోస్తరు వర్షం

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): పశ్చిమబెంగాల్ తీరం సమీపంలో కేంద్రీకృతమై ఉన్న అల్పపీడనం బలహీనపడి ఉపరితల ఆవర్తనంగా కొనసాగుతుండడంతో నగరంలో గురువారం వాతావరణం పూర్తిగా మారిపోయింది. గురువారం ఉదయం నుంచే చల్లదనంతోపాటు శీతలగాలులు వీయడంతో పిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అత్యవసర పనులకు తప్ప.. ఇంటి నుంచి బయటకు వచ్చేందుకు చాలామంది వెనకంజ వేశారు. కాగా, సాయంత్రం 5 గంటల సమయంలో పలు ప్రాంతాల్లో చిరుజల్లులు, మోస్తరు వర్షం కురిసింది. చల్లదనం, శీతలగాలుల కారణంగా ప్రధాన మార్గాల్లో రద్దీ తక్కువగానే కనిపించింది. రాగల రెండు, మూడు రోజులపాటు నగరంలో చల్లదనంతోపాటు మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు.

నేడు ఆరు ఎస్టీపీలు ప్రారంభం

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): మూసీనది పునరుజ్జీవం చేయడం, నగరంలో వంద శాతం మురుగు నీరు శుద్ధి చేయడం లక్ష్యంగా నిర్మించనున్న 39ఎస్టీపీలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేయనున్నారు. అంబర్‌పేట ఎస్టీపీతో పాటు మరో ఐదు ఎస్టీపీలను సీఎం ప్రారంభించనున్నారు. మూసీనదిలో మురుగు చేరకుండా, చెరువులు, కుంటలు కలుషితమవ్వకుండా అమృత్ -2.0 కింద 39 ఎస్టీపీలు (972 ఎంఎల్‌డీల) మంజూరయ్యాయి. వీటిని 2026 వరకు పూర్తి చేయాలని లక్ష్యాన్ని విధించుకున్నారు. ఇప్పటికే మూసీనది వెంట అంబర్‌పేట, అత్తాపూర్, నాగోల్ తదితర ప్రాంతాల్లో ఎస్టీపీలు ఉండగా, నార్సింగ్, సంగం బాపూఘాట్, హైదర్షాకోట్, నల్లచెరువు, పీర్జాదిగూడ, కొర్రేములలో సరికొత్తగా ఎస్టీపీల నిర్మాణానికి చర్యలు చేపట్టారు.



అంబర్‌పేట ఎస్టీపీ

ఎస్ఆర్ నగర్‌లో ప్రైవేట్ బస్సు దగ్ధం



హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఎస్ఆర్ నగర్ మెట్రోస్టేషన్ వద్ద ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు దగ్ధమైంది. కూకట్‌పల్లి నుంచి రాజమండ్రికి 20 మందితో రాత్రి 11.30 గంటలకు బస్సు బయలు దేరింది. ఎస్ఆర్‌నగర్ మెట్రోస్టేషన్ దగ్గరకు వచ్చేసరికి బస్సులోని ఏసీ ఆగిపోయి పొగ వ్యాపించింది. దీంతో ప్రయాణికులు కిందకు దిగారు. బస్సు ముందు టైరు నుంచి మంటలు మొదలయ్యాయి. స్థానికంగా విధులు నిర్వర్తిస్తున్న పోలీసులు గమనించి, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది వచ్చేలోపు మెట్రోస్టేషన్ కింద ఉన్న నీటి మోటర్‌ను ఆన్ చేయించి మంటలను ఆర్పివేశారు. ఈ ఘటనలో ఎవరికీ ప్రాణనష్టం జరగలేదని పోలీసులు తెలిపారు.

మూసీ వెంట ట్రంకులైన్లు

● రూ.4,700కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు25 (ఆంధ్రజ్యోతి): మూసీనదిలో చుక్క మురుగునీరు కూడా చేరకుండా ట్రంక్‌లైన్లను నిర్మించేందుకు వాటర్‌బోర్డు ప్రతిపాదనలు సిద్ధం చేసింది. మురుగు పూర్తిగా ట్రంక్‌లైన్లలో చేరేలా చర్యలు చేపడుతూ, వీటిని ఎస్టీపీలకు మళ్లించేలా చర్యలు తీసుకోనుంది. దీంతో మూసీనదిలో మురుగునీరు చుక్క కూడా కలవదని, స్వచ్ఛమైన గోదావరి జలాలను మూసీనదిలో ప్రవహింపజేయవచ్చని అధికారులు భావిస్తున్నారు. అందులో భాగంగా పశ్చిమాన ఔటర్ రింగ్‌రోడ్డు (నార్సింగి) నుంచి తూర్పున ఔటర్ రింగ్‌రోడ్డు (గౌరెల్లి)వరకు మూసీనది వెంట ట్రంక్‌లైన్ల నిర్మాణానికి రూ.4,700కోట్ల అంచనా వ్యయంతో చేసిన ప్రతిపాదనలను వాటర్‌బోర్డు ఇటీవల ప్రభుత్వానికి అందజేసింది. ఈ ప్రతిపాదనలకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోద ముద్ర వేయగానే టెండర్ ప్రక్రియను చేపట్టనున్నారు.

నిన్నటి వరకు ఉద్యోగులు..

నేటి నుంచి అధికారులు

గ్రూప్-1కు ఎంపికైన ముగ్గురు జేఎన్‌టీయూ ఉద్యోగులు

డీఎస్పీ పోస్టుకు మెటలర్జికల్ ఇంజనీరింగ్ విభాగం పూర్వ విద్యార్థి



గోపిశెట్టి సుస్మిత



యరవా కావ్యారెడ్డి

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూలో నిన్నటి వరకు సాధారణ ఉద్యోగులుగా ఉన్న ముగ్గురు యువతులు, నేటి నుంచి గ్రూప్-1 అధికారులుగా పరిపాలనలో తమ సత్తా చాటబోతున్నారు. ఇంతకు మునుపు గ్రూప్-4 పరీక్షలో ఎంపికై గత డిసెంబరు నుంచి జేఎన్‌టీయూలోని వివిధ విభాగాల్లో వారంతా జూనియర్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్నారు. క్యాంపస్ ఇంజనీరింగ్ కాలేజీ పరీక్షల విభాగంలో పనిచేస్తున్న గోపిశెట్టి సుస్మిత.. రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి(ఎంపీడీవో) పోస్టుకు ఎంపిక కాగా, అకౌంట్స్ విభాగంలో పనిచేస్తున్న యరవా కావ్యారెడ్డి రాష్ట్ర ఆడిట్ విభాగంలో అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ (ఏఏఓ) పోస్టును దక్కించుకున్నారు. అలాగే, అకడమిక్ అండ్ ప్లానింగ్ విభాగంలో పనిచేస్తున్న పద్మప్రియకు కమర్షియల్ ట్యాక్స్ విభాగంలో అధికారి పోస్టు లభించింది. మరోవైపు జేఎన్‌టీయూ మెటలర్జికల్ ఇంజనీరింగ్ (2018-22) పూర్వ విద్యార్థి పత్తిపాటి సందీప్‌కుమార్ డీఎస్పీ పోస్టుకు ఎంపిక కావడం విశేషం. జేఎన్‌టీయూలోని వివిధ విభాగాల్లో గ్రూప్4 ఉద్యోగి స్థాయి నుంచి రాష్ట్రంలోని పరిపాలనా కార్యాలయాలకు గ్రూప్ 1 ఆఫీసర్లుగా వెళుతున్న ముగ్గురు యువతులకు యూనివర్సిటీ

మిగతా 8వ పేజీలో..

కోచింగ్ లేకుండా కష్టపడి చదివి.. 6



కొత్త కనెక్షన్ల దరఖాస్తులను

పరిష్కరించండి


అధికారులకు డిస్కం సీఎండీ ఆదేశం 6



ఐక్యతకు చిహ్నంగా

మహా చింతచెట్టు

ఫోరం ఫర్ బెటర్ హైదరాబాద్ అధ్యక్షుడు వేదకుమార్ 6



పెరుగుతున్న డిజిటల్ అరెస్టు మోసాలు

- వారంలో రూ. 2.46 కోట్లు కొల్లగొట్టిన క్రిమినల్స్
- ఇప్పటికే ఒకరు గుండెపోటుతో మృతి
- మానసికంగా కుంగిపోతున్న వయోధికులు

హైదరాబాద్‌సిటీ, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): సైబర్ నేరగాళ్ల అరాచకాలు రోజురోజుకూ పరాకాష్ఠకు చేరుతున్నాయి. ప్రజల అమాయకత్వాన్ని, భయాన్ని అత్యాశను ఆసరాగా చేసుకుంటున్న క్రిమినల్స్.. కొత్తకొత్త ఎత్తుగడలతో రూ. కోట్లు కొల్లగొడుతున్నారు. ముఖ్యంగా వృద్ధులను టార్గెట్ చేస్తూ డిజిటల్ అరెస్టు పేరుతో వారిని భయభ్రాంతులకు గురిచేసి ఖాతాలను ఖాళీ చేస్తున్నారు. జీవితాంతం కష్టపడి సంపాదించుకున్న డబ్బును గద్దల్లా తన్నుకుపోయి, రోడ్డున పడేస్తున్నారు. వారం రోజుల్లో నలుగురిని మోసం చేసిన క్రిమినల్స్.. రూ.2.46కోట్లు కొల్లగొట్టారు. జీవితాంతం కష్టపడి పోగుచేసుకున్న డబ్బు నిమిషాల్లో కాజేస్తుండడంతో వారు మానసికంగా కుమిలిపోతున్నారు. ఇప్పటికే ఓ రిటైర్డ్ మహిళా డాక్టర్ గుండెపోటుతో మృతి చెందగా.. మరికొంత మంది మానసికంగా కుంగిపోతున్నట్లు సైబర్ క్రైమ్ డీసీపీ ధార కవిత తెలిపారు.

83 ఏళ్ల వృద్ధుడి నుంచి 80.64 లక్షలు..

హబ్సిగూడకు చెందిన 83 ఏళ్ల రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగిని మోసం చేసిన సైబర్ క్రిమినల్స్.. డిజిటల్ అరెస్టు పేరుతో

మిగతా 6వ పేజీలో..

ఫిర్యాదు చేయాల్సిన నంబర్లు
డయల్-100
సైబర్ క్రైమ్ టోల్‌ఫ్రీ నంబర్ 1930

డిజిటల్ అరెస్ట్ పేరుతో రూ. 1.38 కోట్లు

సికింద్రాబాద్‌కు చెందిన 65 ఏళ్ల వృద్ధుడిని డిజిటల్ అరెస్టు పేరుతో భయపెట్టి, బెదిరించిన సైబర్ క్రిమినల్స్ ఆయన వద్ద నుంచి ఇటీవల రూ.కోటీ 38లక్షల 43వేల 952 కొల్లగొట్టారు. కష్టపడి సంపాదించుకున్న డబ్బును క్షణాల్లో కోల్పోవడంతో బాధితుడు దిక్కుతోచని స్థితిలో సిటీ సైబర్‌క్రైమ్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తులో ఉంది.

డిజిటల్ అరెస్టు అనేది ఒక అబద్ధం



డిజిటల్ అరెస్టు అనేది ఒక అబద్ధం. పోలీసులు ఎప్పుడూ అలాంటి అరెస్టులు చేయరని గుర్తించాలి. ఎవరైనా అలా బెదిరించినా, డబ్బులు బదిలీ చేయాలని అడిగినా వెంటనే కాల్ కట్ చేయండి. మళ్లీ ఫోన్ చేస్తే లోకల్ పోలీసులకు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించండి. సైబర్ క్రైమ్ టోల్‌ఫ్రీ నంబర్ 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయండి. లేదా డయల్-100కు ఫోన్ చేసి చెప్పండి.

- సీపీ ఆనంద్, పోలీస్ కమిషనర్, హైదరాబాద్



జీవితకాల ర్యాంకింగ్స్‌లో ఎంపికైన ఎల్వీపీఈఐ వైద్యులు

స్టాన్‌ఫోర్డ్ పరిశోధకుల జాబితాలో ఇద్దరు హైదరాబాద్ నేత్ర వైద్యులు

● జీవిత కాలం ర్యాంకింగ్‌లో ఏడుగురు ఎల్వీ ప్రసాద్ వైద్యులు



డాక్టర్ సంతోష్ జి.హోనవార్

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్రతిష్ఠాత్మక స్టాన్‌ఫోర్డ్ విశ్వ విద్యాలయం, ఎల్సెవియర్ నిపుణులు సంయుక్తంగా ఏటా నిర్వహించే ప్రతిభావంతులైన శాస్త్రవేత్తల జాబితాలో హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు నేత్ర వైద్యులు అగ్రస్థానాల్లో నిలిచారు. 2025 సంవత్సరానికి గాను.. హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ సంతోష్ జి.హొనావర్, ఎల్వీ ప్రసాద్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ గుళ్ళపల్లి ఎన్ రావు అప్తల్మాలజీ పరిశోధకుల జాబితాలో మొదటి రెండు స్థానాల్లో ఉన్నారు. నగరంలోని సెంటర్ ఫర్ సైట్ ఐ హాస్పిటల్‌లో ఆప్తాల్మిక్ ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ సంతోష్ జి.హోనవార్ భారత్ నుంచి అగ్రశ్రేణి నేత్ర వైద్యుడిగా వరుసగా ఐదోసారి తన స్థానాన్ని నిలబెట్టుకున్నారు. ఏడుగురు ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యులు జీవిత కాల ర్యాంకింగ్‌లో చోటు దక్కించుకోగా.. మరో 15మంది వార్షిక ర్యాంకింగ్స్‌లో చోటు దక్కించుకున్నట్లు ఆస్పత్రి యాజమాన్యం పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన రెండు శాతం పరిశోధకుల జాబితాలో 61 మంది భారతీయ నేత్ర వైద్య శాస్త్రవేత్తలు వార్షిక ర్యాంకింగ్స్‌లో స్థానం సంపాదించుకున్నారు.

30న అంబేడ్కర్ వర్సిటీ 26వ స్నాతకోత్సవం

● గోరటి వెంకన్న, ప్రేమ్ రావత్‌లకు గౌరవ డాక్టరేట్లు

● ఉపకులపతి ఆచార్య ఘంటా చక్రపాణి



స్నాతకోత్సవం వివరాలు వెల్లడిస్తున్న వీసీ ఘంటా చక్రపాణి

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం 26వ స్నాతకోత్సవాన్ని ఈనెల 30న నిర్వహించనున్నట్లు ఉపకులపతి ఆచార్య ఘంటా చక్రపాణి తెలిపారు. యూనివర్సిటీ ప్రాంగణంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో రిజిస్ట్రార్ డా. ఎల్.విజయకృష్ణా రెడ్డి, పరీక్షల నియంత్రణ అధికారి ప్రొ. బోజు శ్రీనివాస్‌తో కలిసి వీసీ వివరాలు వెల్లడించారు. స్నాతకోత్సవానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో పాటు ఇందిరా గాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ(ఇగ్నో) న్యూఢిల్లీ ఉపకులపతి ప్రొఫెసర్ ఉమా కాంజీలాల్ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. ఈ స్నాతకోత్సవంలో తెలుగు సాహిత్యం వ్యాప్తికి చేసిన సేవలకు గాను ప్రఖ్యాత కవి, గేయ రచయిత గోరటి వెంకన్నకు గౌరవ డాక్టరేట్, ప్రముఖ రచయిత, ప్రఖ్యాత విద్యావేత్త ప్రేమ్ రావత్‌కు డాక్టర్ ఆఫ్ లెటర్స్(హానరిస్ కాసా గౌరవ డాక్టరేట్)తో సత్కరించబోతునున్నట్లు ఆయన తెలిపారు. ఎంఫిల్, పీహెచ్‌డీ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన వారికి బంగారు పతకాలు, బుక్‌ప్రైజ్‌లను అందిస్తామని తెలిపారు. అండర్ గ్రాడ్యుయేట్ విభాగంలో 35 బంగారు పతకాలు, పోస్ట్ గ్రాడ్యుయేట్ విభాగంలో 51 మొత్తం 86 బంగారు పతకాలు అందిస్తామని పేర్కొన్నారు. వివిధ జైళ్ల నుంచి చదువుకుంటున్న 203 మంది ఖైదీలకు డిగ్రీ పట్టాలు అందజేస్తామని, వీరిలో ఇద్దరికి బంగారు పతకాలు, బుక్ ప్రైజులు అందజేస్తామని ఆయన తెలిపారు.

'ఆకాష్' మన శాస్త్రవిజ్ఞాన సామర్థ్యానికి ప్రతీక



సమావేశంలో మాట్లాడుతున్న శాస్త్రవేత్త ప్రహ్లాద రామారావు

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఆకాష్ అనేది కేవలం ఓ మిస్సైల్ మాత్రమే కాదు, ఇది భారతీయ శాస్త్ర విజ్ఞాన సామర్థ్యం, పరిశ్రమ భాగస్వామ్యం, జాతీయ సంకల్పానికి ప్రతీక అని పద్మశ్రీ అవార్డు గ్రహీత, ఆకాష్ మిస్సైల్ రూపకర్త, డాక్టర్ ప్రహ్లాద రామారావు అన్నారు. హైదరాబాద్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (హెచ్‌ఎంఏ) రెడ్‌హిల్స్‌లోని కేఎల్ఎన్ ప్రసాద్ ఆడిటోరియంలో గురువారం నిర్వహించిన ఓ కార్యక్రమంలో 'వికసిత్ భారత్‌కు రెండు మూల స్తంభాలు- బలమైన రక్షణ, ఆత్మనిర్భరత' అనే అంశంపై ఆయన ప్రత్యేకంగా ఉపన్యసించారు. ఆకాష్ రూపకల్పనలో 95శాతం దేశీయంగా తయారైన సిస్టమ్స్‌నే వాడుకున్నామని, దీంతో దేశానికి భారీగా ఆర్థిక లబ్ధి కలిగించడంతో పాటుగా ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడ్డాయన్నారు. ఆకాష్ టీమ్ పరిశోధన, అభివృద్ధి ప్రయత్నాల కారణంగానే ఆర్ అండ్ డీ పై మనం పెట్టిన పెట్టుబడులకు దాదాపు 60 రెట్ల రాబడిని చూస్తున్నామన్నారు. అంతేకాకుండా దాదాపు 60వేల కోట్ల విదేశీమారక ద్రవ్యంను కూడా ఆదా చేసుకోగలిగామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (హెచ్‌ఎంఏ) అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు శరత్ చంద్ర మారోజు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులే టార్గెట్..

(5వ పేజీ తరువాయి)

భయపెట్టి రూ. 80.64లక్షలు కొల్లగొట్టారు. ట్రాయ్ ఉద్యోగిగా పరిచయం చేసుకున్న గుర్తుతెలియని వ్యక్తి.. మీపై మానవ అక్రమ రవాణా కేసులు నమోదయ్యాయని బెదిరించాడు. ఆ తర్వాత వీడియోకాల్ చేసిన వ్యక్తులు సీబీఐ అధికారుల్లా పోలీస్ డ్రస్సుల్లో కనిపించి, సుప్రీం కోర్టు నుంచి అరెస్టు వారెంట్ ఇష్యూ అయిందని చూపించి డిజిటల్ అరెస్టు చేస్తున్నట్లు ప్రకటించారు. మీ ఖాతాలోని డబ్బంతా ఆర్‌బీఐకి పంపాలని క్లియరెన్స్ వచ్చేంత వరకు ఎవరికీ విషయం చెప్పొద్దని బెదిరించారు. అలా భయపెట్టి రూ. 80.64లక్షలు కొల్లగొట్టారు. జీవితాంతం కష్టపడి సంపాదించుకున్న డబ్బును సైబర్ క్రిమినల్స్ దోచుకోవడంతో ఆయన తీవ్ర మానసిక వేదనకు గురైనట్లు పోలీసులు తెలిపారు.

గుండెపోటుతో మృతి చెందిన విశ్రాంత డాక్టర్

ఇటీవల సైబర్ క్రిమినల్స్ చేతికి చిక్కి డిజిటల్ అరెస్టుకు గురైన 75ఏళ్ల విశ్రాంత మహిళా డాక్టర్ మానసిక వేదనతో గుండెపోటుతో మృతిచెందారు. తాను రూ.6.60లక్షలు పోగొట్టుకున్న విషయం కుటుంబ సభ్యులకు చెప్పుకోలేక లోలోపల కుమిలిపోయి హార్ట్‌ఎటాక్ వచ్చి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు ఆలస్యంగా గుర్తించి సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆమె మృతి చెందిన తర్వాత కూడా సైబర్ క్రిమినల్స్ నుంచి వేధింపుల మెసేజ్ రావడం గమనార్హం.

చెప్పినట్లు వినకపోతే చంపేస్తా..!

(5వ పేజీ తరువాయి)

మాదాపూర్‌లోని ఓ హాస్టల్‌కు రమ్మని భగవాన్‌రెడ్డి ఆహ్వానించాడు. అక్కడికి వెళ్లిన వైద్యుడిపై భగవాన్‌రెడ్డి అనుచితంగా ప్రవర్తించాడు. అందుకు వైద్యుడు అంగీకరించలేదు. దాంతో వైద్యుడిపై అతను దాడి చేశాడు. నీ విషయం కుటుంబ సభ్యులకు, ఆస్పత్రిలో చెబుతానంటూ హెచ్చరించాడు. అంతేకాకుండా తాను చెప్పినట్టు వినకపోతే చంపేస్తానంటూ బెదిరించాడు. దాంతో భయపడిన వైద్యుడు పేటీఎం ద్వారా రూ.5వేలు పంపించాడు. అంతటితో సంతృప్తి చెందని అతను వైద్యుడి ఫోన్ లాక్కుని ఆస్పత్రి వరకు అతన్ని వెంబడించాడు. అతని ఫ్లాట్‌కు వెళ్లి వైద్యుడి వాలెట్లో ఉన్న రూ.3 వేలు తీసుకున్నాడు. మరిన్ని డబ్బులు ఇవ్వాలని వేధిస్తూ ఇబ్బందులకు గురిచేశాడు. బాధితుడు ఈ నెల 22న ఉమెన్ సేఫ్టీ వింగ్‌కు ఫిర్యాదు చేయగా.. వారు మాదాపూర్ పోలీసులకు కేసును బదిలీ చేశారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

ఓజీ.. క్రేజ్

● ఫ్యాన్స్ హంగామా

ఖైరతాబాద్, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): ప్రముఖ సినీనటుడు పవన్‌కళ్యాణ్ ఓజీ సినిమా విడుదల నేపథ్యంలో ఆయన అభిమానులు సందడి చేస్తున్నారు. థియేటర్లలో హంగామా చేశారు. కొందరు తమ టీషర్టులను చింపుకొని పవర్‌స్టార్ తమ హృదయంలో ఉన్నాడనే సంకేతాలివ్వడంతో మరికొందరు దాన్నే అనుసరిస్తూ కనిపించారు. దీంతో ఐమాక్స్ మల్టీప్లెక్స్ యాజమాన్యం సినిమా చూసేవారు టీషర్టు వేసుకుని వస్తే మరొక టీషర్టు అదనంగా తెచ్చుకోవాలని చమత్కరిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టడంతో అది కాస్తా వైరల్‌గా మారింది.

గ్రూప్స్ సిలబస్‌పై స్పష్టత ఇవ్వండి



గ్రూప్స్ సిలబస్ కమిటీ చైర్మన్‌కు వినతి పత్రం అందజేస్తున్న మానవతారాయ్

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): టీజీపీఎస్సీ గ్రూప్స్ పోటీ పరీక్షల సిలబస్‌లో మార్పు చేర్పులపై నిరుద్యోగులకు స్పష్టతనివ్వాలని తెలంగాణ విద్యార్థి నిరుద్యోగ జేఏసీ చైర్మన్ కోటూరి మానవతారాయ్ కోరారు. ఈ మేరకు గురువారం తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్, సిలబస్ కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకృష్ణా రెడ్డిని మానవతారాయ్ తదితరులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఆయనతో పాటు ఓయూ నేతలు భీమ్‌రావునాయక్, బండి నరేష్, హేమంత్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

మిరాజ్ సినిమాస్, ఆనంద్ మాల్ ప్రారంభం



మిరాజ్ సినిమాస్‌ను ప్రారంభిస్తున్న ఆర్.నారాయణమూర్తి తదితరులు

నార్సింగ్, సెప్టెంబర్ 25 (ఆంధ్రజ్యోతి): నార్సింగ్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మీరాజ్ సినిమాస్, ఆనంద్ మాల్‌ను ప్రముఖ సినీ నటుడు, డైరెక్టర్ ఆర్.నారాయణమూర్తి, నిర్మాత దిల్ రాజ్, మైహోం గ్రూప్ చైర్మన్ జె.రామేశ్వరరావుతో కలిసి గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టర్ ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

కింగ్‌కోఠి ఆస్పత్రిలో బాల భీముడు జననం



5కిలోల బరువు జన్మించిన బాలుడు

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): కింగ్ కోఠి ప్రభుత్వ ఆస్పత్రిలో బాల భీముడు జన్మించాడు. పురిటి నొప్పులతో అడ్మిట్ అయిన గర్భిణికి ఆస్పత్రి వైద్యులు బుధవారం అర్ధరాత్రి 2.18 గంటలకు సాధారణ ప్రసవం చేశారు. మారేడ్‌పల్లిలోని ఆర్యా నగర్ నివాసి నూరియన్ సిద్దిఖ్యా(23) గర్భం దాల్చడంతో ఆమె ఆస్పత్రిలో మాత శిశుసంరక్షణ కేంద్రం (ఎంసీహెచ్)లోని గైనాకాలజీ డాక్టర్ జ్యోతిర్మయి పరిశీలనలో వైద్యం చేయించుకున్నారు. ఆమెకు నొప్పులు రావడంతో ఆస్పత్రిలో అడ్మిట్ చేసుకుని వైద్య సేవలు అందించగా సాధారణ ప్రసవం కావడంతో పాటు 5కిలోల బరువు గల మగశిశువు జన్మించినట్లు ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సంతోష్‌బాబు, ఆర్ఎంఓ డాక్టర్ సాధన తెలిపారు. 39 వారాలకు ఆమె ప్రసవించారని తెలిపారు. కింగ్ కోఠి ఆస్పత్రిలో 5 కిలోల శిశువు జన్మించడం ఇదే మొదటి సారని డాక్టర్ సంతోష్ బాబు చెప్పారు. తల్లి, శిశువు ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

కదలిక ఏది..?

(5వ పేజీ తరువాయి)

కూకట్‌పల్లిలోని ఫాక్స్ సాగర్ నాలాపై బ్రిడ్జి మినహా ఇతర ప్రాజెక్టుల పనులు ఇప్పటికీ మొదలు కాలేదు. కేబీఆర్ పార్కు చుట్టూ జంక్షన్లలో వంతెనలు, అండర్‌పాస్ పనులకు ఏజెన్సీ ఎంపికై రెండు నెలలు దాటింది. ఏకో సెన్సిటివ్ జోన్ దెబ్బతింటుందన్న కేసు కోర్టు విచారణలో ఉండగా.. మరికొందరు అశాస్త్రీయంగా రహదారి విస్తరణ చేపడుతున్నారని న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. వాస్తవంగా ఇలాంటి పరిస్థితుల్లో ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు.. ఆస్తుల యజమానుల వద్దకు వెళ్లి ఒప్పించే ప్రయత్నం చేయాలి. కానీ, ప్రస్తుతం ఆ పరిస్థితి కనిపించడం లేదు. భూసేకరణ మా పరిధిలోని అంశం కాదని ఇంజనీరింగ్ అధికారులు.. 'యజమానులు ఒప్పుకుంటే సేకరిస్తాం.. లేదంటే చట్ట ప్రకారం ముందుకెళ్తామని' పట్టణ ప్రణాళికా విభాగం వ్యవహరిస్తోంది. దీంతో కీలక ప్రాజెక్టుల్లో పురోగతి లేకుండా పోయింది. ఖాజాగూడ, ఐఐటీ జంక్షన్, అంజయ్య నగర్, సైబరాబాద్ కమిషనర్ ఆఫీస్ నుంచి గచ్చిబౌలి జంక్షన్ రహదారి విస్తరణదీ అదే దుస్థితి. ఉన్నతస్థాయిలో అండదండలున్నాయని చెప్పుకునే కొందరు అధికారులు.. ప్రాజెక్టులు చేపట్టినా, లేకున్నా అడిగేవారు ఎవరు అన్న ధీమాలో ఉండడమే ఇందుకు ప్రధాన కారణమన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ఏజెన్సీలు ఎంపిక చేసినా పనులు ప్రారంభం కాని ప్రాజెక్టులు

- కేబీఆర్ పార్కు చుట్టూ జంక్షన్లలో వంతెనలు అండర్‌పాస్‌లు- రూ.1090 కోట్లు
- ఖాజాగూడ, ఐఐటీ జంక్షన్, అంజయ్యనగర్, గచ్చిబౌలి రోడ్డు విస్తరణ- రూ.749 కోట్లు
- అమీన్‌పూర్ రోడ్డు విస్తరణ - రూ.49 కోట్లు
- ఎస్ఎఫ్‌సీఎల్, టీపీ- జంక్షన్ - రూ.368 కోట్లు

పారా మెడికల్ విద్యార్థి ఆత్మహత్య



అనిల్‌కుమార్ మృతదేహం

హయత్‌నగర్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఓ విద్యార్థి హాస్టల్‌లో ఫ్యానుకు ఉరేసుకుని మృతిచెందాడు. ఈ ఘటన హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట్ మండలం, చిల్లపల్లి గ్రామానికి చెందిన రాయిని అనిల్‌కుమార్ (21) సామనగర్ రోడ్డు నంబర్ 10లో ఉన్న బీసీ వెల్ఫేర్ హాస్టల్‌లో ఉంటూ హయత్‌నగర్‌లోని డీఎంఐటీ విజయ రీసెర్చ్ ఆఫ్ పారా మెడికల్ లేబరేటర్‌లో ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. బుధవారం సాయంత్రం హాస్టల్‌లో ఎవరూ లేని సమయంలో అనిల్‌కుమార్ ఫ్యానుకు వైరుతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. హయత్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వ్యాపారంలో నష్టాలతో మరొకరు..



సతీష్ కుమార్(ఫైల్)

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): వ్యాపారంలో నష్టాలు రావడంతో ఓ వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన చర్లపల్లి రైల్వేస్టేషన్ సమీపంలో చోటు చేసుకుంది. సికింద్రాబాద్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వర్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. రాంనగర్ గుండు ప్రాంతానికి చెందిన సారారపు సతీష్ కుమార్(46) చేపల వ్యాపారి. తాను చేసే వ్యాపారంలో తీవ్రంగా నష్టాలు రావడంతో నిరాశకు గురయ్యాడు. ఈనెల 24న సాయంత్రం మహబూబాబాద్ నుంచి ఇంటర్‌సిటీ రైలులో చర్లపల్లి రైల్వేస్టేషన్‌లో దిగాడు. పట్టాల వెంట కొదిదూరం వెళ్లి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు విషయం తెలుసుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రి మార్చురికి తరలించారు.

వాడవాడలా బతుకమ్మ సంబురం



రాజేంద్రనగర్ వ్యవసాయ శాఖ కార్యాలయంలో గురువారం జరిగిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న వ్యవసాయ శాఖ అధికారులు నిర్మల, పద్మ, స్పందన, శిరీష, సునీత, సత్యరాణి, మహేశ్వరీ, మాధవి, శివానంద, ఎస్ యాదయ్య ముదిరాజ్

- రాజేంద్రనగర్, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి)



జల్‌పల్లి మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో గురువారం జరిగిన బతుకమ్మ సంబరాలను జల్‌పల్లి మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి జి.వెంకట్ నారాయణ, ప్రారంభించారు. జల్‌పల్లి మున్సిపాలిటీ కమిషనర్ బి.వెంకట్‌రామ్, మున్సిపాలిటీ మహిళ ఉద్యోగులు, మహిళా సంఘాల నాయకులు బతుకమ్మ ఆడారు.

- పహాడిషరీఫ్ సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి)



తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో జరుగుతున్న బతుకమ్మ వేడుకలు ఐదో రోజు ఉత్సాహంగా జరిగాయి. తెలంగాణ మున్నూరుకాపు మహిళలు, క్లిక్ సంస్థ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంప్రదాయ వేషధారణలో బతుకమ్మ ఆడారు. ఈకార్యక్రమానికి సాంస్కృతిక శాఖ సంచాలకుడు ఏనుగు నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు అభినందనలు తెలిపారు.

- రవీంద్రభారతి, (ఆంధ్రజ్యోతి)



పేట్ల బురుజు ఆస్పత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ జయ ఆధ్వర్యంలో బతుకమ్మ ఆడుతున్న మహిళా ఉద్యోగులు ఆర్ఎంఓ అమృత లక్ష్మి, ఆఫీస్ సూపరింటెండెంట్ జయ ప్రకాష్, వేణు గోపాల్, తదితరులు

- చార్మినార్, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి)

బతుకమ్మ కొలను ఏర్పాటు



సొంత నిధులతో బతుకమ్మ కొలను నిర్మించిన భక్తురాలు గద్దె పద్మ

రాజేంద్రనగర్, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): మైలార్‌దేవ పల్లి డివిజన్ మార్కండేయనగర్ బస్తీలో బతుకమ్మలను నిమజ్జనం చేయడానికి భక్తులు ఇబ్బంది పడుతుండడంతో మహిళా భక్తురాలు గద్దె పద్మ సొంత డబ్బుతో కొలను ఏర్పాటు చేశారు. గురువారం వీరాంజనేయ స్వామి ఆలయ అధ్యక్షుడు ఈ కొలన్ను ప్రారంభించారు. గద్దె పద్మను బస్తీ వాసులు అభినందించారు.



ఎల్‌బీ స్టేడియంలో తెలంగాణ క్రీడాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి సతీమణి వాకిటి లలితా శ్రీహరి, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్యకార్యదర్శి జేయేస్ రంజన్ సతీమణి డాక్టర్ రుచి జేయేష్ రంజన్, స్పోర్ట్స్ అథార్టి చైర్మన్ శివ శేనారెడ్డి సతీమణి హర్షశ్రీ శివశేనారెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఎండీ సోనీ బాలాదేవి

- బర్కత్‌పుర,(ఆంధ్రజ్యోతి)

దుర్గామాతకు పూజలు

దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా గురువారం రాజేంద్రనగర్, చాంద్రాయణగుట్ట, అఫ్జల్‌గజ్ డివిజన్లలోని ఆలయాలతో పాటు పలు మండపాల్లో దుర్గామాతకు పూజలు జరిగాయి. ఆయా మండపాల్లో జరిగిన పూజల్లో నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

- రాజేంద్రనగర్, చాంద్రాయణగుట్ట,అఫ్జల్‌గజ్, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి)



లక్ష్మీగూడ హౌసింగ్ బోర్డు కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాతను దర్శించుకున్న బీజేపీ రాష్ట్ర నాయకుడు అడికె రాజు, సందానంద నాగేశ్, రవిశంకర్, వీరేశం మురారి



మాంగళ్య ధారణ(పసుపు తాడు) రూపంలో కాత్యాయనీ దేవిగా భక్తులకు దర్శనమిస్తున్న జమ్మిచెట్టు దుర్గా మాత అమ్మవారు



ఎలుగంధ బస్తీలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో పూజలు చేసిన గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గడ్డం శ్రీనివాస్ యాదవ్‌ను శాలువాతో సన్మానిస్తున్న నిర్వాహకులు ప్రతాప్, చింటు, మహేశ్, శ్రీనివాస్



కుష్మాండదేవిగా వెండి చీరలో భక్తులకు దర్శనమిస్తున్న లాల్‌దర్వాజ సింహవాహినీ మహాంకాళీ అమ్మవారు



ద్రౌపది గార్డెన్‌లో నితిన్ సింగ్, గోపాల్ సింగ్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మాతా విశాల్ జాగరణ్ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ గోషామహల్ నియోజకవర్గ నాయకులు ఆల పురుషోత్తం రావు, కార్పొరేటర్ శశికళ, నాయకులు కృష్ణ

తెలంగాణ భాషా సౌందర్యం గొప్పది



పుస్తకావిష్కరణలో పాల్గొన్న ప్రముఖులు

అఫ్జల్‌గంజ్, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): తెలంగాణ భాషా, సాహిత్యాల సౌందర్యం అత్యంత గొప్పదని తెలంగాణ రాష్ట్ర ప్రజాళిక సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డి అన్నారు. తెలంగాణ భాషా సాంస్కృతిక మండలి అధ్వర్యంలో ఆచార్య గంట, జలంధర్ రెడ్డి సంపాదకత్వంలో వెలువడిన తెలంగాణ భాష సమగ్ర పరిశీలన ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వెయ్యి ఏళ్ల తెలంగాణ సాహిత్యంలో ఆనాటి పాల్కూరికి మొదలు ఈనాటి ఆధునిక కవుల వరకు ఎంతో మంది సాహితీ వేత్తలు భాషా సాహితాలను సుసంపన్నం చేస్తూ వచ్చారన్నారు. ఆచార్య గంటా జలంధర్ రెడ్డి చేస్తున్న సాహిత్ సేవ, గొప్పదన్నారు. కృతి స్వీకర్త, తెలంగాణ విధాన పరిషత్తు చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ, అనేక ఉద్యమాల ఫలితమే ఈనాటి తెలంగాణ అస్తిత్వమ్మై భాషా సాహిత్యాలను కాపాడుకుంటూ మరింత భవిష్యత్తులో భావి తరాలకు అందించాలన్నారు. ప్రముఖకవి, తెలంగాణ రాష్ట్ర కాళోజి పురస్కార గ్రహీత అమ్మంగి వేణుగోపాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తెలంగాణ సారస్వత పరిషత్తు కార్యదరి డా.జె.చెన్నయ్య, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచలకులు వెనుగు నరసింహరెడ్డి, పొరెడ్డి రంగయ్య, సంస్థ సభ్యులు కురాకుల భరత, అజయ్ యాదవ, బానోతు శివాజీ, ఏవీ కళాశాల ఎన్‌.సి.సి. విద్యార్థులు, ప్రముఖ సాహితీ వేత్తలు, భాషాభిమానులు పాల్గన్నారు.

ఏకలవ్య ఎరుకల కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న ఎరుకల ప్రదేశ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణ

బర్కత్‌పుర, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): అన్ని రంగాల్లో వెనుకబడిన ఎరుకల జాతీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఎరుకల ప్రదేశ్ ఎరుకల సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు కెంబసారం కృష్ణ డిమాండ్ చేశారు. ఏకలవ్య ఎరుకల కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి రూ. 500 కోట్ల నిధులను కేటాయించాలని ఆయన కోరారు. గురువారం బషీర్‌బాగ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎస్టీ రిజర్వేషన్‌లు పూర్తిస్థాయిలో అమలు కావడంలేదని, దీంతో అన్ని రంగాల్లో నష్టపోతున్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్‌లు అమలు అయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఎరుకల సంక్షేమ భవన నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం రెండు కోట్ల రూపాయలకు ప్రొసీడింగ్ అందించడం హర్షనీయమన్నారు. సమావేశంలో సంఘ్ రాష్ట్ర కోశాధికారి కూరాకుల విజయ్ కుమార్, దేవర యాదగిరి, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కూతాడి శివరాజ్, కట్టా విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రీయ విద్యాలయంలో స్వచ్ఛ భారత్



స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొన్న జవాన్లు, విద్యార్థులు

చార్మినార్, సెప్టంబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్రధాని నరేంద్రమోదీ చేపట్టిన స్వచ్ఛ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఆర్‌పీఎఫ్ సౌత్‌జోన్ ఎస్‌డీజీ ప్రధాన కార్యలయం అధికారి ఐజీపీ ఏ.శ్రీనివాస్ అన్నారు. గురువారం హైదరాబాద్ పాతబస్తీ చాంద్రాయణగుట్ట బార్కాస్ డివిజన్ సీఆర్‌పీఎఫ్ గ్రూప్ సెంటర్‌లోని ఎస్‌డీజీ ఆఫీస్ సిబ్బంది ఆధ్వరంలో కేంద్రీయ విద్యాలయ ఆవరణలో స్వచ్ఛభారత్ అభియాన్ నిర్వహించారు. ఆయన ముఖ్యథిగా పాల్గొని చీపురుతో చెత్తను తొలగించారు. స్వచ్ఛత మన సంస్కృతిలో భాగం, ప్రతిఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలిన ఆయన సూచించారు. కార్యక్రమంలో సౌత్‌జోన్ ఎస్‌డీజీ కార్యలయం డీఐజీ పవన్‌కుమార్ బానస్, కమాండెంట్ సుందరం, కమాండెంట్ సోమ్‌నాథ్ మహారాణా, డిప్యూటీ కమాండెంట్ మానికణ్, సహాయ కమాండెంట్ గణేష్‌కుమార్, కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపల్ జీపీడీ క్రీస్టి, సీఆర్‌పీఎఫ్ జవాన్లు విద్యార్థులు పాల్గొన్నారు.

చిన్నారికి పెద్ద కష్టం

- **కంటి సమస్యతో బాధపడుతున్న చిన్నారి**
- **దాతల సాయం కోసం అర్థిస్తున్న తల్లిదండ్రులు**



చికిత్స పొందుతున్న చిన్నారి హర్షిని గౌడ్

రాజేంద్రనగర్/ చార్మినార్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఓ చిన్నారి ప్రాణాంతక వ్యాధితో బాధపడుతూ, దాతల సాయం కోసం ఎదురు చూస్తోంది. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పద్మశాలిపురాకు చెందిన రాసరి ప్రశాంత్ గౌడ్ కూతురు హర్షిని గౌడ్ కంటి సంబంధిత వ్యాధితో బటర్ ఫ్లై ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. తండ్రి ప్రశాంత్ గౌడ్ చిన్న కిరాణ దుకాణం నిర్వహిస్తున్నాడు. పాప చికిత్స కోసం ఇప్పటి వరకు రూ. 10 లక్షల ఖర్చు చేశాడు. మధ్య తరగతి కుటుంబం. చికిత్స కోసం మరో పది లక్షలు అవసరమని వైద్యులు చెప్పడంతో సహాయం కోసం ఎదురు చూస్తున్నాడు. దాతలు ముందుకొచ్చి సహాయం చేస్తే మూడు సంవత్సరాల చిన్నారికి ప్రమాదం తప్పుతోందని తండ్రి కోరుతున్నాడు. దయచేసి సమాచారాన్ని పది మందికి తెలిపి పాప ప్రాణాలు కాపాడడానికి దాతలు సహకరించాల్సిందిగా కోరుతున్నాడు. దాతలు ఎవరైనా చిన్నారి తండ్రి ప్రశాంత్ గౌడ్ ఫోన్ నెంబర్ 80742 28166ను సంప్రదించగలరు.

ఉద్యోగుల ఖాతాల్లోనే జీతాలు వేయాలి



మాట్లాడుతున్న ఎండీ రాజ్ మహ్మద్

బర్కత్‌పుర, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఏజెన్సీ వ్యవస్థను రద్దుచేసి ఉద్యోగుల ఖాతాల్లో నేరుగా జీతాలు వేయాలని తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ మైనార్టీస్ ఔట్‌సోర్సింగ్ నాన్‌టీచింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండీ రాజ్ మహ్మద్, ప్రధాన కార్యదర్శి రేష్మా ఫర్‌హీన్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్స్ డిప్యూటీ వార్డెన్స్‌కు 12నెలల వేతనం చెల్లించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో సీనియర్ అసిస్టెంట్స్ డిప్యూటీ వార్డెన్స్ మొదటి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తం గా 265 మంది సీనియర్ అసిస్టెంట్స్, డిప్యూటీ వార్డెన్స్ విధులు నిర్వహిస్తున్నార ని అన్నారు. కేవలం పాఠశాలలో పనిచేసిన 10 నెలలు మాత్రమే జీతాలు ఇస్తున్నారని, అలా కాకుండా 12 నెలల వేతనాలు చెల్లించాలని, ఏడాదికి ఒక ఇంక్రిమెంట్, ఉద్యోగ భద్రత కల్పించాలని, జీతాలు పెంచి, ప్రతి నెల 5వ తేదీలోపు జీతాలు చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించి న్యాయం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు మహ్మద్ యాకూబ్ పాషా, షేక్‌జానీపాషా, సుల్తాన్ షాహిన్, కార్యనిర్వాహక కార్యదర్శులు ఇంతియాజ్, రఫీయొద్దీన్ పాల్గొన్నారు.

బీజేపీ గోషామహల్ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడిగా క్రాంతి కిరణ్



బాధ్యతలు స్వీకరిస్తున్న క్రాంతి కిరణ్‌తో జాతీయ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు లాల్‌సింగ్ ఆర్య, కుమార్

అఫ్జల్‌గంజ్, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): బీజేపీ గోషామహల్ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడిగా క్రాంతి కిరణ్ బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు గురువారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఎస్సీ మోర్చా జాతీయ అధ్యక్షులు లాల్‌సింగ్ ఆర్య, కార్యదర్శి ఎస్.కుమార్, సెక్రటరీ కొప్పు భాష, భరత్ ప్రసాద్‌తో కలిసి క్రాంతి కిరణ్ బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో, నాయకులు, వి.అశోక్, కె.శంకర్, ఎం. చంద్రశేఖర్, ఎస్.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'కాలనీలో వారాంతపు సంత వద్దు'

రాజేంద్రనగర్, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): రాజేంద్రనగర్ సర్కిల్ గోల్డెన్ హైట్స్ కాలనీలో వారాంతపు కూరగాయల సంత ఏర్పాటు చేయవద్దని ఆ కాలనీ సంక్షేమ సంఘం నాయకులు మహ్మద్ అమీనుద్దీన్, మహ్మద్ అబ్దుల్ వకీల్, ఖలీల్ అష్ఫక్, జుల్ఫీ కోరారు. ఇదే విషయాన్ని రాజేంద్రనగర్ పోలీసులతో పాటు జీహెచ్‌ఎంసీ అధికారులకు వినతిపత్రాలు అందజేశామన్నారు. కూరగాయల సంత వల్ల వ్యర్థాలు అక్కడే వదిలి వెళ్లడంతో దుర్వాసనకు దోమలు వృద్ధి చెంది అనారోగ్య సమస్యలు ఏర్పడుతున్నాయన్నారు. డ్రైనేజీ కాలువలలో కూరగాయల వ్యర్థాలు పడి డ్రైనేజీ బ్లాక్ అవుతోందన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. తమ కాలనీలో కూరగాయల వారంతపు సంత వద్దని గోల్డెన్ హైట్స్ కాలనీ వాసులు కోరుతున్నారు.

భూమి పూజ



గౌలిగుడ అశోక్ బజార్‌లోని బిజిలి మహంకాళి ఆలయ ముఖద్వార నిర్మాణానికి రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్‌యాదవ్ భూమి పూజ చేశారు. రూ. 11లక్షలతో ఈ నిర్మాణ పనులు చేపడుతున్నామని తెలిపారు. కార్పొరేటర్ శంకర్ యాదవ్, గోవింద్ రాజు, సల్లా అశోక్ యాదవ్, ప్రమోద్‌కుమార్, జెల్లా ప్రసాద్, విజయ్ సారధి, సల్లా దేవేందర్ యాదవ్, జగన్, కాంతం, శంకర్‌లాల్ యాదవ్, సర్వానంద్ తదితరులు పాల్గొన్నారు.

- అఫ్జల్‌గంజ్, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి)

ఆలయాల పరిశీలన



ఉమ్మడి ఆలయాల ఊరేగింపు కమిటీ నాయకులతో సమావేశమైన కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

రాజేంద్రనగర్, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని మైలార్‌దేవుపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం మైలార్‌దేవుపల్లి బలరామక్రిష్ణ భక్త భజన మండలి ఉమ్మడి ఆలయాల కమిటీ సభ్యులతో కలిసి ఆయన ఆలయాలను పరిశీలించారు. సమావేశంలో ఆలయాల కమిటీ సభ్యులు కృష్ణాయాదవ్, కాశమోని అనిల్ ముదిరాజ్, రావుల భాస్కర్, ప్రతాప్‌రెడ్డి, దేవులపల్లి దాసు, గజ్జల సురేశ్ ముదిరాజ్, వెంకట్‌రెడ్డి, దేవేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



● అమెరికాలోని న్యూయార్క్ నగరంలో ప్రముఖ పర్యావరణ వేత్త డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డి గ్లోబల్ గ్రీన్‌మెంటర్ 2025 అవార్డును అందుకున్నారని తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌నారాయణ్ ముదిరాజ్ తెలిపారు. వాయిస్ ఆఫ్ ది ప్లానెట్ ప్రదర్శనలో భాగంగా గ్రీన్‌మెంటర్ వ్యవస్థాపకుడు వీరేందర్ రావత్, సత్యా ఎస్ త్రిపాఠి, ప్రొఫెసర్ పాట్రిక్ పాల్ వాల్ష్ ప్రవాస భారతీయురాలు రాధిక చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నట్లు ఆయన తెలిపారు.

- బర్కత్‌పుర, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి)

కత్తితో సంచరిస్తున్న వ్యక్తికి 15 రోజుల జైలు



పోలీసుల అదుపులో హుస్సేన్ ఖాన్

చాంద్రాయణగుట్ట, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): కత్తితో సంచరిస్తున్న వ్యక్తికి న్యాయస్థానం 15 రోజుల జైలు శిక్ష విధించినట్టు ఫలక్‌నుమ ఇన్‌స్పెక్టర్ ఎరుకొండ సీతయ్య తెలిపారు. ఫలక్‌నుమలో హుసేన్ ఖాన్ అనుమానాస్పదంగా సంచరిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని పోలీసులు గమనించి అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి గురువారం నాంపల్లిలోని 9వ స్పెషల్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరుపర్చగా మేజిస్ట్రేట్ మంద.మురళి నిందితుడికి 15 రోజులు జైలు శిక్ష విధించినట్టు తెలిపారు.

న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలి



న్యాయదీక్షలో అభివాదం చేస్తున్న ఎంపీ ఆర్.కృష్ణయ్య, మాజీ ఎంపీ హనుమంతరావు, జస్టిస్ చంద్రకుమార్ , న్యాయవాదులు

కవాడిగూడ, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని, న్యాయవాదులకు హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులను వెంటనే అందజేయాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. గురువారం ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో తెలంగాణ జూనియర్ అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జక్కుల వంశీకృష్ణ ఆధ్వర్యంలో న్యాయదీక్ష నిర్వహించారు. రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య, మాజీ ఎంపీ వి.హనుమంతరావు, జస్టిస్ చంద్రకుమార్ హాజరై దీక్షకు మద్దతు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, జూనియర్‌న్యాయవాదులకు ప్రతినెలా 15వేల స్టైఫండ్ చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. న్యాయవాదుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని హనుమంతరావు హామీఇచ్చారు. అసోసియేషన్ అధ్యక్షుడు జక్కుల వంశీకృష్ణ మాట్లాడుతూ, ప్రభుత్వం స్పందించి న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. దీక్షలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, నాయకులు వేముల రామకృష్ణ, బీసీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జిల్లపల్లి అంజి, న్యాయవాదులు తులసి రామ్, గిరీష్, శ్యామ్, సూర్య, సురేషకుమార్, మహేంద్, నరేష్, నవీన్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో మహమూద్ భాయ్ కన్నుమూత



మహమూద్ భాయ్ మృతదేహంపై కాంగ్రెస్ జెండా కప్పి నివాళులర్పిస్తున్న టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్

రాజేంద్రనగర్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): రాజేంద్రనగర్ సర్కిల్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఇంద్రానగర్‌కు చెందిన మహమూద్ భాయ్(70) అనారోగ్యంతో గురువారం తన నివాసంలో కన్నుమూశారు. ఆయన మరణవార్త తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులతో పాటు వివిధ పార్టీల నాయకులు మహమూద్ భాయ్ మృతదేహానికి నివాళులర్పించారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సానెం శ్రీనివాస్‌గౌడ్ మహమూద్ భాయ్ మృతదేహంపై కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా హసన్‌నగర్‌లో మహమూద్ భాయ్ పనిచేశారని గుర్తు చేశారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ మైలార్‌దేవుపల్లి డివిజన్ అధ్యక్షుడు ధనుంజయ తదితరులున్నారు.

పంజాబ్ వరద బాధితులకు ఆర్థిక సాయం

హైదరాబాద్, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): పంజాబ్ వరద బాధితుల సహాయార్థం మజ్లిస్ పార్టీ రూ.10 లక్షల విరాళం అందజేసింది. ఆల్ ఇండియా మజ్లిస్-ఎ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్ (మజ్లిస్)చారిటీ ఎడ్యుకేషనల్ అండ్ రిలీఫ్ ట్రస్ట్ ద్వారా ఇటీవల పంజాబ్‌లో కురిసిన భారీ వర్షాలు, వరదలతో తీవ్రంగా నష్టపోయిన బాధితుల పునరావాస అవసరాల కోసం రూ. పది లక్షలు అందజేసినట్టు మజ్లిస్ పార్టీ నాయకులు తెలియజేశారు.

పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి

రాజేంద్రనగర్, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) మాజీ అధ్యక్షుడు, భారతీయ జన సంఘ్ సిద్దాంత కర్త పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను రాజేంద్రనగర్ సర్కిల్‌లో గురువారం నిర్వహించారు. రాజేంద్రనగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు పసుపుల సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో శివరాంపల్లిలో, అత్తాపూర్ డివిజన్ అధ్యక్షుడు సులిగె వెంకటేశ్ ఆధ్వర్యంలో హైదర్‌గూడ లో, మైలార్‌దేవుపల్లి డివిజన్-1 అధ్యక్షుడు జి.పాండు యాదవ్ ఆధ్వర్యంలో వెంకటేశ్వర కాలనీలో, మైలార్‌దేవుపల్లి డివిజన్-2 అధ్యక్షుడు సూరెడ్డి వినయ్‌రెడ్డి ఆధ్వర్యంలో మధుబన్ కాలనీలో దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా దీన్ దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఆయన సిద్ధాంతాలను గుర్తు చేసుకున్నారు. బస్తీలు, కాలనీల్లో మొక్కలు నాటారు. హైదర్‌గూడలో రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో మైలార్‌దేవుపల్లి, అత్తాపూర్ కార్పొరేటర్లు తోకల శ్రీనివాస్ రెడ్డి, మోంఢ్ర సంగీత, బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్, కార్యదర్శి ఎం.కొమురయ్య, చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ ఎన్ మల్లారెడ్డి, జిల్లా నాయకులు జోగి రవి, అడికె రాజు, పి.మల్లేశ్ యాదవ్, మేకల వనితా దామోదర్‌రెడ్డి, కోరని సదానంద్, ఎస్ వాసు, హరికిషన్ జీ, బండారు బాలక్రిష్ణ, రాహుల్‌రెడ్డి, సరితా రెడ్డి, కె.పద్మావతి, పి.మల్లేశ్ యాదవ్, బొమ్మరాజు నర్సింహ్మా, అడికె మహేందర్ పాల్గొన్నారు.



గౌలిపురా శ్రీరామ్ నగర్ కాలనీలో బీజేపీ గౌలిపురా డివిజన్ అధ్యక్షుడు సుమన్‌కుమార్ ఆధ్వర్యంలో పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి నివాళులర్పించి మొక్కలు నాటిన మాజీ కార్పొరేటర్ ఆలే జితేంద్ర, నాయకులు వెంకటేష్, రూప్ రాజ్,రఘుకాంత్, సురేందర్, రవి, సాకేత్

- చాంద్రాయణగుట్ట, (ఆంధ్రజ్యోతి)



శివరాంపల్లిలో పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు శ్రీధర్, సందీప్ ముదిరాజ్ తదితరులు



మధుబన్ కాలనీలో పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సూరెడ్డి వినయ్‌రెడ్డి, మల్లేశ్ యాదవ్



హైదర్‌గూడలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ మోంఢ్ర సంగీత, సులిగె వెంకటేశ్



దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా వెంకటేశ్వర కాలనీలో మొక్కలు నాటుతున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, పాండు యాదవ్



బస్తీ బాటలో భాగంగా బైక్‌పై పర్యటిస్తున్న డిస్కం సీఎండీ ముషారఫ్ ఫారూఖీ

కొత్త కనెక్షన్ల దరఖాస్తులను పరిష్కరించండి

అధికారులకు డిస్కం సీఎండీ ఆదేశం

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న కొత్త విద్యుత్ కనెక్షన్ల దరఖాస్తులను పరిష్కరించాలని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్, ఎండీ ముషారఫ్ ఫారూఖీ అధికారులను ఆదేశించారు. గురువారం టెలీకాన్ఫరెన్స్‌లో నూతన సర్వీసులు, టైటిల్ ట్రాన్స్‌ఫర్, సోలార్ నెట్‌మీటర్, పీఎం సూర్యఘర్ యోజనలకు సంబంధించి పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న 593 ఎల్‌టీఎం దరఖాస్తులను వెంటనే రిలీజ్ చేయాలని సంబంధిత ఇంజనీర్లను ఆదేశించారు. ఏ ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తారో ముందుగా లైన్ క్లియరెన్స్ షెడ్యూల్ రూపొందించి ప్రభావిత ప్రాంతాల్లో వినియోగదారులకు తెలియజేయాలని, ఇదే సమయంలో చెట్ల కొమ్మలు తొలగించడం, డీటీఆర్, ఏబీ స్విచ్‌ల మరమ్మతులు చేసేందుకు కొత్త విధానాన్ని ప్రవేశపెట్టినట్లు సీఎండీ తెలిపారు. బస్తీబాటలో భాగంగా గురువారం పాతబస్తీలోని హుస్సేని ఆలం, మొఘల్‌పురా, బెహరూపియా బస్తీ, గొల్లకిడికి తదితర ప్రాంతాల్లో బైక్‌పై పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడి విద్యుత్ సంస్థ పనితీరు ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్) డాక్టర్ నరసింహులు, మెట్రో జోన్ చీఫ్ ఇంజనీర్ ప్రభాకర్ పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



సీనియర్ సిటిజన్స్‌కు కిట్‌లు అందజేస్తున్న రాచకొండ సీపీ సుధీర్‌బాబు

సీనియర్ సిటిజన్స్ కోసం గోల్డెన్ కేర్

● ప్రారంభించిన రాచకొండ సీపీ సుధీర్‌బాబు

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): వృద్ధులు సమాజానికి మూలస్తంభాలు, జ్ఞాననిధులు అని, గోల్డెన్ కేర్ కార్యక్రమం ద్వారా వారికి భద్రత, అత్యవసర సాయం, వైద్య సేవలను అందుబాటులోకి తీసుకు వస్తున్నామని రాచకొండ సీపీ సుధీర్‌బాబు పేర్కొన్నారు. నేరేడ్‌మెట్ కమిషనరేట్‌లో రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ సహకారంతో 70 ఏళ్లకు పైబడిన వారి కోసం 'గోల్డెన్ కేర్'ను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ తల్లిదండ్రులను పట్టించుకోకపోయినా, హింసించినా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వృద్ధ తల్లిదండ్రులకు పిల్లల నుంచి ఆర్థిక సహాయం అందేలా సహకరిస్తామన్నారు. వృద్ధుల సేవల కోసం హెల్ప్‌లైన్ నంబరు 14567 లేదా వాట్సాప్ నంబరు 8712662111లో సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో డీసీపీలు పద్మజ, ప్రవీణ్‌కుమార్, సునీతారెడ్డి, ఆకాంక్ష్‌యాదవ్, ఇందిర, ఉషా విశ్వనాథ్, నాగలక్ష్మి, అరవింద్‌బాబు, రమణారెడ్డి, మనోహర్‌తోపాటు అదనపు డీసీపీలు, రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ ప్రతినిధి సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

పాలిథిలిన్ పైపుల పరిశ్రమలో బీఐఎస్ తనిఖీలు

● రూ.3 లక్షల విలువైన ఉత్పత్తుల జప్తు

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, ఘట్‌కేసర్ మండలం, రాంపల్లిలోని పాలిథిలిన్ పైపుల పరిశ్రమలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) హైదరాబాద్ శాఖ అధికారులు గురువారం తనిఖీలు నిర్వహించారు. బీఐఎస్ ధ్రువీకరణ పొందని పాలిథిలిన్ పైపులను గుర్తించారు. దాదాపు రూ.3లక్షల విలువైన 2,485 ఉత్పత్తులను సీజ్ చేశారు. ఐఎస్ఐ మార్క్ లేని, నకిలీ ఐఎస్ఐ ముద్ర ఉన్న ఉత్పత్తులను జప్తు చేశామని, వీటిలో 32, 40, 75ఎంఎం పైపులు తదితర వస్తువులను జప్తు చేసి కేసు నమోదు చేశామని అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా బీఐఎస్ హైదరాబాద్ శాఖాధిపతి పీవీ శ్రీకాంత్ మాట్లాడుతూ బీఐఎస్ అనుమతి లేకుండా వస్తువులు తయారు చేసినా, విక్రయించినా, నిల్వ చేసినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తనిఖీల్లో బీఐఎస్ హైదరాబాద్ శాఖ డైరెక్టర్ సుజాత తమ్మడి, డిప్యూటీ డైరెక్టర్ కెవిన్ తదితరులు పాల్గొన్నారు.

ఆవయవ దానం.. ఆరుగురికి ప్రాణదానం

నిమ్స్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): అవయవాలు దానం చేయడంతో ఆరుగురి ప్రాణాలు కాపాడాడు ఓ వ్యక్తి. కరీంనగర్ జిల్లా, శంకరపట్నం మోలాంగూర్కుకు చెందిన చిలువూరు రాజేష్‌కుమార్(37) ప్రైవేట్ ఉద్యోగి. ఈనెల 20వ తేదీ రాత్రి 9.43 గంటల సమయంలో ద్విచక్రవాహనంపై వెళ్తున్నాడు. గణేష్‌నగర్ వద్ద మరో వాహనం అడ్డు రావడంతో సడన్ బ్రేక్ వేయడంతో కిందపడిపోయాడు. తీవ్రంగా గాయపడిన అతడిని కుటుంబ సభ్యులు ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం నిమ్స్‌కు తరలించారు. చికిత్స చేసినా ఫలితం లేకపోవడంతో ఈనెల 24న బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్యులు ధ్రువీకరించారు. అవయవ దానంపై జీవన్‌దాన్ వైద్యులు రాజేష్ కుమార్ భార్య స్వప్నకు అవగాహన కల్పించడంతో రాజేష్‌కుమార్ లివర్, రెండు కిడ్నీలు, ఊపిరితిత్తులు, 2కార్నియాలు సేకరించి ఆరుగురికి అమర్చారు.



సచివాలయ ముట్టడికి వస్తున్న అంగన్‌వాడీలను అడ్డుకుంటున్న పోలీసులు

సచివాలయ ముట్టడికి అంగన్‌వాడీల యత్నం

● అడ్డుకున్న పోలీసులు

ఖైరతాబాద్/కవాడిగూడ, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన చలో సెక్రటేరియట్ కార్యక్రమం ఉద్రిక్తతకు దారితీసింది. ఇందిరాపార్కు చౌరస్తా నుంచి సచివాలయం వైపు దూసుకెళ్లేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకోవడంతో ఇందిరాపార్కు సిగ్నల్ వద్ద రోడ్డుపై బైఠాయించారు. దీంతో పోలీసులు, అంగన్‌వాడీల మధ్య వాగ్వాదం జరగడంతో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. పలు జిల్లాల నుంచి ఆర్టీసీ బస్సుల్లో వచ్చి సచివాలయ ముట్టడికి యత్నించిన అంగన్‌వాడీలను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ, పీఎం ప్రీ విద్య పేరుతో ఐదు సంవత్సరాల లోపు పిల్లలను విద్యాశాఖకు అప్పగిస్తూ నిర్ణయించడం సరికాదన్నారు. అంగన్‌వాడీలకు రూ. 18 వేల వేతనంతోపాటు పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, 24 రోజుల సమ్మె కాలానికి వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు.

అంగన్‌వాడీల అరెస్టు సిగ్గుచేటు : హరీశ్‌రావు

హైదరాబాద్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): సమస్యల పరిష్కారం కోసం చలో సచివాలయం పిలుపునిచ్చిన అంగన్‌వాడీల పట్ల రేవంత్‌రెడ్డి సర్కార్ పోలీసులను ప్రయోగించి, కర్కశంగా వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీమంత్రి హరీశ్‌రావు అన్నారు. మహిళలను కోటీశ్వరులుగా చేస్తామంటూ బీరాలు పలికిన సీఎం రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ టీచర్లను ఎక్కడికక్కడ అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించడం సిగ్గుచేటని గురువారం ఎక్స్ వేదికగా ఆయన పేర్కొన్నారు.

బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటే..

రాజకీయంగా పుట్టగతులు లేకుండా చేస్తాం

జాజుల శ్రీనివాస్‌గౌడ్ హెచ్చరిక



అభివాదం చేస్తున్న జాజుల శ్రీనివాస్ గౌడ్, దండ్రు కుమారస్వామి, ప్రొఫెసర్ భాగయ్య తదితరులు

పంజాగుట్ట, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటే రాజకీయంగా పుట్టగతులు లేకుండా చేస్తామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్లను పెంచక ముందే రెడ్డి జాగృతి సంఘానికి చెందిన వారు హైకోర్టులో పిటిషన్ వేయడం బాధాకరమన్నారు. బీసీ సంక్షేమ సంఘం, జాతీయ బీసీ దళ్ ఆధ్వర్యంలో గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలు 60 శాతం ఉన్నప్పటికీ 42 శాతం రిజర్వేషన్లు ప్రభుత్వం కల్పిస్తామంటే అగ్రకులాలు వ్యతిరేకించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. 48 గంటల్లోగా రెడ్డి సంఘం వారు సమావేశం నిర్వహించి బీసీ రిజర్వేషన్లకు మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. బీసీలకు అగ్రకులాలు సహకరించకపోతే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను రద్దు చేయాలని ఉద్యమిస్తామని జాజుల హెచ్చరించారు. సమావేశంలో బీసీ దళ్ అధ్యక్షుడు దండ్రు కుమారస్వామి, ప్రొఫెసర్ భాగయ్య, బీసీ కుల సంఘాల జేఏసీ కో-కన్వీనర్ ఉప్పరి శేఖర్ సగర, బీసీ జాగృతి రాష్ట్ర అధ్యక్షుడు మురళి మేదర తదితరులు పాల్గొన్నారు.

కోచింగ్ లేకుండా కష్టపడి చదివి..

● గ్రూప్-1లో ఐదో ర్యాంక్ సాధించిన కృతిక



సిద్దాల కృతిక

సరూర్‌నగర్, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): టీజీపీఎస్సీ అధికారికంగా ప్రకటించిన గ్రూప్-1 జాబితాలో రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మీర్‌పేట్ కార్పొరేషన్ జిల్లెలగూడకు చెందిన సిద్దాల కృతిక 5వ ర్యాంక్ సాధించారు. డిప్యూటీ కలెక్టర్ క్యాడర్‌కు సెలెక్ట్ అయ్యారు. త్వరలో ప్రభుత్వం ఓ సభ ఏర్పాటు చేసి అభ్యర్థులకు సీఎం చేతుల మీదుగా ధ్రువపత్రాలు అందజేయనున్నారు. ఈ సందర్భంగా కృతిక మాట్లాడుతూ తాను ఎంతో కష్టపడి గ్రూప్-1 రాశానని, తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎన్నటికీ మరువలేనిదని అన్నారు. తమ కుమార్తె కృతిక పడిన శ్రమకు తగ్గ ఫలితం దక్కిందని తల్లిదండ్రులు లావణ్య-బీరప్ప సంతోషం వ్యక్తం చేశారు. పట్టువదలకుండా ఏడేళ్లుగా పరీక్షలకు ప్రిపేర్ అవుతోందన్నారు. గ్రూప్-4లో 511వ ర్యాంకు సాధించినప్పటికీ దాంతో తృప్తి చెందకుండా ప్రజా సేవ చేయాలనే లక్ష్యంతో గ్రూప్-1 రాసి రాష్ట్ర స్థాయిలో 5వ ర్యాంకు సాధించినట్లు పేర్కొన్నారు.

కోచింగ్ లేకుండానే..

కృతిక 2017లో డిగ్రీ(బీఏ) పూర్తి చేసి సివిల్స్‌పై దృష్టి పెట్టారు. వరుసగా నాలుగు సార్లు సివిల్స్‌కు అటెండ్ అయినా అర్హత సాధించలేక పోయారు. తాజాగా 2024లో గ్రూప్-1 పరీక్ష రాసిన కృతిక 5వ ర్యాంకు దక్కించుకుని తన లక్ష్యాన్ని అందుకున్నారు. గతేడాది గ్రూప్-4 511వ ర్యాంకు సాధించి, ఈ ఏడాది జనవరిలో కమర్షియల్ టాక్స్ డిపార్ట్‌మెంట్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం పొందారు. ఇప్పుడు డిప్యూటీ కలెక్టర్ హోదా పొందనున్నారు.

దశ.. దిశ మారనున్న మెట్రో

(5వ పేజీ తరువాయి)

రైళ్లు అందుబాటులోకి వచ్చాయి. ఉప్పల్, మియాపూర్‌లో రెండు మెట్రో డిపోలను నిర్మించారు.

దెబ్బతీసిన కరోనా

2020లో వచ్చిన కరోనా కారణంగా 169 రోజులపాటు మెట్రో రైళ్ల సేవలు పూర్తిగా నిలిచిపోవడంతో ఎల్‌అండ్‌టీ మెట్రో రైలు సంస్థ ఆర్థికంగా తీవ్ర ఇబ్బందుల్లో పడింది. దీంతో అప్పటి నుంచి తమను ఆదుకోవాలంటూ రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తూనే ఉంది. ఆశించిన స్థాయిలో ఆదాయం రాకపోవడం, ప్రాజెక్టు నిర్మాణం కోసం అప్పట్లో తీసుకున్న రుణాలు, వాటికి చెల్లించాల్సిన వడ్డీతో అప్పుల భారం పెరిగిపోవడంతో సంస్థ ఆర్థికంగా కొట్టుమిట్టాడింది. దీంతో తాజాగా జరిగిన చర్చల తర్వాత ప్రాజెక్టును పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించేందుకు ఎల్‌అండ్‌టీ మెట్రో సంస్థ అంగీకరించింది.

రెండో దశకు తొలగిన అడ్డంకులు

మెట్రో బాధ్యతల నుంచి ఎల్‌అండ్‌టీ తప్పుకుంటున్నట్లు సంస్థ అంగీకరించిన నేపథ్యంలో రెండో దశ ప్రాజెక్టుకు సంబంధించిన అడ్డంకులు దాదాపుగా తొలగినట్లు తెలుస్తోంది. అయితే మొదటి విడతలోని మూడు కారిడార్లలో 69.2 కిలోమీటర్ల మేరకు పనులు చేపట్టిన ఎల్‌అండ్‌టీని ఎలా సమన్వయం చేసుకుని ముందుకు సాగుతారు, టికెట్ షేరింగ్ ఎలా ఉంటుంది, ఎండ్ టూ ఎండ్ ప్రయాణం సాధ్యమవుతుందా, ప్రయాణికులు రైళ్లను మారాల్సి వస్తుందా.. లేదా.. అనే విషయాలపై కేంద్రం ఇప్పటికే అనుమానాలు వ్యక్తం చేస్తోంది. ఈ నేపథ్యంలోనే డీపీఆర్‌కు గ్రీన్ సిగ్నల్ ఇవ్వకుండా ఆపివేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే తాజాగా మొదటి దశ నిర్వహణను కూడా రాష్ట్ర ప్రభుత్వమే చేపట్టేందుకు సిద్ధమవుతున్న తరుణంలో రెండోదశలోని అనుమానాలకు ఇక ఫుల్‌స్టాప్ పడిందని మెట్రో వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. అయితే ఈక్విటీ వాటాను ఇవ్వాలని కోరుతున్న ఎల్‌అండ్‌టీ హైటెక్‌సిటీ, రాయదుర్గం, ఎర్రమంజిల్, పంజాగుట్ట, మూసారాంబాగ్‌లో నిర్మించిన మాల్స్ నిర్వహణ తన దగ్గరే పెట్టుకుంటుందా, లేకుంటే రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తిగా ఇస్తుందా.. అనేది చర్చనీయాంశంగా మారింది.

ఎల్‌అండ్‌టీ మెట్రో ఆదాయ, వ్యయాలు

సంవత్సరం	ఆదాయం (₹కోట్లల్లో)	నికర నష్టం (సుమారు ₹కోట్లల్లో)
2017&18	69.53	58.36
2018&19	318.46	148.00
2019&20	598.20	382.00
2020&21	227.95	1,766.00
2021&22	475.37	1,745.85
2022&23	682.53	1,315.94
2023&24	1399.31	555.04
2024&25	1108.54	625.88

గ్రూప్-1లో రాకేష్‌కు 606వ ర్యాంక్



హైదర్‌నగర్ : బతుకుదెరువు కోసం 25 ఏళ్ల క్రితం మహబూబ్‌నగర్ నుంచి నగరానికి వలస వచ్చిన చిలువేరి రాకేష్ గ్రూప్-1 పరీక్షల్లో రాష్ట్రస్థాయిలో 606వ ర్యాంకు, బీసీ-ఏ కేటగిరీలో 14వ ర్యాంక్ సాధించాడు. కొల్హాపూర్ తాలూకా కల్వకోల్‌కు చెందిన వెంకటేశ్వర్లు, లక్ష్మి దంపతులు ఆల్విన్ కాలనీలోని మహంకాళి నగర్‌లో ఇస్త్రీ బండి నడుపుతూ కుటుంబాన్ని నడుపుతున్నారు. కాగా, రాకేష్‌కు వచ్చిన ర్యాంకు ఆధారంగా కమర్షియల్ టాక్స్ ఆఫీసర్‌గా ఉద్యోగం లభిస్తుందని తండ్రి వెంకటేశ్వర్లు 'ఆంధ్రజ్యోతి'తో తన ఆనందం వ్యక్తం చేశారు.

500ఏళ్ల నాటి ధన్వంతరి ప్రతిమ

● మహబూబాబాద్ జిల్లాలో గుర్తించిన తెలంగాణ వారసత్వశాఖ అధికారి మల్లు నాయక్



హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలోని పాకాలవాగు ఒడ్డున సుమారు 500 ఏళ్ల నాటి ధన్వంతరి శిల్పాన్ని తెలంగాణ వారసత్వ శాఖ అధికారి మల్లు నాయక్ గుర్తించారు. సమపాద స్థానకభంగిమలో పద్మపీఠంపై నిలిచిన ప్రతిమ క్రీ.శ 14 లేదా 15వ శతాబ్దానికి చెందిన ధన్వంతరిదిగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. శిల్పశైలి ఆధారంగా కాకతీయానంతర కాలానిదిగా కొత్త తెలంగాణ చరిత్ర బృందం కన్వీనర్ శ్రీరామోజు హరగోపాల్ చెబుతున్నారు. ఈ అరుదైన శిల్పాన్ని వరంగల్ పురావస్తు ప్రదర్శనశాలలో భద్రపరచాలని కోరారు. ప్రతిమాలక్షణాలను గుర్తించడంలో ఏపీలోని అద్దంకి పట్టణానికి చెందిన టి. మహేష్ సహకారం అందించినట్లు వెల్లడించారు.

60ఏళ్ల తర్వాతే అసలైన జీవితం

● హెల్పేజ్ ఇండియా కార్యక్రమంలో వక్తలు

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): అసలైన జీవితం ఆరంభమయ్యేది 60 ఏళ్లు దాటిన తర్వాతేనని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. అప్పటి వరకు కుటుంబ బాధ్యతలతో తలమునకలైన వారు ఆరుపదులు దాటాక తమ అభిరుచులకు అనుగుణంగా జీవితాన్ని గడపడానికి వెసులుబాటు దొరుకుతుంది అని అన్నారు. అంతర్జాతీయ వయోధికుల దినోత్సవం సందర్భంగా హెల్పేజ్ ఇండియా గురువారం తార్నాకలో 'అడ్వాంటేజ్ 60' పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధురాలు 98 ఏళ్ల రావూరి మనోరమను శాలువా, జ్ఞాపికతో నిర్వాహకులు సన్మానించారు. నిమ్స్ ఆస్పత్రి వయోధికుల విభాగం వైద్యుడు సత్యనారాయణ రాజు మాట్లాడుతూ వయోధికులు దేశానికి గొప్ప సంపద అని వ్యాఖ్యానించారు. వయోధికులకు అనువైన వాతావరణం సమాజంలో కల్పించాలని భూమిక ఉమెన్స్ హెల్ప్‌లైన్ కొండవీటి సత్యవతి అన్నారు. కార్యక్రమంలో హెల్పేజ్ ఇండియా తెలంగాణ, ఏపీ రాష్ట్రాల బాధ్యుడు యతేంద్ర యాదవ్, రోడామిస్త్రీ కళాశాల ప్రిన్సిపాల్ పీజీ సునందరమ్మ, ఐఆర్ఎస్ విశ్రాంత అధికారి పార్థసారధి తదితరులు పాల్గొన్నారు.



స్వర్ణోత్సవ సంబరాలను ప్రారంభిస్తున్న బ్యాంకు చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

టీజీబీలో ఘనంగా స్వర్ణోత్సవ సంబరాలు

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ గ్రామీణ బ్యాంకు (టీజీబీ)లో స్వర్ణోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లకుంటలోని బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో రక్తదాన, ఉచిత కంటి పరీక్షా శిబిరాలతో పాటు "స్వచ్ఛతా హీ సేవ" కార్యక్రమాలు, బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించారు. చైర్మన్ ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ఫిక్స్‌డ్ డిపాజిట్లపై అత్యధిక వడ్డీ, తక్కువ వడ్డీకి గృహ రుణాలను ఇస్తున్నామని తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదానం, అగర్వాల్ కంటి ఆస్పత్రి, వాసన్ ఐ కేర్ సహకారంతో వైద్య శిబిరాలు నిర్వహించారు, సుందరయ్య పార్కులో నిర్వహించిన "స్వచ్ఛతా హీ సేవ" కార్యక్రమంలోనూ టీజీబీ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

నిన్నటి వరకు ఉద్యోగులు.. నేటినుంచి అధికారులు

(5వ పేజీ తరువాయి)

ఉన్నతాధికారులు, ఉద్యోగులు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. అలాగే, డీఎస్పీ పోస్టుకు పూర్వ విద్యార్థి పత్తిపాటి సందీప్ ఎంపిక కావడం పట్ల వర్సిటీ విద్యార్థులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

ఎప్పటికైనా ఐఏఎస్ సాధిస్తా

గ్రూప్-1లో ఎంపీడీఓ పోస్టుకు ఎంపిక కావడం సంతోషంగా ఉంది. అయితే, ఎప్పటికైనా సివిల్(ఐఏఎస్)సర్వీసెస్‌లో ర్యాంకు సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నా. ప్రస్తుతం ఎంపీడీవో కావడం ఆనందంగా ఉంది. ప్రజలకు చేతనైనంత సాయం చేయాలన్న దృక్పథం కలిగిన తల్లిదండ్రులు (వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి) తోడ్పాటే నా విజయానికి కారణం.

- గోపిశెట్టి సుశ్మిత

చదువు, ఉద్యోగం.. అన్నీ జేఎన్‌టీయూలోనే

జేఎన్‌టీయూ జగిత్యాల కాలేజీలో బీటెక్ (ఈఈఈ), హైదరాబాద్ క్యాంపస్‌లో ఎంటెక్ చదివా. యూపీఎస్సీ ప్రయత్నాలు చేస్తూనే గ్రూప్ 4, గ్రూప్ 1 పరీక్షలు రాశా. ముందుగా వచ్చిన జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం జేఎన్‌టీయూలోనే రావడం యాదృచ్ఛికమే. తాజాగా గ్రూప్ 1 ఫలితాలతో రాష్ట్ర ఆడిట్ విభాగంలో అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసరుగా ఎంపిక కావడం కూడా అలాగే జరిగినట్లుగా అనిపిస్తోంది. పోటీపరీక్షల సమయంలో ఒడిదుడుకులను అధిగమించడంలో అమ్మానాన్నలు శ్రీనివాస్‌రెడ్డి, కవిత, భర్త వెంకట్రామిరెడ్డి (సాఫ్ట్‌వేర్ ఇంజనీర్) ఎంతో స్ఫూర్తిని, సహకారాన్ని అందించారు.

- యరవా కావ్యారెడ్డి



ముషీరాబాద్‌లో పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేస్తున్న ఎంపీ లక్ష్మణ్, కార్పొరేటర్ సుప్రియా గౌడ్

ప్రధాని మోదీ గొప్ప సంస్కరణవాది

● జీఎస్టీ తగ్గింపుతో పేద, మధ్య తరగతికి మేలు

● బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్

హైదరాబాద్/ముషీరాబాద్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్రధాని మోదీ గొప్ప సంస్కరణ వాది అని.. ఆయనకు వ్యాపార, పారిశ్రామిక వర్గాలు మద్దతు ఇవ్వాలని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్ కోరారు. జీఎస్టీలో సంస్కరణలతో పేద, మధ్య తరగతి ప్రజానీకానికి, వ్యాపారులకు మేలు జరుగుతుందని అన్నారు. పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా గురువారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ నాయకులు ఆయన చిత్ర పటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ దీన్‌దయాళ్ ప్రవచించిన అంత్యోదయ సిద్ధాంతం ప్రకారం మోదీ ప్రభుత్వం వెనకబడిన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. గురువారం ముషీరాబాద్‌లో సేవా పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా కార్పొరేటర్ సుప్రియా గౌడ్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. ఎంపీ లక్ష్మణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కాళేశ్వరం ప్రాజెక్టు సహా బీఆర్ఎస్ నాయకులకు వంద పంచాయితీలు ఉన్నాయని, వారు ఎప్పుడు జైలుకు వెళతారో తెలియదని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. దీన్‌దయాళ్ జయంతి సందర్భంగా గురువారం సిద్దిపేట జిల్లాలో జరిగిన పలు కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు.

రాష్ట్రంలో ఇప్పటి వరకు ఎన్ని విదేశీ సంస్థలు పెట్టుబడులకు ముందుకు వచ్చాయో ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని బీజేపీ ముఖ్య అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్ డిమాండ్ చేశారు. గురువారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. స్థానిక సంస్థల్లో బీసీలకు మాత్రమే 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని, మతపరమైన రిజర్వేషన్లకు చోటు కల్పించవద్దని డిమాండ్ చేశారు.

ఐక్యతకు చిహ్నంగా మహా చింతచెట్టు

ఫోరం ఫర్ బెటర్ హైదరాబాద్ అధ్యక్షుడు వేదకుమార్



మాట్లాడుతున్న వేదకుమార్

అఫ్జల్‌గంజ్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): మూసీలో 1908లో వరదలు వచ్చిన సమయంలో 150 మందిని కాపాడిన మహా చింతచెట్టు స్మృతులు, ఐక్యతకు చిహ్నంగా చారిత్రాత్మకంగా నిలిచిపోతుందని ఫోరం ఫర్ బెటర్ హైదరాబాద్ అధ్యక్షుడు వేదకుమార్ మణికొండ పేర్కొన్నారు. గురువారం ఫోరం ఫర్‌బెటర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో సెంటర్ ఫర్ డెక్కన్ స్టడీస్, పలు పౌర సమాజ సంస్థల సహకారంతో ఉస్మానియా దవాఖానా ఆవరణలోని చింతచెట్టు ప్రాణదాత్రి వద్ద వార్షిక జ్ఞాపక- ఐక్యత సభను నిర్వహించారు. ఈ సందర్భంగా పండిట్ పరాశర్ మూసీ వరదలకు హృద్యమైన లా వనీ గానంతో 1908లో వచ్చిన వరదలను పాడి వినిపించారు. వేదకుమార్ మాట్లాడుతూ 2008లో ప్రారంభమైన ఈ జ్ఞాపక సభ ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుందన్నారు. హైదరాబాద్ నగర ప్రణాళికలోని సవాళ్లను ఎదుర్కొనేందుకు ఏకీకృత మాస్టర్ ప్లాన్ అవసరమన్నారు. కవి సంపమిత్ర, ప్రముఖ సినీ దర్శకురాలు అప్సాన్, ప్రసిద్ధ సాహితీ వేత్త అంబటి వెంకన్న, బ్రదర్ వర్గీస్, మానవ హక్కుల కార్యకర్త జీవన కుమార్, ఉస్మానియా ఆర్ఎంవో-1 డాక్టర్ జయకృష్ణ, భూగర్భ జల నిపుణుడు సుభాష్‌రెడ్డి తదితరులు మూసీ వరదలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఈఎస్ఐసీ డైరెక్టర్ రామేశ్వరరావు, తెలంగాణ హెరిటేజ్ రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ నారాయణ పాల్గొన్నారు.



కెనరా బ్యాంక్‌లో హిందీ దివస్

కెనరా బ్యాంక్ సర్కిల్ కార్యాలయంలో హిందీ దివస్ నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ మేనేజర్ రుద్రనాథ్ మిశ్రా, జనరల్ మేనేజర్ కళ్యాణ్ ముఖర్జీ, ఏజీఎం సుప్రియా మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

- హైదరాబాద్ సిటీ, ఆంధ్రజ్యోతి



సెంట్రల్ బ్యాంక్‌లో స్వచ్ఛతా అభియాన్

ఏక్ దిన్, ఏక్ గంట, ఏక్ సాథ్ పేరుతో సెంట్రల్ బ్యాంక్ జోనల్ కార్యాలయంలో గురువారం స్వచ్ఛతా అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. జోనల్ హెడ్ ధారాసింగ్ నాయక్, రీజనల్ హెడ్ దిలీప్ భరన్‌వాల్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

- హైదరాబాద్ సిటీ, ఆంధ్రజ్యోతి

వేడుక

నేడు అలిగిన బతుకమ్మ



బతుకమ్మ వేడుకల్లో ఆరో రోజున (శుక్రవారం)గౌరమ్మను 'అలిగిన బతుకమ్మ'గా వ్యవహరిస్తారు. పూర్వకాలంలో బతుకమ్మలను పేర్చే సమయంలో మాంసం ముద్ద తగిలి అపచారం జరిగిందట. అందుకని ఈ రోజు బతుకమ్మ అలిగి ఏదీ తినదంటారు. కాబట్టి బతుకమ్మ అలక తీరాలని మహిళలు ప్రార్థిస్తారు. ఈ రోజు పూలతో బతుకమ్మలను తయారు చెయ్యరు. నైవేద్యం కూడా ఏదీ సమర్పించరు.

దుర్గా నవరాత్రులు



నేటి అలంకారం
శ్రీ మహాలక్ష్మీ దేవి
ఆశ్వయుజ శుద్ధ చవితి, శుక్రవారం

శరన్నవరాత్రి మహోత్సవాల్లో అయిదో రోజున శ్రీ మహాలక్ష్మీ దేవిగా విజయవాడ కనకదుర్గమ్మ దర్శనమిస్తారు. మంగళప్రదమైన దేవత మహాలక్ష్మీదేవి. మహాకాళి, మహాలక్ష్మి, మహాసరస్వతి అనే రూపాల్ని ధరించి, ఆదిపరాశక్తి దుష్ట రాక్షస సంహారం చేసిందనీ, క్షీరాబ్ధి పుత్రికగా అవతరించిన లక్ష్మీదేవి డోలాసురుడనే రాక్షసుడ్ని సంహరించిందని పురాణాలు చెబుతున్నాయి. రెండు చేతుల్లో కమలాలు ధరించి, అభయ, వరద హస్త ముద్రలను ప్రదర్శిస్తూ... గజ రాజు సేవిస్తుండగా శ్రీమహాలక్ష్మి భక్తులను అనుగ్రహిస్తుందని పెద్దలు చెబుతుంటారు. ఆమెను పూజించడం వల్ల దరిద్రం, దుఃఖాలు తొలగిపోయి సకల శుభాలు కలుగుతాయన్నది భక్తుల నమ్మిక. లోక స్థితికారిణిగా ధన, ధాన్య, ధైర్య, విజయ, విద్య, సౌభాగ్య, సంతాన, గజలక్ష్ములుగా వరాలు ప్రసాదించే అష్టలక్ష్మి సమష్టి రూపమైన అమృత స్వరూపిణి మహాలక్ష్మీదేవిగా దుర్గమ్మను దర్శించుకోవడం సంప్రదాయం. అమ్మవారిని మహాలక్ష్మి రూపంలో అర్చిస్తే ధన, కనక, వస్తు, వాహన ప్రాప్తి కలుగుతుందనీ, సుఖ సంతోషాలు చేకూరుతాయనీ విశ్వాసం.

నైవేద్యం: రవ్వకేసరి, గారెలు, చిత్రాన్నం, పాయసం
అలంకరించే చీర రంగు: ఎరుపు
అర్చించే పూల రంగు: తామర పుష్పాలు
పారాయణ చెయ్యాల్సినవి: లక్ష్మీ స్తోత్రాలు

మన మాతృమూర్తులు తొమ్మిది నెలలపాటు గర్భాన్ని మోసి, పదవ నెలలో మనల్ని కన్నారు. ఆ తొమ్మిది నెలలూ ఎన్నెన్నో క్రిమి కీటకాలు తమను పీడిస్తూ ఉంటే ఆ బాధను తట్టుకున్నారు. లలితాంబిక ఈ లోకపు అమ్మలా కాకుండా... నెలకు ఒక్క రోజును సంకేత రూపంగా పెట్టుకొని, తొమ్మిది రాత్రుల పాటు రాక్షసులతో పోరాడి, పదవ రోజున విజయ దశమిని చేసుకుంది. అందుకే అవి నవ రాత్రులు. వాటి తరువాతిదైన పదవ రోజే అమ్మ విజయాన్ని సాధించినదైన విజయ దశమి అయింది. ఆ అమ్మ ఏ కష్టాలను ఎవరి ద్వారా తీరుస్తూ... సర్వారాధ్యురాలు ఎలా అయిందో తెలుసుకుందాం.

పర్వదినం



అందరూ ఆమే!

అక్టోబర్ 2న విజయదశమి

ఎవరైనా రోగి అనారోగ్యంతో వైద్యుడి దగ్గరకు వెళితే... ఆ రోగికి ఉండే లక్షణాలన్నిటినీ విని, ఏ వ్యాధి నివారణకు అది అవసరమో ఆలోచించి, అనుగుణమైన ఔషధాన్ని ఇస్తాడు. అలాగే అమ్మ ఈ ముల్లోకాలలో ఉండే అందరికీ ఎన్ని ఆపదలు వస్తాయో ఆలోచించింది. వేయి సమస్యలు ఉంటాయని ఆమెకు అర్థమయింది. దాంతో ఆ లలితాపరాభట్టారిక (లలితాదేవి) తన వద్ద ఉంటూ, తన ప్రతి కదలికనూ గమనిస్తున్న ఎనిమిది మందిని పిలిచింది (వారిలో మొదటి ఆమె పేరు వశిని. అందుకే ఆ ఎనిమిది మందిని వశిన్యాది వాగ్దేవతలు అంటారు). వేయి ఆపదలకు వేయి నామాలను సిద్ధం చేయాల్సిందిగా వారిని ఆజ్ఞాపించింది. అంతటి గొప్ప అవకాశం తమకు లభించిందన్న మహదానందంతో... అమ్మ రూప సౌందర్యాన్ని, అమ్మ మంత్ర రూపాన్ని, అమ్మ యుద్ధం చేసే విధానాన్ని, అమ్మ తన భర్త అయిన శివుడితో మెలిగే పద్ధతినీ, గర్భంతో ఉన్న మహిళ ఏయే ఆహారాలను ఏయే నెలలో తింటే ఉత్తమ శిశువు కలుగుతుందో ఆ ఆహార నియమాలను... ఇలా ఒక్కో విభాగానికి వందేసి నామాలతో... మొత్తం పది విభాగాలకు వేయి నామాలను ఆ వశిన్యాది వాగ్దేవతలు సిద్ధం చేశారు. దేవతల నిండు సభలో... ఆ వేయి నామాలను చదవాల్సిందిగా ఆదేశించింది. వాటన్నిటినీ తనతోపాటు సకల దేవతాగణం విన్నాక... 'ఇదం నామ సహస్రమ్మే యో మద్భక్తః పఠేత్ సకృత్'... ఈ వేయింటిని మాత్రమే (అంటే మరికొందరు కూడా వేయి నామాలను సిద్ధం చేశారన్నమాట) ఎవరైతే పఠిస్తారో, వారి కోర్కెలన్నిటినీ శ్రద్ధతో తీరుస్తానని ప్రకటించింది. లలితా సహస్ర నామాలు అంతటి గొప్పవి. ఏ తీరు కష్టం ఏ రూపంలో, ఎంత పరిమాణంలో వచ్చినా... ఈ వేయి నామాలే దివ్యౌషధాలని అమ్మే స్వయంగా చెప్పింది. అందుకే మరెవరినో, ఇంకెవరినో ధ్యానించనక్కరలేదు. వాంఛితం నెరవేరడానికి లలితా నామాలు చాలు. ఎందరెందరు దేవతలు ఆ నామాల్లో దాగి ఉన్నారో పరిశీలిద్దాం.

ఇతర దేవతల పూజ ఎలా?

'మా బిడ్డలకు చదువు రావాలి కదా! లలితా సహస్ర నామాలు మాత్రమే చదువుతూ ఉంటే అదెలా సాధ్యం?' అనుకుంటారు ఎంతోమంది. తన వేయి నామాల్లో ఉన్న విషయాన్ని చూపిస్తూ, "ఆ సరస్వతి తన రూపమే" అంటూ 'సరస్వతీ శాస్త్రమయీ గుహాంబా గుహ్యరూపిణీ' అని తన వేయి నామాల్లో (137వ శ్లోకం) ఉందని కాబట్టి తనను ఆరాధిస్తే మరిక సరస్వతిని ఆరాధించనక్కర్లేదని ఆ లలితాంబికే చెప్పింది. ఇక, 'చదువు బాగా వచ్చాక కూడా ఆదాయం లేకపోతే ఈ లలితా నామాలు ఏం రక్షిస్తాయి?' అని బాధ పడనక్కర్లేదు. 'మహేశ్వరీ మహా దేవీ మహాలక్ష్మీ ర్మృడ ప్రియా' (53వ శ్లోకం) ఉంది. "మేము కొన్ని తరాల నుంచి పార్వతీ దేవిని ఆరాధిస్తే తప్ప ఏ కార్యానికీ పసుపు దంచనైనా దంచబోమ"ని ఎవరైనా అడిగితే... 'పార్వతీ పద్మనయనా పద్మరాగ సమప్రభా' అంటూ పార్వతి కూడా తనలో అంతర్లీనంగా ఉన్న రూపమేనని గుర్తించాలని చెబుతోంది లలితమ్మ. "మేము పూర్తిగా విష్ణు భక్తులం. మా పెద్దలు కూడా నారాయణుణ్ణే సేవించండి, పొరపాటున కూడా లలితా నామాలు చదవవద్దని మమ్మల్ని శాసించారని అన్నారనుకోండి... 'గోప్త్రీ గోవింద రూపిణీ' (63వ శ్లోకం) అనే ఆధారం ఉంది... ఆ నారాయణుడు కూడా లలితాంబ రూపమేనని. 'శైవ విధానాన్ని పాటించే మేము ఉమాదేవి ఆరాధకులం, ఆ ఉమా నామాలు ఎక్కడున్నాయి?" అని కంగారు అవసరం లేదు. ఉమాదేవి కూడా లలితా రూపాల్లో ఒకటేనంటూ 'ఉమా శైలేంద్ర తనయా గౌరీ గంధర్వ సేవితా' (126వ శ్లోకం) అనే సాక్ష్యం ఉంది. ఉద్యోగం, ధనాదాయం లేని వారు లలితా దేవిని పూజిస్తే అవి ఎలా లభిస్తాయనే ప్రశ్నకు 'రాజ్యలక్ష్మీ కోశనాథా చతురంగ బలేశ్వరీ' (135వ శ్లోకం) అనే ప్రమాణం ఉంది. 'బ్రహ్మోపదేశ సమయంలో చెప్పిన గాయత్రిని పఠించకపోతే ఎలా?' అనుకోనక్కర్లేదు. 'గాయత్రీ వ్యాహృతీ స్సంధ్యా ద్విజ బృంద నిషేవితా' (90వ శ్లోకం) అని అమ్మవారే స్వయంగా చెబుతోంది. లక్ష్మీ, సరస్వతుల్లో ఎవరిని ఎక్కువగా లలితాంబిక పరిగణిస్తోంది? (సచామర రమావాణీ సవ్య దక్షిణ సేవితా...) అమ్మవారికి కుడివైపున సరస్వతి, ఎడమవైపున లక్ష్మి వింజామరలు వీస్తూ కనిపిస్తున్నారు. కుడి ఎడమల్లో కుడికే ప్రాధాన్యం కాబట్టి సరస్వతే గొప్పదని అర్థమవుతోంది. అంటే ధనం కన్నా విద్యకు, జ్ఞానానికే ప్రాధాన్యం.

సర్వదేవతా సమూహ రూపం

"శ్రీ మహా విష్ణువు ప్రసిద్ధంగా దశావతారాలను, మొత్తం మీద 21 అవతారాలను ఎత్తాడు కదా! ఆ రాముణ్ణి, కృష్ణుణ్ణి, లక్ష్మీ నరసింహ స్వామిని... ఇలా వీరెవరినీ పూజించకుండా, లలితా నామాలను చదువుకుంటూ ఎలా కూర్చుంటాం?" అని అడిగితే 'కరాంగుళి నఖోత్పన్న నారాయణ దశాకృతిః' (32వ శ్లోకం) అని అమ్మ స్వయంగా చెబుతోంది. అంటే 'అమ్మ చేతి గోటి నుంచి పుట్టినవే నారాయణావతారాలన్నీ' అని అర్థం. అన్నిటికన్నా... 'శివుణ్ణి పూజించకుండా లలితా నామాల వెంట పడితే ఎలా?' అనుకోనక్కర్లేదు.' శ్రీ శివా శివ శక్త్యైక్య రూపిణీ' (183వ శ్లోకం) అని కనిపిస్తుంది లలితా సహస్ర నామాల చివరిలో. అంటే ఎందరెందరు స్త్రీ పురుష దేవతలు జగత్తును, దానిలో ఉన్న సర్వప్రాణులను రక్షించడానికి ఉన్నారో... ఆ అందరూ లలితలోనే ఉన్నారు. లలితాంబను ఆరాధిస్తే... మీరు ఎవరిని ఆరాధించదలచుకున్నారో వారందరూ ఆరాధనలు పొందినట్టే. 'లలిత సర్వదేవతా సమూహ రూపం' అని దీని అర్థం. ఈ నవరాత్రుల కాలంలో లలితా నామాలను 108 సార్లు పఠిస్తే వాంఛితాలు నెరవేరుతాయనేది శాస్త్ర వాక్యం.

• డాక్టర్ మైలవరపు శ్రీనివాసరావు
9866700425

విశేషం

వేదకాలం నుంచి విశ్వాన్ని ఆరాధించే సంప్రదాయం మనకు స్పష్టంగా కనిపిస్తుంది. ఈ విషయాన్ని ఋగ్వేదం 'ఓం తత్ సత్' అని చెబుతోంది. ప్రకృతి, సృష్టి, స్త్రీశక్తి కలిసి 'విశ్వశక్తి' అనే భావన ఏర్పడింది. ఆ భావనే తరువాతి కాలంలో దుర్గ, కాళి, పార్వతి, లక్ష్మి, సరస్వతి రూపాలలో అభివృద్ధి చెందింది. బతుకమ్మ పండుగ 'విశ్వశక్తి' ఆరాధనకు ప్రతీకగా నిలుస్తోంది.

విశ్వశక్తి బతుకమ్మ



బతుకమ్మ పండుగ శక్తి ఆరాధనకు సంబంధించినది. ఆదిమవాసుల ఆరాధన మూలాల్లోకి వెళితే... ఆదిమ రాతి యుగం నుంచే నాటి ప్రజలు సూర్యుడు, చంద్రుడు, అగ్ని, నీరు లాంటి ప్రకృత శక్తులను ఆరాధించేవారు. ఈ విధంగా విశ్వశక్తిని ఆరాధించడం నాగరికతతో సమానంగా అభివృద్ధి చెందింది. అన్ని నాగరికతలలోనూ విశ్వశక్తి ఆరాధన కనిపిస్తుంది. ప్రకృతి ఆరాధన, అగ్ని ఆరాధన, పూల ఆరాధన దీనిలో భాగంగా ఉండేవి. ఈ క్రమంలో 'జీవశక్తి' (బతుకు అమ్మ) అనే భావన ఏర్పడి, ఆ తరువాత అది బతుకమ్మ పండుగగా మారి ఉండవచ్చు.

ప్రకృతి, ఆరోగ్యం, ఆధ్యాత్మికతకు ప్రతీకలు

శక్తి ఆరాధనలో భాగంగా ఆదివాసులు గౌరమ్మ, గంగమ్మ, మైసమ్మ, పోలేరమ్మ తదితర దేవతలను పూజించేవారు. ఇవన్నీ వాస్తవానికి నేల తల్లికి, ప్రకృతి శక్తికి ప్రతీకలు. జానపదులు తమ ఆచారంలో భాగంగా... పూజ సమయంలో డప్పులు, తాళాలు వాయించడం, చప్పట్లు కొట్టడం లాంటి శబ్దాల ద్వారా శక్తిని కొలిచేవారు. సామూహికంగా గీతాలు పాడుతూ, వలయం వేసి నృత్యం చేస్తూ విశ్వశక్తిని స్తుతించేవారు. బతుకమ్మ పండుగ పూర్తి ఆచారాలను గమనిస్తే ఇవన్నీ కనిపిస్తాయి. బతుకమ్మ పండుగలో ఉపయోగించే పువ్వులు కూడా విశ్వశక్తికి ప్రతీకలే. ఆదిమవాసులు వాటిని కేవలం అందం కోసం కాకుండా ప్రకృతిశక్తి, ఆరోగ్యం, ఆధ్యాత్మికతలకు ప్రతీకలుగా పూజించారు. పసుపు రంగు కలిగిన తంగేడు పువ్వు సూర్యశక్తికి, జీవ ప్రకాశానికి ప్రతీక. గుమ్మడి జీవనాధారమైన ఆహారం కాబట్టి దాని పువ్వు పవిత్రమైనది. ఆహార భద్రత, జీవన స్థిరత్వం, పంటల శక్తికి ప్రతీక. ఇక బతుకమ్మలో ప్రధానంగా ఉపయోగించే బంతి పువ్వు... సృష్టి శక్తికి, పంటల సృష్టికి, దీర్ఘకాలం వాడిపోని పువ్వు కాబట్టి దీర్ఘాయుష్షుకు, స్థిరత్వానికి, శక్తి నిలకడకు ప్రతీక. బతుకమ్మలో ఉపయోగించే పూలలో చాలా వరకూ ఆదిమవాసులు అడవిలో లభించే ఔషధ గుణాలున్న గునుగు, గుమ్మడి, తంగేడు పూలను సేకరించి, దేవతకు సమర్పించేవారు.

బిందు రూపిణి

విశ్వానికి ఆది రూపం బిందువు. బిందువును సృష్టికి మూలంగా పరిగణిస్తారు. బతుకమ్మను పువ్వులతో పొరలుగా పేర్చి, చివరిలో చిన్న పువ్వు లేదా గుమ్మడి పువ్వు లేదా గౌరమ్మను బిందువులా ఉంచుతారు. అది జీవన శక్తి కేంద్రం, విశ్వశక్తికి బిందువు ప్రతీక. అందుకే బతుకమ్మను శ్రీచక్రంతో పోలుస్తారు. శ్రీచక్రంలో ఉన్న బిందువును విశ్వశక్తి కేంద్రంగా భావిస్తారు. విజ్ఞాన దృష్టితో చూస్తే బిందువును శక్తి కేంద్రంగా కూడా భావించవచ్చు. విశ్వంలో శక్తి అంతా ఒకే కేంద్రీకృత బిందువులో ఉందని ఆధునిక సైన్స్ కూడా చెబుతోంది. బతుకమ్మ కూడా శక్తి కేంద్రీకృత బిందు రూపమే. పూలతో అల్లిన రూపం పై నుంచి చూస్తే... బతుకమ్మ గుండ్రని బిందువులా కనిపిస్తుంది. మధ్యలో జీవన శక్తిని సూచించే పూలు ఉంచుతారు. ఒక బిందువు విస్తరించి విశ్వం అవుతుంది. తిరిగి అదే బిందువులో లీనమవుతుంది. బతుకమ్మ పూలను ఒక్కొక్కటీ జోడించి గోపురంలా పేర్చుతారు. చివరకు ఆ పూలన్నీ నీటిలో కలిసిపోయి, రేపటి పునఃసృష్టికి మూలం అవుతాయి. బతుకమ్మ పువ్వుల పుట్టుక, వికాసం, వాడిపోవడం, చివరకు లీనం కావడం... ఇదంతా జీవన చక్రాన్ని సూచిస్తుంది.

ద్రవిడ సంస్కృతి మూలాలు

ద్రవిడ సంస్కృతి దక్షిణ భారతదేశంలో ఏర్పడిన అత్యంత ప్రాచీన సంస్కృతుల్లో ఒకటి. ఇది కేవలం భాష, సంప్రదాయాలనే కాదు, మానవ జీవన విధానాన్ని, ఆచారాలను, ఆరాధనా విధానాలను సూచిస్తుంది. పోచంపల్లి, నాగార్జున కొండ, పిఠాపురం, ధూళికట్ట లాంటి ప్రదేశాల్లో దొరికిన ఆదిమ రాతియుగం, కొత్త రాతియుగం నాటి అవశేషాలు ద్రవిడ సంస్కృతి మూలాలను చూపిస్తున్నాయి. మాతృదేవతా పూజ ద్రవిడుల ప్రధాన ఆరాధన. 'బతుకమ్మ' అంటే 'జీవించి ఉండు తల్లి' అని అర్థం. ఇది మాతృశక్తి ఆరాధన. ప్రతి గ్రామంలో, ప్రతి ఇంటిలో మాతృదేవత... బతుకమ్మ రూపంలో పూజలు అందుకుంటుంది. బతుకమ్మ పండుగలో... గునుగు, బంతి, చామంతి, తంగేడు, గున్నెమల్లె లాంటి పూలను ఉపయోగిస్తారు. ద్రవిడ సంప్రదాయంలో ఇది ప్రకృతి శక్తి పూజకు ప్రతీక. బతుకమ్మ పండుగ కోసం పూల సేకరణ మొదుకొని బతుమ్మను సాగనంపేవరకూ ప్రతిదీ ప్రకృతి ఆరాధనతో ముడిపడి ఉంది. అలాగే బతుకమ్మ పాటల్లో అమ్మవారి శక్తిని, ప్రకృతిని వర్ణించడం, గ్రామ సంప్రదాయాలు, పాడి పంటల ఆనందం, బలి అయిన స్త్రీల చరిత్రలు, బతుకమ్మ పుట్టుపూర్వోత్తరాల కథల్లాంటివి ఉంటాయి. గ్రామీణ మహిళలు తమ స్వానుభవంతో మౌఖికంగా ఈ పాటలు అల్లుకొని, చప్పట్లు కొడుతూ, బతుకమ్మ చుట్టూ తిరుగుతూ ఆశువుగా పాడుకుంటారు. ద్రవిడ సంస్కృతిలో సృష్టికి మూలం స్త్రీశక్తి అనే భావన ఉంది. బతుకమ్మ పండుగలో అది కొనసాగుతోంది. బతుకమ్మను స్త్రీశక్తికి ప్రతీకగా, ముగ్గురమ్మల మూలపుటమ్మగా కొలుస్తారు. ఈ పండుగలో మహిళల భాగస్వామ్యమే ఎక్కువ. కాలక్రమేణా ఎన్ని మార్పులు చోటు చేసుకున్నప్పటికీ, బతుకమ్మ పండుగకు మూలమైన విశ్వశక్తి ఆరాధన, ద్రవిడ సంస్కృతి మూలాలు బలంగా నిలిచే ఉన్నాయి. ఇంతటి ఘనమైన ఈ వేడుకలపై ఆధునిక పోకడలు రుద్దకుండా... ప్రాచీన సంస్కృతి మూలాలను కాపాడుకుందాం.

• డాక్టర్ శారదా హన్మాండ్లు, 9912275801

పది వేల మంది మహిళలతో బతుకమ్మ

» ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చెయ్యండి: మంత్రులు

హైదరాబాద్, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): ప్రపంచదేశాలను ఆకర్షిస్తూ, గిన్నిస్ రికార్డు సాధనే లక్ష్యంగా ఈ నెల 29న సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించ తలపెట్టిన బతుకమ్మ వేడుక విజయవంతం అయ్యేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చెయ్యాలని రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, ధనసరి అనసూయ(సీతక్క) అధికారులను ఆదేశించారు. ఈ మేరకు బతుకమ్మ ఉత్సవాల ఏర్పాట్లపై మంత్రులు జూపల్లి, సురేఖ, సీతక్క కలిసి సచివాలయంలో గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. ఈ నెల 27న ట్యాంక్‌బండ్‌పై నిర్వహించనున్న బతుకమ్మ కార్నివాల్, 28న బైక్, సైకిల్ ర్యాలీలు, 29న సరూర్‌నగర్‌స్టేడియంలో 63 అడుగుల ఎత్తయిన బతుకమ్మ వద్ద 10 వేల మంది మహిళలతో తలపెట్టిన కార్యక్రమాలను ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందన్నారు. సరూర్‌నగర్ స్టేడియంలో గిన్నిస్ రికార్డు లక్ష్యంగా వేడుక చేస్తున్నందున పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు.

రచయిత వెంకట్ గౌడ్ కన్నుమూత



హైదరాబాద్ సిటీ/హైదరాబాద్, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): ప్రత్యేక తెలంగాణ ఉద్యమకారుడు, కవి, రచయిత కొంపెల్లి వెంకట్ గౌడ్ (48) ఇకలేరు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన గురువారం విద్యానగర్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. వెంకట్ స్వస్థలం ఉమ్మడి నల్గొండ జిల్లా మునగాల మండలం కలుకోవ గ్రామం. నల్గొండలోని నాగార్జున ప్రభుత్వ కళాశాలలో డిగ్రీ, కాకతీయ విశ్వవిద్యాలయంలో ఎంఏ ఇంగ్లిష్ పూర్తిచేశారు. నీలగిరి సాహితీ సమావేశాల ప్రభావంతో కవిత్వం రాశారు. ప్రత్యేక తెలంగాణ, బహుజన చైతన్యమే లక్ష్యంగా పలు రచనలు చేశారు. ఆ క్రమంలోనే సర్దార్ సర్వాయి పాపన్న జీవిత చరిత్ర రాశారు. తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్‌తో సంభాషణ 'వొడువని ముచ్చట', నీటిపారుదల రంగ నిపుణుడు ఆర్.విద్యాసాగర్ రావు ఇంటర్వ్యూ 'ఆలోచనలు', బొమ్మగాని ధర్మభిక్షంతో ముచ్చట తదితర పుస్తకాలను వెలువరించారు. నోముల సత్యనారాయణ జీవితానుభవాలు 'నోముల సర్ అన్‌టోల్డ్ లెసన్స్' సంకలనం తీసుకురావడంలోనూ ముఖ్యపాత్ర వహించారు. వెంకట్ గౌడ్ మృతికి మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, సాహితీవేత్తలు అంబటి సురేంద్ర రాజు, నందిని సిధారెడ్డి, సాంస్కృతిక ఉద్యమకారుడు భూపతి వెంకటేశ్వర్లు తదితరులు సంతాపం ప్రకటించారు.

సీపీఐ జాతీయ కార్యవర్గంలో రాష్ట్రానికి సముచిత స్థానం

» సీపీఐ జాతీయ కార్యదర్శిగా పల్లా
» తిరిగి పార్టీ ప్రధాన కార్యదర్శిగా రాజా
» జాతీయ కార్యవర్గంలోకి కూనంనేని, పశ్యపద్మ

సీపీఐ జాతీయ సమితిలో తెలంగాణకు సుముచిత స్థానం లభించింది. చండీగఢ్‌లో ఈ నెల 21 నుంచి 25 వరకు జరిగిన సీపీఐ 25వ జాతీయ మహాసభలో నల్లగొండ జిల్లాకు చెందిన పల్లా వెంకటరెడ్డిని జాతీయ కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఏఐఎస్ఎఫ్ నుంచి ప్రస్థానం ప్రారంభించి జాతీయ కార్యదర్శి స్థాయికి ఎదిగిన పల్లా వెంకటరెడ్డి.. 2004లో మునుగోడు ఎమ్మెల్యేగా గెలుపొందారు. సీపీఐ జాతీయ కార్యవర్గానికి రాష్ట్ర కార్యదర్శి కూనంనేని, రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్యపద్మ తిరిగి ఎన్నికయ్యారు. సీపీఐ సెంట్రల్ కంట్రోల్ కమిషన్ చైర్మన్‌గా కె. నారాయణ, సభ్యులుగా ఎండీ యూసఫ్ ఎన్నికయ్యారు. సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా డీ. రాజా తిరిగి ఎన్నికయ్యారు. అమర్‌జిత్ కౌర్, గిరీష్ శర్మలతోపాటు 11 మందితో జాతీయ కార్యదర్శి వర్గం, 31 మందితో జాతీయ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

బతుకమ్మ కుంట వద్ద బతుకమ్మ ఆట!

కబ్జాలు, పిచ్చిమొక్కలతో నిండిన ఆ కుంటకు జీవంపోసిన హైడ్రా

» రూ.7.15 కోట్లతో పునరుద్ధరణ పనులు
» నేడు ప్రారంభించనున్న సీఎం

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): కబ్జాలతో కుచించుకుపోయి.. ముళ్లకంపలు, పిచ్చి మొక్కలతో నిండిపోయి ఒకప్పుడు అది జలకళతో ఉట్టిపడిన కుంట అని చెబితే ఏమాత్రం నమ్మలేని స్థితి నుంచి ఆ కుంట మళ్లీ జీవం పోసుకుంది. కబ్జాలతో విస్తీర్ణం తగ్గినా మరింత నష్టం జరకుండా హైడ్రా ఊపిరిపోయడంతో జలకళతో పూర్వవైభవం సంతరించుకుంది. ఇదంతా బాగ్‌అంబర్‌పేటలోని బతుకమ్మ కుంట గురించే. గ్రామ సర్వే నంబర్ 563లో 1962-63 రెవెన్యూ రికార్డుల ప్రకారం 14.06 ఎకరాల విస్తీర్ణంలో బతుకమ్మ కుంట ఉండేది. బఫర్ జోన్‌లతో కలిపి ఆ విస్తర్ణం 16.13 ఎకరాలు. అయితే రానురాను ఆక్రమణలతో కుంట 5.15 ఎకరాలకు కుచించుకుపోయింది. ఆ భూమి కూడా తన దేనంటూ కొందరు కోర్టుకెక్కారు. ప్రభుత్వ విభాగాల రికార్డుల ఆధారంగా వినిపించిన వాదనలను పరిగణనలోకి తీసుకున్న కోర్టు.. ఆ స్థలం ప్రైవేటు వ్యక్తులదనే వాదనను తోసిపుచ్చుతూ సర్కారుకు అనుకూలంగా తీర్పు వెలువరించింది. అనంతరం రూ.7.15 కోట్లతో కుంట పునరుద్ధరణ పనులను హైడ్రా పూర్తి చేసింది. కుంట చుట్టూ వాకింగ్ ట్రాక్.. పిల్లల ఆట స్థలం.. పర్యాటక ప్రియులు సరదాగా కబుర్లు చెప్పుకునేలా కుర్చీలు, ఇతరత్రా ఏర్పాట్లతో పిక్నిక్ స్పాట్‌లా మార్చింది.. తాజాగా బోటింగ్ కూడా ఏర్పాటు చేశారు. సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన బతుకమ్మకుంటను శుక్రవారం సాయంత్రం 6 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా అక్కడ బతుకమ్మ వేడుకల నిర్వహణకూ ఏర్పాట్లు చేశారు.



ఇక గ్రూప్-2,3 భర్తీపై దృష్టి!

(మొదటిపేజీ తరువాయి)

గ్రూప్-3 నోటిఫికేషన్‌లోని 1365 పోస్టుల భర్తీపై దృష్టిపెట్టింది. ఈ పరీక్షలు ఇప్పటికే పూర్తయ్యాయి. ఫలితాలు ప్రకటించారు. ప్రక్రియ ప్రస్తుతం ధ్రువీకరణ పత్రాల పరిశీలన దశలో ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో నిర్వహించిన అన్ని పరీక్షలు నోటిఫికేషన్ తర్వాత పూర్తిచేసేందుకు ఏపీపీఎస్సీకి కనీసం మూడేళ్ల సమయం పట్టింది. 1984లో నోటిఫికేషన్ జారీచేయగా.. పరీక్షలన్నీ పూర్తిచేసి నియామకపత్రాలు అందుకునేందుకు మూడేళ్లు పట్టింది. 1987లో విధుల్లో చేరారు. ఆ తర్వాత 1989లో ఇచ్చిన నోటిఫికేషన్‌తో పరీక్ష రాసిన అభ్యర్థులు 1994లో కొలువుల్లో చేరారు. మళ్లీ 15 ఏళ్ల తర్వాత 2004లో ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చింది. అప్పుడు ప్రక్రియ కాస్త వేగంగా జరిగింది. మూడేళ్లలో అంటే 2007లో నియామక పత్రాలు అందించారు. ఉమ్మడి రాష్ట్రంలో చివరిసారిగా 2011లో ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ సుదీర్ఘంగా సాగి 2018లో పూర్తయింది. ఉమ్మడి రాష్ట్రంలో గ్రూప్-1 చరిత్రలో ఎక్కువ సమయం తీసుకుంది అప్పుడే. అప్పుడు ఏడేళ్ల సమయం పట్టింది. తెలంగాణ ఏర్పాడ్డక బీఆర్ఎస్ హయాంలో తొలిసారి 2022లో వెలువడిన గ్రూప్-1 నోటిఫికేషన్ పేపర్ లీక్‌తో మధ్యలోనే రద్దయింది. ఆ తర్వాత గత కేసీఆర్ ప్రభుత్వం మరోసారి నిర్వహించినా బయోమెట్రిక్ నిర్లక్ష్యం, సవరణలపై కేసులతో గత ప్రభుత్వ కాలం ముగిసింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేశారు. ఫిబ్రవరి-2024లో గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదలచేసింది. మే, జూన్‌లో ప్రాథమిక పరీక్షలు నిర్వహించగా.. సెప్టెంబరు, అక్టోబరులో మెయిన్స్ నిర్వహించారు. ఈ ఏడాది మార్చి-10న ఫలితాలు ప్రకటించారు. ఫలితాలపై కొందరు అనుమానాలు వ్యక్తం చేస్తూ కోర్టును ఆశ్రయించడంతో ఏప్రిల్‌లో పూర్తి కావాల్సిన ప్రక్రియ ఐదు నెలలు ఆలస్యమైంది. బుధవారం మధ్యాహ్నం కోర్టు తీర్పు వచ్చిన 12 గంటల్లోపే తుది జాబితాను టీజీఎస్‌పీఎస్సీ ప్రకటించేసింది. గ్రూప్-1 నోటిఫికేషన్ ప్రకటించిన 7నెలల్లోపే ప్రాథమిక, ప్రధాన పరీక్షలను విజయవంతంగా నిర్వహించిన టీజీఎస్‌పీఎస్సీ 11నెలల్లోనే ఫలితాలను ప్రకటించింది. మొత్తంగా 19 నెలల్లో తుది జాబితా విడుదలచేసి ప్రక్రియను ముగించింది. గత నాలుగు దశాబ్దాల్లో నిర్వహించిన పరీక్షల్లో అత్యంత వేగంగా పూర్తయిన పరీక్ష ఇదే కావడం గమనార్హం.

రేపు గ్రూప్-1 అభ్యర్థులకు నియామక పత్రాలు

గ్రూప్-1 అభ్యర్థులకు శనివారం సీఎం రేవంత్‌రెడ్డి నియామక పత్రాలను అందజేస్తారని సీఎస్ రామకృష్ణారావు తెలిపారు. ఆ రోజు సాయంత్రం శిల్పకళా వేదికలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. దీనికి మంత్రులందరినీ ఆహ్వానిస్తున్నామని చెప్పారు. అభ్యర్థితో పాటు వారి కుటుంబం నుంచి ఇద్దరిని కార్యక్రమానికి అనుమతించాలని సూచించారు. కాగా, అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన శుక్రవారం జరగనుంది. ఎంపికైన అభ్యర్థులు సంబంధిత శాఖకు వెళ్లి ధ్రువపత్రాల పరిశీలనకు హాజరుకావాలని టీజీపీఎస్సీ కోరింది.

కాళేశ్వరంపై రంగంలోకి సీబీఐ!

(మొదటిపేజీ తరువాయి)

గతంలో కేసీఆర్ ప్రభుత్వం జీవో నంబర్ 51 ఇచ్చింది. ఒక్క కాళేశ్వరం కేసుకు మినహాయింపునిస్తూ ఇటీవల రేవంత్‌రెడ్డి సర్కారు జీవో 104ను విడుదల చేసింది. పీసీ ఘోష్ నివేదికపై అసెంబ్లీలో చర్చించిన తర్వాత సీబీఐ విచారణకు అప్పగిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించిన సంగతి తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వం నుంచి లేఖ అందినప్పటికీ దర్యాప్తు విషయంలో సీబీఐ అధికారికంగా ఎలాంటి జవాబు ఇవ్వలేదు. అయితే, సీబీఐ అధికారులు గురువారం ఈ కేసుకు సంబంధించిన సమాచారం కావాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు లేఖ రాసినట్లు సమాచారం. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ బ్యారేజీలకు సంబంధించి జాతీయ ఆనకట్టల భద్రత సంస్థ ఎన్‌డీఎస్ఏ, విజిలెన్స్ కమిషన్, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్, జస్టిస్ పీసీ ఘోష్ ఇచ్చిన నివేదికలను తమకు పంపించాలని లేఖలో కోరినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులతో సీఎస్ సమావేశం నిర్వహించనున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి ఎన్‌డీఎస్ఏ బృందం 2023లో సంఘటన స్థలాన్ని సందర్శించింది. అదే ఏడాది నవంబర్‌లో ఒక నివేదిక, గత ఏడాది మేలో మరో నివేదిక, ఈ ఏడాది ఏప్రిల్‌లో మూడో నివేదికను ఎన్‌డీఎస్ఏ రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చింది. ఆ తర్వాత విజిలెన్స్ విభాగం ఇచ్చిన నివేదికలో దాదాపు 50 మంది పాత్రపై స్పష్టమైన ఆరోపణలు ఉన్నాయి. పీసీ ఘోష్ నివేదికలోనూ ప్రాజెక్టు డిజైనింగ్ నుంచి నిధుల మంజూరు, కాంట్రాక్టుల్లో జరిగిన అవకతకవలను ప్రస్తావించారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఉన్న అన్ని నివేదికలు సీబీఐకి పంపించనున్నారు. విచారణ నివేదికల పత్రాలు అన్నీ అందిన తర్వాత సీబీఐ అధికారులు వాటిని పరిశీలిస్తారు. నేరాన్ని నిరూపించడానికి కావాల్సిన ప్రాథమిక సమాచారం నివేదికల్లో ఉందని భావిస్తే సీబీఐలోని న్యాయవిభాగం సలహా తీసుకుంటారు. వాళ్లు కూడా ఉందని చెబితే ప్రాథమిక విచారణ(పీఈ) ప్రారంభిస్తారు. కాళేశ్వరం కేసులో చాలామంది రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఐఏఎస్ అధికారులు, ప్రజా ప్రతినిధుల పాత్ర ఉన్న నేపథ్యంలో కేసులు నమోదు చేయాలంటే కేంద్రం అనుమతులూ అవసరం అవుతాయి. ఐపీసీ సెక్షన్లతో పాటు అవినీతి నిరోధకచట్టం కింద సైతం దర్యాప్తు ప్రారంభించడానికి కేంద్రం నుంచి అనుమతులు తీసుకున్న తర్వాతే సీబీఐ అధికారులు ముందుకు వెళ్లే అవకాశాలు కన్పిస్తున్నాయి. దర్యాప్తు ప్రారంభించడానికి కావాల్సిన చట్టపరమైన, సాంకేతిక అనుమతులు అన్నీ వచ్చాకే సీబీఐ కేసు నమోదు చేయవచ్చని తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల అవినీతిపై దర్యాప్తు చేసే అధికారం సీబీఐకు ఉండదు. సెక్షన్ 5 కింద కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వాల్సి ఉంటుంది. సీబీఐ దర్యాప్తుకు అనుమతి ఇస్తూ ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం సెక్షన్ 6 కింద ఆదేశాలు జారీ చేసింది. ఢిల్లీ పోలీసు చట్టం ఆధారంగా పనిచేసే సీబీఐ అన్ని రకాల అనుమతులు పొందిన తర్వాతే పూర్తి స్థాయి పని ప్రారంభిస్తుంది. ప్రజా ప్రతినిధులుగా ఉన్న కేసీఆర్, హరీశ్‌రావుల పేర్లు కూడా ఇందులో ఉన్నందున అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదుకు గవర్నర్ అనుమతిని సైతం సీబీఐ తీసుకోవాల్సి ఉంటుంది.

ఎన్వోసీ తెచ్చుకోండి... క్లియరెన్స్ ఇస్తాం

» 'సమ్మక్కసాగర్' ఇరిగేషన్ ప్రణాళికపై సీడబ్ల్యూసీ సంతృప్తి

» అన్ని అంశాలపై అనుమానాలు నివృత్తి చేసిన అధికారులు

హైదరాబాద్, న్యూఢిల్లీ, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): సమ్మక్కసాగర్(తుపాకులగూడెం) ప్రాజెక్టుకు సంబంధించి తెలంగాణ సమర్పించిన ఇరిగేషన్ ప్లానింగ్‌పై కేంద్ర జల సంఘం(సీడబ్ల్యూసీ) సంతృప్తి వ్యక్తం చేసింది. గురువారం న్యూఢిల్లీలో ఈ ప్రాజెక్టుపై సీడబ్ల్యూసీ సమావేశం జరిగింది. దీనికి తెలంగాణ నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, ఈఎన్‌సీ (జనరల్) మహ్మద్ అంజద్ హుస్సేన్, గోదావరి బేసిన్ డైరెక్టర్ సిద్ధాంతి సుబ్రహ్మణ్య ప్రసాద్, ములుగు చీఫ్ ఇంజనీర్ కుమార స్వామి.. సీడబ్ల్యూసీ మెంబర్ పైథాంకర్‌తో పాటు అన్ని విభాగాల డైరెక్టర్లు హాజరయ్యారు. సమ్మక్కసాగర్ ఎగువన ప్రాజెక్టుల వారీగా నీటి వినియోగం వివరాలు అందించాలని కోరగా అధికారులు సమర్పించారు. ప్రాజెక్టు కింద ఎస్ఆర్ఎస్పీ రెండో దశకు చెందిన 4.40 లక్షల ఎకరాలను స్థిరీకరించడంతో పాటు రామప్ప-పాకాల కింద 30 వేల ఎకరాలకు కొత్తగా సాగునీటిని అందించాలని నిర్ణయించుకున్నామని తెలంగాణ అధికారులు పేర్కొన్నారు. సీడబ్ల్యూసీ అధికారుల అనుమానాలన్నింటినీ నివృత్తి చేశారు. దీంతో... ఛత్తీస్‌గఢ్ నుంచి ఎన్వోసీ తెచ్చుకుంటే క్లియరెన్స్ ఇస్తామని, ఆ తర్వాత సాంకేతిక సలహా మండలి(టీఏసీ)నుంచి సాంకేతిక అనుమతి కూడా తీసుకోవచ్చని సీడబ్ల్యూసీ అధికారులు స్పష్టం చేశారు.

'స్థానికం'.. సర్వం సిద్ధం.. నేడు జీవో జారీ!

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధమైంది. బీసీలకు 42% రిజర్వేషన్లను కల్పిస్తూ ప్రభుత్వం విడుదల చేయనున్న ప్రత్యేక ఉత్తర్వులు మినహా మిగతా వ్యవహారమంతా దాదాపు పూర్తయింది. శుక్రవారం ఏ క్షణమైనా జీవో వెలువడే అవకాశాలు ఉన్నాయని ప్రభుత్వ వర్గాల సమాచారం. రాష్ట్రవ్యాప్తంగా వార్డు సభ్యుల నుంచి జెడ్పీ చైర్‌పర్సన్ వరకు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కేటాయించే స్థానాలు, ఆయా సామాజికవర్గాల శాతాన్ని బట్టి రిజర్వేషన్లు ఇప్పటికే ఖరారయ్యాయి. ప్రభుత్వం జీవో విడుదల చేయగానే ఆ వివరాలతో గెజిట్ ప్రచురించనున్నారు. మరోవైపు స్థానిక ఎన్నికల నిర్వహణకు అవసరమైన కసరత్తు దాదాపు పూర్తయింది. పంచాయతీరాజ్ శాఖ క్షేత్రస్థాయిలో జిల్లా పరిషత్ ముఖ్య అధికారులు, జిల్లా పంచాయతీ అధికారులతో సంప్రదింపులు చేస్తోంది. ఎన్నికల విధుల్లో పాల్గొనే రిటర్నింగ్ అధికారుల నుంచి చెక్‌పోస్టుల వరకు అన్నింటినీ ఎంపీడీవోలు ఖరారు చేశారు. గురువారం రాత్రే పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులకు పంపారు. ఇక క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బంది ఎవరూ సెలవులు తీసుకోవద్దనే సూచన కూడా వెళ్లినట్టు సమాచారం. అయితే మొదట ఎంపీటీసీలు, జెడ్పీటీసీలకా.. లేక పంచాయతీలకు ఎన్నికలు నిర్వహిస్తారా అన్నదానిపై స్పష్టతరాలేదు.

సర్కారు చేతికి మెట్రో!

(మొదటిపేజీ తరువాయి)

మార్గం సుగమం అవుతుంది. ఒకప్పుడు దేశవ్యాప్తంగా మెట్రో రైలు నెట్‌వర్క్ పొడవులో రెండో స్థానంలో ఉన్న హైదరాబాద్ నేడు తొమ్మిదో స్థానానికి దిగజారింది. నగర విస్తరణ, పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం రెండోదశ కింద 2ఏ, 2బి పేరుతో 8 మార్గాలతో కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది. మొత్తం 163 కిలోమీటర్ల అదనపు మెట్రో నెట్‌వర్క్ ఏర్పాటుపై కేంద్రంతో పలు దఫాలుగా చర్చలు జరిపింది. ఈ ప్రతిపాదనలపై కేంద్రం అభ్యంతరం వ్యక్తం చేసింది. రెండో దశ పనులను రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుండగా, మొదటి దశను ఎల్ అండ్ టీ నిర్మించి నిర్వహిస్తోంది. రెండు దశల ప్రాజెక్టుల సమన్వయం కోసం ఎల్ అండ్ టీతో రాష్ట్ర ప్రభుత్వానికి కలిసి పని చేయడం మీద పక్కా విధివిధానాలతో ఒక ఒప్పందం(డెఫినిటివ్ అగ్రిమెంట్) ఉండాలని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. రెండో దశ పనుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి ఏర్పాటుచేసే జాయింట్ వెంచర్‌లో భాగస్వామి కావాలని కూడా ఎల్ అండ్ టీని కేంద్రం ఆహ్వానించింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన రెండోదశ ప్రాజెక్టులో భాగస్వామిగా ఉండలేమని ఎల్ అండ్ టీ స్పష్టం చేసింది. డెఫినిటివ్ అగ్రిమెంట్‌పై సంతకం చేయలేమని తేల్చిచెప్పింది. ఎల్‌టీ-ఎంఆర్‌హెచ్-ఎల్‌లో ఉన్న తమ వాటాను రాష్ట్ర ప్రభుత్వం లేదా కేంద్ర ప్రభుత్వం కొనుక్కుంటానంటే విక్రయించడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించింది.

రెండో దశలో ఉంటే బాగుండేది

ఈ పరిణామాల నేపథ్యంలో మెట్రో రైలు విస్తరణపై గత ఏడాది నవంబరు నుంచి కొనసాగుతున్న ప్రతిష్టంభనను తొలగించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నతాధికారులతో కలిసి ఎల్ అండ్ టీ సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.ఎన్.సుబ్రహ్మణ్యన్‌తో గురువారం భేటీ అయ్యారు. రెండో దశలో కూడా ఎల్ అండ్ టీ భాగస్వామిగా కొనసాగితే బాగుంటుందని ముఖ్యమంత్రి సూచించారు. ఈ తరహా వ్యాపారాల నుంచి ఎల్ అండ్ టీ తప్పుకుందని, అందువల్ల రెండో దశ మెట్రో పనుల్లో భాగస్వామిగా ఉండలేమని సుబ్రహ్మణ్యన్ స్పష్టం చేశారు. అయితే, రెండో దశను తాము నిర్మించుకుంటామని, రెండు దశల మధ్య సమన్వయం కోసం డెఫినిటివ్ అగ్రిమెంట్‌పై సంతకం చేయాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ ఒప్పందంలో ఆదాయం, ఖర్చులను పంచుకోవాలనే అంశాలు ఉన్నాయని, దీనిపై కేంద్ర ప్రభుత్వ సూచనలు కూడా ఉన్నాయని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. ఆదాయం పెరగకపోవడం, నిర్వహణభారం పెరగడంపై ఇప్పటికే ఆందోళనతో ఉన్నామని, ఇలాంటి పరిస్థితుల్లో రెండో దశతో కలిసి నడిచే ఒప్పందంపై సంతకం చేయడానికి తాము సిద్ధంగా లేమని ఎల్ అండ్ టీ సీఎండీ తేల్చిచెప్పారు. ఇదే తరుణంలో తొలిదశలో తమకున్న 90 శాతం వాటాను రాష్ట్ర ప్రభుత్వానికి విక్రయించేందుకు సిద్ధంగా ఉన్నామని మరోసారి గుర్తు చేశారు. దీంతో తొలి దశ ప్రాజెక్టును పూర్తిగా స్వాధీనం చేసుకొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం సుముఖత తెలిపింది. ఈ సందర్భంగా తొలిదశ ప్రాజెక్టు పరిధిలో ఉన్న ఆస్తులు, అప్పులపై చర్చించారు. రూ.13 వేల కోట్ల అప్పు మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించాలని, తమ వాటా కింద రూ.5,900 కోట్లు చెల్లించాలని సుబ్రహ్మణ్యన్ కోరారు. గత ప్రభుత్వ హయాంలో 2022 జూలై 22న కుదిరిన ఒప్పందం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం రూ.3000 కోట్లు చెల్లించాలని, అందులో ఇంకా రూ.2,100 కోట్లు ఎల్ అండ్ టీకి చెల్లించలేదని గుర్తు చేశారు.

ముందే చెప్పిన ఆంధ్రజ్యోతి

మెట్రో రైల్ నుంచి ఎల్ అండ్ టీ అవుట్ అని ఆంధ్రజ్యోతి ముందే చెప్పింది. వెళ్లిపోతామంటే ప్రభుత్వమే తీసుకునే యోచనలో ఉందని తెలుపుతూ ఈ నెల 18న ఆంధ్రజ్యోతి కథనం ఇచ్చింది. ఎల్ అండ్ టీతో చర్చల అనంతరం ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంతో ఆంధ్రజ్యోతి కథనం అక్షర సత్యమని స్పష్టమైంది.

రూ.2 వేల కోట్లతో డీల్

రెండో దశ ప్రాజెక్టుకు కేంద్రం నుంచి అనుమతులు పొందడం కోసం మొదటి దశ ప్రాజెక్టును స్వాధీనం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. తొలిదశ ప్రాజెక్టు అప్పు 13 వేల కోట్లు తన మీద వేసుకొని, ఎల్ అండ్ టీ ఈక్విటీ వాటా కింద చెల్లించాల్సిన మొత్తంలో 2,000 కోట్లు చెల్లించేందుకు ప్రభుత్వం ముందుకొచ్చింది. త్వరలోనే చట్టపరమైన ఒప్పందం ద్వారా మెట్రో నిర్వహణ ప్రభుత్వ పరిధిలోకి రానుంది. ఇందుకు సంబంధించి రుణాలు ఇచ్చిన బ్యాంకులు, ఎల్ అండ్ టీ ఒప్పందాలపై న్యాయపరమైన చిక్కులన్నీ తొలిగిన తరువాత ప్రభుత్వ నిర్వహణలోకి వచ్చే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. అలాగే, తొలిదశ ప్రాజెక్టులో భాగంగా ప్రభుత్వం మెట్రో నిర్వహణ చేపట్టిన సంస్థకు 260 ఎకరాల భూమిని కేటాయించింది. ఈ భూమిని లీజు ప్రాతిపదికన వాణిజ్య అవసరాలకు వినియోగించుకునేలా ఒప్పందం ఉంది. ప్రభుత్వమే మెట్రో నిర్వహణ చేపట్టే అవకాశం ఉన్నందున భూములను విక్రయించడం ద్వారా కూడా నిధులు సమకూర్చుకునేందుకు వెసులబాటు ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వ నిర్వహణలోకి వచ్చిన తరువాత మొదటి దశ నిర్వహణ బాధ్యతలను పూర్తి స్థాయిలో ప్రభుత్వమే నిర్వహిస్తుందా? లేక మరేదైనా సంస్థతో ఒప్పందం చేసుకుంటుందా? అనే అంశంపైనా అధికారుల్లో చర్చ జరుగుతోంది.

మద్యం దుకాణాలకు.. నేటి నుంచే దరఖాస్తులు

» నోటిఫికేషన్ విడుదల చేసిన సర్కారు

హైదరాబాద్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో మద్యం దుకాణాల నిర్వహణకోసం ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. 2025 డిసెంబరు 1 నుంచి 2027 నవంబర్ 30 వరకు రెండేళ్ల వ్యవధికి సంబంధించి మద్యం దుకాణాల అనుమతుల కోసం మార్గదర్శకాలను ఆబ్కారీ శాఖ గురువారం జారీ చేసింది. మద్యం దుకాణాలకు శుక్రవారం నుంచి అక్టోబరు 18 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. ఆ నెల 23న లాటరీ పద్ధతిలో దుకాణాలను కేటాయిస్తారు. ప్రభుత్వం మొత్తం 2,620 మద్యం దుకాణాలకుగాను.. 15శాతం దుకాణాలను గౌడ సామాజిక వర్గానికి, 10శాతం ఎస్సీలకు, 5శాతం ఎస్టీలకు రిజర్వు చేసింది. ఈసారి దరఖాస్తు రుసుమును రూ.3 లక్షలుగా నిర్ణయించింది. ప్రస్తుతం కొనసాగుతున్న 2,620 దుకాణాల గడువు నవంబరు 30తో ముగుస్తుంది. డిసెంబరు 1 నుంచి కొత్త దుకాణాల నిర్వహణ మొదలవుతుంది.

మద్యం దుకాణాలకు లైసెన్సు ఫీజు ఇలా..

2011 జనాభాలెక్కల ప్రకారం 5వేల వరకు జనాభా ఉన్నప్రాంతంలో దుకాణానికి రూ.50 లక్షలు.. 5వేల నుంచి 50 వేల జనాభా ఉన్న చోట రూ.55 లక్షలు.. 50వేల నుంచి లక్షలోపు జనాభా ఉన్న ప్రాంతాల్లో రూ.60 లక్షలు లైసెన్సు ఫీజు చెల్లించాలి. లక్ష నుంచి 5 లక్షల జనాభా ఉండే ప్రాంతాల్లో రూ.65 లక్షలు, 5లక్షల నుంచి 20 లక్షల జనాభా ఉండే ప్రాంతాల్లో రూ.85 లక్షలు, 20లక్షల పైన జనాభా ఉండే ప్రాంతాల్లో రూ.కోటీ 10 లక్షలు వార్షిక ఫీజుగా చెల్లించాలి. జీహెచ్ఎంసీ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు.. జిల్లాల్లో ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకు మద్యం దుకాణాల నిర్వహణకు అనుమతిస్తారు. దుకాణాల రిజర్వేషన్‌కు సంబంధించి కుల ధ్రువీకరణ పత్రాన్ని దరఖాస్తుకు జత చేయాలి. అందుబాటులో లేని వారు స్వీయ హామీ కత్తు కింద దరఖాస్తు చేసుకోవచ్చు.

రాష్ట్రంలో 69 శాతం రిజర్వేషన్లు

(మొదటిపేజీ తరువాయి)

తమిళనాడు ప్రభుత్వం గురువారం రాత్రి నిర్వహించిన భారీ సభకు సీఎం రేవంత్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా తమిళనాడు సీఎం స్టాలిన్‌తో కలిసి 'తమిళ్ పుదల్వన్', 'పుదుమై పెన్' పథకాల విస్తరణను లాంఛనంగా ప్రారంభించారు. 'వణక్కం' అంటూ ఈ సభలో ప్రసంగించిన సీఎం రేవంత్.. ఈ కార్యక్రమానికి తనని ఆహ్వానించిన స్టాలిన్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కరుణానిధి ఆలోచనల్ని అమలు చేస్తున్న స్టాలిన్‌ను అభినందిస్తున్నట్లు తెలిపారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి కామరాజ్ అమలు చేసిన పథకాలను దివంగత ప్రధాని ఇందిరాగాంధీ అనుసరించారని గుర్తు చేసిన రేవంత్.. కామరాజర్ తమిళనాడులో అమలు చేసిన విద్యావిధానాన్ని యావద్దేశం అనుసరిస్తోందని తెలిపారు. మధ్యాహ్న భోజన పథకం మొట్టమొదటిసారిగా తమిళనాడులోనే అమలు చేశారని, ఆ తర్వాతే దక్షిణభారతదేశంలోని రాష్ట్రాలు అనుసరించాయని పేర్కొన్నారు. తమిళనాడు ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న 'సీఎం అల్పాహార పథకం' కార్యక్రమం తన హృదయాన్ని తాకిందని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి తెలంగాణలోనూ ఆ పథకాన్ని అమలు చేస్తామని ప్రకటించారు.

స్థానిక ఎన్నికల్లో ఓబీసీలకు 42% రిజర్వేషన్లు

సామాజిక న్యాయం అమలులో తమిళనాడు-తెలంగాణ మధ్య సారూప్యతలున్నాయన్న సీఎం రేవంత్.. కరుణానిధి స్ఫూర్తిగా తెలంగాణలో గణనీయంగా రిజర్వేషన్లు అమలు చేయబోతున్నామని వివరించారు. రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓబీసీలకు 42శాతం, ఎస్సీ, ఎస్టీలకు 27 శాతం కలిపి మొత్తం 69 శాతం రిజర్వేషన్లు ఇవ్వబోతున్నట్లు ప్రకటించారు. కాగా, తమ ప్రభుత్వం విద్యారంగానికి ఎనలేని ప్రాధాన్యం ఇస్తోందన్నారు. తెలంగాణలో విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి కోసం 'యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీని పీపీపీ విధానంలో ఏర్పాటు చేశామని తెలిపారు. రాష్ట్రంలోని వంద నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. టాటా కంపెనీ భాగస్వామ్యంతో తెలంగాణలో ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేస్తున్నామన్నారు. తమిళనాడు-తెలంగాణ మధ్య సాంస్కృతిక, స్నేహ సంబంధాలు కొనసాగాలని కోరుకుంటున్నానని పేర్కొన్న సీఎం రేవంత్... తెలంగాణ స్పోర్ట్స్ యూనివర్సిటీలో తమిళ విద్యార్థులు, కోచ్‌లకు కూడా అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. 56 అంగుళాల ఛాతీ(ప్రధాని మోదీ), కేంద్ర మంత్రి అమిత్ షాతో ఏం ప్రయోజనం లేదన్న సీఎం రేవంత్.. ఒలింపిక్స్‌లో భారత్‌కు బంగారు పతకాలు సాధించి పెట్టే బాధ్యతను తెలంగాణ-తమిళనాడు తీసుకుంటాయని పేర్కొన్నారు. అనేక విద్యా సంస్థలు కలిగిన తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాలు దేశానికి రోడ్ మ్యాప్ ఇవ్వనున్నాయని రేవంత్ రెడ్డి తెలిపారు. పోరాటాల ద్వారా ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రాన్ని.. ఉద్యమ స్ఫూర్తితో, రాహుల్‌గాంధీ ప్రతినిధిగా సీఎం రేవంత్ అన్ని రంగాల్లో ముందంజలో ఉంచారని స్టాలిన్ కొనియాడారు. తమిళనాట మహిళలకు అమలు చేస్తున్న 'వెలుగుబాట పయనం' లాగే తెలంగాణలో 'మహాలక్ష్మి పథకం' ద్వారా మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణిస్తున్నారని, ఆ విధంగానే ఆ రాష్ట్రంలో అమలు చేసే మంచి పథకాలను తమిళనాట అమలు చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు.



లబ్ధిదారులకు కార్డులు అందజేస్తున్న స్టాలిన్, రేవంత్



స్వచ్ఛతా హై సేవలో కెనరాబ్యాంకు సీఎండీ సత్యనారాయణరాజు

పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

» కెనరాబ్యాంకు సీఎండీ సత్యనారాయణరాజు

బెంగళూరు, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని కెనరాబ్యాంకు చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కే సత్యనారాయణ రాజు అభిప్రాయపడ్డారు. స్వచ్ఛతా హై సేవా పిలుపులో భాగంగా గురువారం బనశంకరి బీడీఏ కాంప్లెక్స్ ప్రాంగణంలో శ్రమదానం చేశారు. కెనరాబ్యాంకు ప్రధాన కార్యాలయంతోపాటు నగరపరిధిలోని బ్యాంకుశాఖల ఉద్యోగులు 250మందికిపైగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ ప్రధానమంత్రి స్వచ్ఛతా పిలుపు మేరకు సమాజంలో చైతన్యం తీసుకురావాలనే స్వచ్ఛతా హై సేవా నిర్వహిస్తున్నామన్నారు. భారత్ అతిపెద్ద ఆర్థికదేశంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఈ దశలో ఆర్థికతలో సాధనే కాకుండా సంపూర్ణ ఆరోగ్యం కీలకమన్నారు. అందుకే కెనరాబ్యాంకు ఓ పోరాటంలాగా స్వచ్ఛతా హై సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

ఆలయ భూములకు 'హైడ్రా' రక్షణ!

(మొదటిపేజీ తరువాయి)

పాలైనట్టు అంచనా. ఈ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించిన దేవాదాయ శాఖ అధికారులు.. ఇప్పటివరకు 3వేల ఎకరాలకుపైగా దేవాదాయ భూములు, స్థలాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ క్రమంలోనే గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఆలయాల భూముల పరిరక్షణ బాధ్యతను హైడ్రాకు అప్పగించాలనే ప్రతిపాదన తెరపైకి వచ్చింది. దీనిపై దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, హైడ్రా కమిషనర్ రంగనాథ్, అధికారులు సచివాలయంలో సమావేశమయ్యారు. అన్యాక్రాంతమైన ఆలయ భూములు, పరిరక్షణకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. విలువైన దేవాదాయ భూములు ఆక్రమణకు గురవుతున్నాయని, వాటి రక్షణకు హైడ్రా సాయం కావాలని రంగనాథ్‌ను మంత్రి కోరారు. ప్రభుత్వ అనుమతి లేనిదే హైడ్రా నేరుగా జోక్యం చేసుకునే అవకాశం లేదని మంత్రికి హైడ్రా కమిషనర్ రంగనాథ్ వివరించారు. దీనితో హైదరాబాద్‌లో ఆలయ భూముల పరిస్థితిని, హైడ్రా సేవల అవసరాన్ని సీఎం రేవంత్‌రెడ్డికి వివరించేందుకు మంత్రి సిద్ధమైనట్టు తెలిసింది. సీఎం ఆమోదం రాగానే హైడ్రా రంగంలోకి దిగనుంది.

దేశీ సిమ్యులేటర్లు.. రక్షణ రంగంలో మైలురాయి!

టీ-వర్క్స్ వేదికగా ఉత్పత్తి.. ధర తక్కువ, నాణ్యత ఎక్కువ.. ఫైటర్ జెట్ సిమ్యులేటర్ దిగుమతి చేసుకుంటే 50 కోట్లు

» దేశీయంగా రూ.25-30 కోట్లకే తయారీ.. నవ శకానికి నాంది

» ఇంజనీర్లను ప్రశంసించిన ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్, సెప్టెంబర్ 25(ఆంధ్రజ్యోతి): ఇప్పటి వరకు డ్రోన్లు, క్షిపణులు, విమానాల విడిభాగాలు, ఇతర రక్షణరంగ ఉత్పత్తుల తయారీలో దేశానికి అగ్రగామిగా నిలిచిన హైదరాబాద్.. ఇప్పుడు యుద్ధ విమానాల శిక్షణకు అవసరమైన ఫ్లైట్ సిమ్యులేటర్‌ల తయారీకి కూడా వేదిక కానుంది. రాష్ట్ర ప్రభుత్వ అధీనంలోని టీ-వర్క్స్ వేదికగా యుద్ధ విమానాల ఫ్లైట్ సిమ్యులేటర్ల ఉత్పత్తి జరగనుంది. ఎయిర్ ఫోర్స్, నేవీ యుద్ధ విమానాల పైలట్ల శిక్షణ కోసం అవసరమయ్యే లెవెల్-డి ఫుల్ ఫ్లైట్ సిమ్యులేటర్లను ఇప్పటి దాకా అమెరికా, యూరప్ దేశాల నుంచి భారత్ దిగుమతి చేసుకుంటోంది. ఈ ఉత్పత్తులు హైదరాబాద్‌లోనే జరగనుండటంతో ఇక ఆ అవసరం ఉండదు. పైగా మనదేశమే అగ్రదేశాలకు ఎగుమతి చేయగలిగే పరిస్థితులు ఏర్పడనున్నాయి. ఎయిర్ ఫోర్సులో పైలట్లుగా ఎంపికైన అభ్యర్థులకు మొదట ఫ్లైట్ సిమ్యులేటర్లలో శిక్షణనిస్తారు. విమానం ఎగిరేలా కృత్రిమ వాతావరణాన్ని సృష్టించే సిమ్యులేటర్లు నిజంగా ఎయిర్ క్రాఫ్ట్‌ను గాలిలో నడిపిన అనుభూతిని, అనుభవాన్ని ఇస్తాయి. కాక్ పిట్‌లో కూర్చుని బయటి నుంచి ట్రెయినర్లు ఇచ్చే సూచనల ప్రకారం ఎలక్ట్రానిక్ వ్యవస్థను పైలట్లు నియంత్రించాల్సి ఉంటుంది. విమానం టేకాఫ్, ల్యాండింగ్, తలకిందులుగా ఎగరడం లాంటి అన్ని రకాల విన్యాసాల శిక్షణ ఈ సిమ్యులేటర్ ద్వారానే పైలట్లకు లభిస్తుంది.

ఇన్నోవేషన్స్ ఫర్ డిఫెన్స్ ఎక్సలెన్స్‌తో దేశీ సంస్థ ఒప్పందాలు

యాక్సియల్ ఏరో ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ ఈ సిమ్యులేటర్ల తయారీకి అన్ని అనుమతులు సాధించి, ఉత్పత్తి కూడా మొదలు పెట్టి కొత్త శకానికి నాంది పలికింది. వచ్చే మూడేళ్లలో ఐదు సిమ్యులేటర్లను సరఫరా చేయడానికి రక్షణ మంత్రిత్వ శాఖ నెలకొల్పిన ఇన్నోవేషన్స్ ఫర్ డిఫెన్స్ ఎక్సలెన్స్‌తో ఒప్పందాలు కుదుర్చుకుంది. ప్రస్తుతం మన ఎయిర్‌ఫోర్స్ దిగుమతి చేసుకుంటున్న ఒక్కో ఫైటర్ జెట్ సిమ్యులేటర్ ఖరీదు రూ.50 కోట్ల దాకా ఉండగా, యాక్సియల్ ఏరో సంస్థ మాత్రం రూ.25-30 కోట్లకే అందజేయనుంది. టీ-వర్క్స్‌లో పరిశోధనలు సాగిస్తున్న ఈ సంస్థ ఎయిర్‌ఫోర్స్, నేవీ అవసరాలకు తగిన విధంగా ఫ్లైట్ సిమ్యులేటర్లను తయారు చేయడానికి సర్వం సిద్ధం చేసుకుంది. ఇటీవల టీ-వర్క్స్‌ను సందర్శించిన ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దాదాపు రెండు గంటల సేపు పరిశోధనల పురోగతిని పరిశీలించి, ఇంజనీర్లతో సమీక్ష నిర్వహించారు. తక్కువ సమయంలో క్లిష్టమైన పరిశోధనలను పూర్తి చేసి ఈ ఆర్డర్లు సాధించినందుకు ఆ సంస్థ యాజమాన్యాన్ని, ఇంజనీర్లను, సిబ్బందిని మంత్రి ప్రశంసించారు. సాధ్యమైనంత త్వరలో అత్యాధునిక సిమ్యులేటర్లను రూపొందించి హైదరాబాద్ కీర్తిని జెట్ వేగంతో గగన తలానికి తీసుకెళ్లాలని సూచించారు.

దేశీ సిమ్యులేటర్ల ప్రత్యేకతలు

ఈ సిమ్యులేటర్ల మరో ప్రత్యేకత ఏమిటంటే దిగుమతి చేసుకునే వాటికంటే అత్యుత్తమ ప్రమాణాలు కలిగి ఉంటాయి. యాక్సియల్ ఏరో రూపొందిస్తున్న సిమ్యులేటర్లు 360 డిగ్రీల మేర తిరగ గలిగే స్విావర్లు ప్లాట్ ఫామ్‌ను కలిగి ఉంటాయి. దీని వల్ల యుద్ధ క్షేత్రంలో శత్రువుకు దొరకకుండా తప్పించుకునేందుకు ఫైటర్ జెట్లను నడిపించే పైలట్లు అనుసరించే విన్యాసాలన్నీ ఇందులో సాధ్యమవుతాయి. సిమ్యులేటర్ల వాణిజ్య ఉత్పత్తి ప్రారంభమైతే, విడిభాగాలు అందించే అనుబంధ పరిశ్రమలు కూడా పుట్టుకొస్తాయి. భవిష్యత్తులో హైదరాబాద్ ఫ్లైట్ సిమ్యులేటర్లకు ఉత్పత్తి కేంద్రంగా నిలుస్తుంది.

చిత్రజ్యోతి ★ SINCE 1965 ★

పోరాట ఘట్టాలు ప్రత్యేకాకర్షణగా



మలయాళ దర్శకుడు డాక్టర్ ప్రగబల్ తెరకెక్కిస్తున్న చిత్రం 'జాకీ'. యువన్ కృష్ణ, రిధాన్ కృష్ణన్, అమ్ము అభిరామి ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ప్రేమకృష్ణ దాస్, సీ ప్రేమదాస్ నిర్మిస్తున్నారు. మధురైలో సంప్రదాయంగా కొనసాగుతున్న పొట్టేలు పందేల చుట్టూ సాగే ఆసక్తికర కథాంశంతో ఈ చిత్రం తెరకెక్కుతోంది. చిత్రబృందం గురువారం ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ సందర్భంగా ప్రగబల్ మాట్లాడుతూ 'ఆసక్తికరమైన కథాంశంతో 'జాకీ' చిత్రాన్ని తెరకెక్కిస్తున్నా. ప్రేక్షకులను థ్రిల్ చేసేలా ఉంటుంది. పోరాట ఘట్టాలు చాలా బావుంటాయి. థ్రిల్లింగ్ అంశాలతో ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగే చిత్రం ఇది. పొట్టేలు పందేలు, పాత్రల భావోద్వేగాలు ఆకట్టుకుంటాయి. రియల్ లొకేషన్లలో సినిమాను చిత్రీకరించాం' అని చెప్పారు. ఈ చిత్రానికి సంగీతం: శక్తి బాలాజీ, సినిమాటోగ్రఫీ: ఉదయ్ కుమార్.

పవన్‌తో సినిమా ఆనందంగా ఉంది



- సుజీత్

'దాదాపు మూడేళ్ల ప్రయాణం. మొదటి రోజు నుంచి మమ్మల్ని సపోర్ట్ చేస్తూ, మా పక్కనే ఉంటూ మాకు కావాల్సినవన్నీ ఏర్పాటు చేసిన నిర్మాతలు డీవీవీ దానయ్య, కల్యాణ్ గారికి కృతజ్ఞతలు. అలాగే 'ఓజీ' కథకి ఇంతటి భారీతనం రావడానికి కారణమైన పవన్ కల్యాణ్‌కి కృతజ్ఞతలు. నేను ఆయన వీరాభిమానిని. 'జానీ' సినిమా సమయం నుంచి పవన్‌గారిని కలిస్తే చాలు అనుకునేవాడిని. అలాంటిది ఇప్పుడు ఆయనతో సినిమా చేయడం, దానికి బ్లాక్ బస్టర్ టాక్ రావడం చాలా ఆనందంగా ఉంది' అని అన్నారు దర్శకుడు సుజీత్. పవన్ కల్యాణ్ కథానాయకుడిగా ఆయన తెరకెక్కించిన 'ఓజీ' సినిమా గురువారం విడుదలైంది. ఈ సందర్భంగా చిత్రబృందం మీడియా సమావేశం ఏర్పాటు చేసింది. సంగీత దర్శకుడు తమన్ మాట్లాడుతూ 'విడుదలకు ముందు సినిమా పట్ల చాలా నమ్మకంగా ఉన్నాము. మా నమ్మకం నిజమైంది, విజయం సాధించిన తర్వాత భయం, బాధ్యత పెరిగాయి. 'ఓజీ' సినిమా మాది కాదు. దీన్ని ప్రేక్షకులు తమదిగా భావిస్తున్నారు. ఎక్కడ చూసినా 'ఓజీ' సందడే కనిపిస్తోంది. పవన్ కల్యాణ్ గారికి ఉండే పవర్ అది. 'వకీల్ సాబ్, భీమ్లా నాయక్, బ్రో, ఓజీ' ఇలా వరుసగా పవన్ కల్యాణ్ గారి సినిమాలకు పనిచేసే అవకాశం రావడం చిన్న విషయం కాదు' అని అన్నారు. డీవీవీ దానయ్య మాట్లాడుతూ 'పవన్ కల్యాణ్ గారి అభిమానులకు నచ్చే సినిమా అందించాలనే ఉద్దేశంతో ఎంతో శ్రద్ధతో ఈ సినిమా చేశాం. తమన్, నవీన్ నూలి, రవి చంద్రన్ ముగ్గురూ ఈ సినిమాకు మూడు స్థంభాల్లాంటి వారు. అభిమానుల స్పందన చూస్తుంటే చాలా సంతోషంగా ఉంది' అని అన్నారు.

ఏఐతో నా ఫొటోలు మార్ఫింగ్ చేస్తున్నారు




- ఢిల్లీ హైకోర్టులో నాగార్జున పిటిషన్
- వ్యక్తిగత హక్కులను కాపాడుతామన్న న్యాయస్థానం

కొన్ని వెబ్‌సైట్‌లు, సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు తన అనుమతి లేకుండా ఫొటోలు, వీడియోలు వాడుతూ దుర్వినియోగం చేస్తున్నాయని, పబ్లిసిటీ, పర్సనాలిటీ హక్కులకు రక్షణ కల్పించాలని కోరుతూ అక్కినేని నాగార్జున ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. కొందరు తన ఫొటోలను మార్ఫింగ్ చేసి, అసభ్యకరమైన కంటెంట్, లింక్‌లు సృష్టిస్తున్నారని, ఇది తన వ్యక్తిగత ప్రతిష్టకు తీవ్ర భంగం కలిగిస్తోందని ఆ పిటీషన్‌లో పేర్కొన్నారు. గురువారం ఆ పిటిషన్ జస్టిస్ తేజస్ కరియా సింగ్ ధర్మాసనం ఎదుట విచారణకు వచ్చింది. నాగార్జున తరపున న్యాయవాది ప్రవీణ్ ఆనంద్ వాదనలు వినిపించారు. దీనికి సంబంధించి 14 యూఆర్ఎస్ (యూనిఫాం రిసోర్స్ లొకేటరీ)లు కోర్టుకు సమర్పించారు. జస్టిస్ కరియా స్పందిస్తూ... 'మీ దగ్గరు యూఆర్ఎల్ ఉన్నాయి కదా? ఆ లింక్‌లను తొలగించమని వారికే చెప్పవచ్చు కదా?' అని ప్రశ్నించారు. తామిచ్చే ఆదేశాలతో ఎంత కాలం ఇలాంటివి ఆపగలమని వ్యాఖ్యానించారు. అలాగని, తామేమీ చూస్తూ ఊరుకోమని తెలిపారు. ప్రస్తుతం ఎఐ ఇంటర్నెట్‌లో భాగమైన తర్వాత పెద్ద సమస్యగా తయారైందని వ్యాఖ్యానించారు. నాగార్జున వ్యక్తిగత హక్కులకు భంగం కలగకుండా చూస్తామన్నారు. తక్షణమే ఆ లింకులను తొలగించాలని ఆయా యూట్యూబర్లు, కంటెంట్ క్రియేటర్లకు ఆదేశాలు జారీ చేశారు.

-న్యూఢిల్లీ, (ఆంధ్రజ్యోతి)

జటాధర తొలి గీతం



సుధీర్ బాబు, సోనాక్షి సిన్హా ప్రధాన పాత్రధారులుగా వెంకట్ కల్యాణ్, అభిషేక్ జైస్వాల్ తెరకెక్కిస్తోన్న పాన్ ఇండియా చిత్రం 'జటాధర'. జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా సమర్పిస్తున్న ఈ చిత్రాన్ని ఉమేశ్ కుమార్ బన్సల్, శివిన్ నారంగ్, అరుణ అగర్వాల్, ప్రేరణ అరోరా, శిల్పా సింగ్‌హల్, నిఖిల్ నందా నిర్మిస్తున్నారు. నవంబరు 7న తెలుగు, హిందీ భాషల్లో విడుదలకు సిద్ధమవుతోంది. తాజాగా మేకర్స్ ఈ చిత్రం నుంచి 'ఓం నమఃశివాయ్..' అంటే సాగే తొలి పాట సోల్ ఆఫ్ జటాధర ట్రాక్ ప్రోమోను విడుదల చేశారు. కాగా, ఈ సినిమాలో శిల్పా శిరోద్కర్ కీలక పాత్ర పోషిస్తున్నారు.

ఆసక్తిగా 'గోదారి గట్టుపైన'



సుమంత్ ప్రభాస్, నిధి ప్రదీప్, జగపతి బాబు ప్రధాన పాత్రధారులుగా నూతన దర్శకుడు సుభాష్ చంద్ర దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'గోదారి గట్టుపైన'. రెడ్ పప్పెట్ ప్రొడక్షన్స్ పతాకంపై అభినవ్ రావు నిర్మిస్తున్నారు. తాజాగా యూనిట్ ఈ చిత్రం నుంచి ఫస్ట్ గ్లింప్స్ రిలీజ్ చేసింది. లైట్ హౌస్ పైకి తన ప్రేమికురాలిని తీసుకెళ్లిన హీరో, గోదావరి సముద్రంలో కలసిపోయే అద్భుత దృశ్యం చూపించే సన్నివేశంతో వీడియో ప్రారంభమవుతుంది. 'మనుషులు కూడా భేదాభిప్రాయాలు లేకుండా ఒకటిగా కలిసిపోతే ఈ మత భేదాలు అనేవి ఉండవు కదా' అని సుమంత్ ప్రభాస్ పలికే సంభాషణలు ఆసక్తిగా ఉన్నాయి. కాగా, నిధి ప్రదీప్ ఈ చిత్రం ద్వారా కథానాయికగా పరిచయం అవుతున్నారు.

కార్మిక రాజ్య బీమా సంస్థ

(కార్మిక మరియు ఉపాధి మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం)

ప్రాంతీయ కార్యాలయం, 5-9-23, హిల్‌ఫోర్ట్ రోడ్, ఆదర్శ్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ - 500063

ఫోన్: 040-23232357/58/59, ఇ-మెయిల్ ఐడి: ins4.ts@esic.nic.in

క.రా.బీ.ని. ESIC

सत्यमेव जयते

ప్రకటన

కార్మిక రాజ్య బీమా చట్టం, 1948లోని సెక్షన్ల 45-A క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుని, జారీచేయబడిన C-18 నోటీసులకు సంబంధించి ప్రతీ కేసులో దిగువ తెలిపిన జాబితాలోని యజమాని(లు) సంబంధిత అధికారి సమక్షంలో హాజరు కావాలని ఇందుమూలముగా నోటీసులు ఇవ్వబడినవి.

క్ర. సం.	యజమాని కోడ్	ఫ్యాక్టరీ/Estt. పేరు & చిరునామా	యజమాని పేరు & చిరునామా	ప్రకటన తేది	ఎగవేత వ్యవధి	కాంట్రిబ్యూషన్ల క్లెయిమ్ మొత్తం
1	52000658130000699	మెస్సర్స్ థర్మోసెన్స్ ఇంజనీరింగ్ & క్యాలిబరేషన్ సర్వీసెస్ ఇ.నం. 918, పాత ఎంఐజి, బిహెచ్ఇఎల్ శేరిలింగంపల్లి, 500032	శ్రీ/శ్రీమతి ఎస్.రవీంద్రబాబు ఇ.నం918, పాత ఎంఐజి, బిహెచ్ఇఎల్, శేరిలింగంపల్లి, 500032	సి-18 అడ్‌హక్ తేది: 26-10-2023	10/18 నుండి 02/22	రూ. 1,93,867/-
2	52000569270000606	మెస్సర్స్ జి.నిరంజన్ ఇ.నం. 14-383, బిసి కాలనీ, బొల్లారం రామచంద్రాపురం, మెదక్ -502325	జి.నిరంజన్ ఇ.నం. 14-383, బిసి కాలనీ, బొల్లారం రామచంద్రాపురం, మెదక్ -502325	సి-18 (అడ్‌హక్) తేది: 11-05-2022	05/2017 నుండి 09/2021	రూ. 3,19,935/-
3	52000657240001018	మెస్సర్స్ పరమేశ్వర మ్యాన్ పవర్ కన్సల్టెన్సీ ఇ.నం. 4-11, బొల్లారం గ్రామం, జిన్నారం మండలం, పోచమ్మ బస్తీ దగ్గర, సంగారెడ్డి - 502235	శ్రీ/శ్రీమతి, ఎం.మురళి,ఇ.నం 4-11, బొల్లారం గ్రామం, జిన్నారం మండలం, పోచమ్మ బస్తీ దగ్గర, సంగారెడ్డి - 502235	సి-18 (అడ్‌హక్) తేది:28-02-2023	12/17 నుండి 03/22	రూ. 2,74,276/-
4	52000668480001102	మెస్సర్స్ హేమ ఫుడ్ & బేవరేజెస్, సిటీ గ్రాండ్ హోటల్ రామకృష్ణ టాకీస్ ఎదురుగా,రంగంపేట్, వరంగల్-506370	శ్రీ/శ్రీమతి పట్టేటి శ్రీనివాస్ రెడ్డి రామకృష్ణ టాకీస్ ఎదురుగా, రంగంపేట్, వరంగల్ - 506370	సి-18 (అడ్‌హక్) తేది:21-09-2023	08/18 నుండి 03/23	రూ. 4,35,724/-
5	52000569320001099	మెసర్స్ శ్రీ శ్రేయస్ ఎంటర్‌ప్రైజెస్, ఫ్లాట్ నం. 301, ప్లాట్ నం. 49, స్నితిక్ హైట్స్, గణేష్ నగర్ కాలనీ, వనస్థలిపురం హయత్ నగర్, హైదరాబాద్ - 500070	శ్రీ.వై.శ్యామ్ సుందర్ రెడ్డి, 3-13, మేడారం, రంగారెడ్డిగూడెం నల్గొండ - 508 266	సి-18 (అడ్‌హక్) తేది:28-10-2021	10/2016 నుండి 03/2021	రూ. 3,38,333/-
6	52000668640001099	మెసర్స్ ఎస్‌విఆర్ ఎంటర్‌ప్రైజెస్ ఇ.నం. 11-8-96/2/ఎ, పోచమ్మ బాగ్ సరూర్ నగర్ మండలం - 500035	శ్రీ/శ్రీమతి జి.శ్రీనివాస్ ఇ.నం. 2-3-64/16, అంబర్‌పేట, హైదరాబాద్, తెలంగాణ-500013	సి-18 (అడ్‌హక్) తేది:14-05-2024	04/19 నుండి 09/23	రూ. 2,58,143/-
7	52000569090000999	మెసర్స్ పెరుమాల ఇంజనీరింగ్ అండ్ కన్సల్టెన్సీ సర్వీసెస్, ప్లాట్ నం. 126, ఫ్లాట్ నం. 101, శ్రీ బాలాజీ నివాస్, మేడిపల్లి గ్రామం, ఘట్‌కేసర్ మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా - 500098	శ్రీ పి.రామేశ్వరయ్య మెసర్స్ పెరుమాల ఇంజనీరింగ్ అండ్ కన్సల్టెన్సీ సర్వీసెస్, ప్లాట్ నం. 126, ఫ్లాట్ నం. 101, శ్రీ బాలాజీ నివాస్, మేడిపల్లి గ్రామం, ఘట్‌కేసర్ మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా - 500098	సి-18 (అడ్‌హక్) తేది:05-04-2021	06/2016 నుండి 02/2021	రూ. 3,55,163/-
8	52000562640000999	మెసర్స్ జెఎస్ఎమ్ కాంట్రాక్టర్స్ ఇ.నం. 9-1-364/బి/64/1, చర్చ్ ఎదురుగా బాపూఘాట్, లంగర్‌హౌస్, హైదరాబాద్ - 500008	శ్రీగొల్లగూడ సుధాకర్ రెడ్డి 3-40/1, తంగడపల్లి, కెవి రంగారెడ్డి జిల్లా -501503	సి-18 (అడ్‌హక్) తేది:01-07-2022	09/2016 నుండి 03/2021	రూ. 4,12,434/-
9	52000580460000999	మెసర్స్ శ్రీ కన్సల్టెన్సీ సర్వీసెస్ ఇ.నం. 5-4-1/ఇ6, శివశక్తి నగర్, మేకలబండ రోడ్డు, మహబూబ్‌నగర్ - 509001	శ్రీ జి.కృష్ణమోహన్ హెచ్ ఇ.నం. 5-4-1/ఇ6, శివశక్తి నగర్, మేకలబండ రోడ్డు, మహబూబ్‌నగర్ - - 509001	సి-18 (అడ్‌హక్) తేది:09-05-2023	04/2018 నుండి 09/2022	రూ. 2,92,793/-
10	52000586240000999	మెసర్స్ ఆర్‌ఆర్ కన్‌స్ట్రక్షన్స్ 8-4-356/1, గణేష్ నగర్, కరీంనగర్ - 505001	శ్రీ వెంకట రవీందర్ రెడ్డి మూగుగంటి 8-4-356/1, గణేష్ నగర్, కరీంనగర్ - 505001	సి-18 (అడ్‌హక్) తేది:01-04-2021	02/2017 నుండి 09/2021	రూ. 6,84,915/-
11	52000561710000606	మెసర్స్ శిల్పా ఇండస్ట్రీస్ ప్లాట్ నం. 29/14ఎ, అంజనా కాంప్లెక్స్, సీతారాం నగర్, కుషాయిగూడ, హైదరాబాద్ - 500062	శ్రీ డి.వినోద్, 4-8/30, వెస్ట్ గాంధీనగర్, నాగారం, కీసర మండలం,కెవి రంగారెడ్డి జిల్లా-500083	సి-18 (అడ్‌హక్) తేది:02-08-2022	08/2017 నుండి 03/2022	రూ. 2,27,593/-
12	52000561270000999	మెసర్స్ సిరి కన్‌స్ట్రక్షన్స్ ఇ.నం. 14-5-173/1, విఠల్ నగర్, గోదావరి ఖని -505214	శ్రీ.కొత్త రాజిరెడ్డి, 9-5-261, విఠల్ నగర్, గోదావరి ఖని, రామగుండం కరీంనగర్ - 505214	సి-18 (అడ్‌హక్) తేది:13-08-2021	08/2016 నుండి 03/2021	రూ. 3,49,058/-
13	52000564230000999	మెసర్స్ శ్రీహరి సెక్యూరిటీ సర్వీసెస్ 8-2-293/50/ఎ/1, రోడ్ నం. 14, ఎస్‌వి నగర్, బంజారాహిల్స్, హైదరాబాద్ - 500034	శ్రీ బ్రిజ్‌భూషణ్ సింగ్ 8-2-293/50/ఎ/1, రోడ్ నం. 14, ఎస్‌వి నగర్, బంజారాహిల్స్, హైదరాబాద్ - 500034	సి-18 (అడ్‌హక్) తేది:01-11-2021	09/2016 నుండి 03/2021	రూ. 3,43,695/-
14	52000581200000999	మెసర్స్ సి.రిషి రెడ్డి - కాంట్రాక్టర్ 1-12/ఎ, గూపనపల్లి, నిజామాబాద్-503001	సి.రిషి రెడ్డి 1-12/ఎ, గూపనపల్లి, నిజామాబాద్-503001	సి-18 (అడ్‌హక్) తేది:03-02-2022	05/2017 నుండి 03/2021	రూ. 5,84,430/-
15	52000657530000912	మెసర్స్ మురళీధర్ గుప్తా బ్రహ్మాండ్లపల్లి ఇ.నం. 1-4-147/1, పాత మునిసిపాలిటీ ఆఫీస్, సూర్యాపేట - 508213	శ్రీ/శ్రీమతి మురళీధర్ గుప్తా బ్రహ్మాండ్లపల్లి ఇ.నం. 1-4-147/1,పాత మునిసిపాలిటీ ఆఫీస్, సూర్యాపేట - 508213	సి-18 (అడ్‌హక్) తేది:28-02-2023	12/17 నుండి 09/22	రూ. 3,22,823/-
16	52000657020000999	మెసర్స్ ఎం.రాజయ్య ఇ.నం. 7-20, భానూరు, పటాన్‌చెరు, సంగారెడ్డి జిల్లా - 502305	శ్రీ/శ్రీమతి మద్యగల్ల రాజయ్య ఇ.నం. 7-20, భానూరు, పటాన్‌చెరు, సంగారెడ్డి జిల్లా - 502305	సి-18 (అడ్‌హక్) తేది:26-10-2023	09/18 నుండి 03/23	రూ. 1,69,785/-
17	52000655670000999	మెసర్స్ రమణ టూర్స్ & ట్రావెల్స్ ఇ.నం. 13-124, వెంకటేశ్వర కాలనీ, పటాన్‌చెరు, సంగారెడ్డి జిల్లా - 502319	శ్రీ/శ్రీమతి వివి.రమణమూర్తి నాయుడు ఇ.నం. 13-124, వెంకటేశ్వర కాలనీ, పటాన్‌చెరు, సంగారెడ్డి జిల్లా-502319	సి-18 (అడ్‌హక్) తేది:18-08-2022	12/17 నుండి 07/21	రూ. 2,58,143/-
18	52000710850000999	మెసర్స్ కార్నర్ స్టోన్ ఎంటర్‌ప్రైజెస్ 4-8-82/6, మెయిన్‌రోడ్, భారత్ గ్యాస్ ఏజెన్సీ పైన, గోకుల్ హాస్పిటల్, సంగారెడ్డి జిల్లా - 502001	శ్రీ/శ్రీమతి డి.భాస్కర్ రావు 4-8-82/6, మెయిన్‌రోడ్, భారత్ గ్యాస్ ఏజెన్సీ పైన, గోకుల్ హాస్పిటల్, సంగారెడ్డి జిల్లా - 502001	సి-18 (అడ్‌హక్) తేది:16-03-2024	03/19 నుండి 09/23	రూ. 2,65,650/-
19	52000711810000999	మెసర్స్ బాబా ఇన్‌ఫ్రా, ప్లాట్ నం. 404,405 గోకుల్ నగర్, మల్లాపూర్, రంగారెడ్డి, తెలంగాణ - 500076	శ్రీ/శ్రీమతి మహ్మద్ అయూబ్ ఖాన్ ప్లాట్ నం. 404,405, గోకుల్ నగర్, మల్లాపూర్, రంగారెడ్డి, తెలంగాణ - 500076	సి-18 (అడ్‌హక్) తేది:05-02-2025	11/19 నుండి 09/24	రూ. 2,72,580/-
20	52000705110001015	మెసర్స్ శివం క్యాటరర్స్ & ఈవెంట్స్ విద్యాపతి కన్‌స్ట్రక్షన్స్, సర్వే నం. 816, కంది గ్రామం, కంది మండలం, సంగారెడ్డి, తెలంగాణ - 502285	శ్రీ జి.కోటిరెడ్డి విద్యాపతి కన్‌స్ట్రక్షన్స్, సర్వే నం. 816, కంది గ్రామం, కంది మండలం, సంగారెడ్డి, తెలంగాణ - 502285	సి-18 (అడ్‌హక్) తేది:30-01-2025	11/19 నుండి 09/24	రూ. 2,72,580/-
21	52000661890000999	మెసర్స్ ఉషశ్రీ ఫెసిలిటీస్ మేనేజ్‌మెంట్ ఇ.నం. 10,11,14, నిజాంపేట్, హైదర్‌నగర్ - 500090	శ్రీ/శ్రీమతి పరాస ప్రసాద్‌బాబు నం.ఎంఐజి144, కెపిహెచ్‌బి రోడ్ నం.1 ప్రైమ్ ఆసుపత్రి ప్రక్కన, కెబిబి బ్యాంక్ రోడ్ ప్రక్కన, హైదరాబాద్ - 500085	సి-18 (అడ్‌హక్) తేది:30-01-2024	02/19 నుండి 06/22	రూ. 1,01,929/-
22	52000705550000699	మెసర్స్ ప్రజ్వల్ కన్‌స్ట్రక్షన్స్ 6-37, మాడ్గుల్, సెయింట్ మేరీ స్కూల్ ఎదురుగా,మాడ్గుల్,రంగారెడ్డి-509327	శ్రీ బాడిగ శ్రీకాంత్ 8-7-93/ఎస్ఆ/131, ప్లాట్ నం. 131, సంతోషిమాత దేవాలయం దగ్గర, సరూర్‌నగర్ - 500035	సి-18 (అడ్‌హక్) తేది:24-04-2022	01/19 నుండి 03/21	రూ. 1,37,464/-
23	52000650960000999	మెసర్స్ ఎపిఎస్ ఎంటర్‌ప్రైజెస్ ఇ.నం. 2-3-214/5/ఎ, ఫ్లాట్ నం. 5 లోని భాగం, ఉప్పల్ గ్రామం, ఉప్పల్ మండలం, - 500039	శ్రీ/శ్రీమతి ఎస్‌వి అనుదేవన్ ఇ.నం. 2-3-214/5/ఎ,ఫ్లాట్ నం. 5 లోని భాగం, ఉప్పల్ గ్రామం, ఉప్పల్ మండలం, - 500039	సి-18 (అడ్‌హక్) తేది:01-04-2025	03/20 నుండి 03/23	రూ. 8,31,074/-
24	52000565310001099	మెసర్స్ నీలం ఇండస్ట్రియల్ సెక్యూరిటీ సర్వీసెస్, డి.నం. 3-82, తారా నగర్, శేరిలింగంపల్లి, హైదరాబాద్ - 500019	శ్రీ బి.రామ్‌కుమార్ డి.నం. 3-82, తారా నగర్, లింగంపల్లి, హైదరాబాద్ - 500019	సి-18 (అడ్‌హక్) తేది:01-11-2021	09/2016 నుండి 03/2021	రూ. 3,43,695/-
25	52000572840001001	మెసర్స్ పేరమోని వెంకటేష్ యాదవ్ ఇ.నం. 3-3/2, మామిడిపల్లి, సరూర్‌నగర్, హైదరాబాద్ - 500005	శ్రీ పి.వెంకటేష్ యాదవ్ ఇ.నం. 3-3/2,మామిడిపల్లి, సరూర్‌నగర్, హైదరాబాద్ - 500005	సి-18 (అడ్‌హక్) తేది:13-05-2022	03/2017 నుండి 09/2021	రూ. 3,49,950/-
26	52000575870000604	మెసర్స్ జె.లింగయ్య - కాంట్రాక్టర్ ఇ.నం. 10-4-202/6/ఎ/1, వావిలాలపల్లి కరీంనగర్ జిల్లా - 505001	శ్రీ జె.లింగయ్య ఇ.నం. 10-4-202/6/ఎ/1, వావిలాలపల్లి కరీంనగర్ జిల్లా - 505001	సి-18 (అడ్‌హక్) తేది:18-08-2022	08/2017 నుండి 03/2022	రూ. 8,22,051/-
27	52000576760000999	మెసర్స్ శ్రీ కృష్ణా సెక్యూరిటీ సర్వీసెస్ & హౌస్‌కీపింగ్, 5-8-403/9/ఎఫ్-31, నేతాజీనగర్, చిరాగ్ అలీ లైన్, చాపెల్‌రోడ్, ఆబిడ్స్, హైదరాబాద్ - 500001	శ్రీ బల్లుసింగ్ 5-8-403/9/ఎఫ్-31, నేతాజీనగర్, చిరాగ్ అలీ లైన్, చాపెల్‌రోడ్, ఆబిడ్స్, హైదరాబాద్ - 500001	సి-18 (అడ్‌హక్) తేది:10-03-2022	02/2017 నుండి 09/2021	రూ. 3,42,458/-
28	52000652940000912	మెసర్స్ షరాఫ్ & సన్స్ ఫిల్లింగ్ స్టేషన్స్ (భారత్ పెట్రోల్ పంప్), సర్వే నం. 148, న్యూ బైపాస్, పహాడీషరీఫ్ దర్గా రోడ్, సరూర్‌నగర్ మండలం, రంగారెడ్డి, తెలంగాణ - 500005	శ్రీ/శ్రీమతి మహ్మద్ అబ్దుల్ రహ్మాన్ ఇ.నం. 17-3-381/6, ఇమ్లిబన్, అలీనగర్, జామీన్ మసీదు దగ్గర, యాకుత్‌పురా, చార్మినార్, హైదరాబాద్ - 500023	సి-18 (అడ్‌హక్) తేది:24-08-2022	10/17 నుండి 03/22	రూ. 3,10,118/-
29.	52000666300001099	మెస్సర్స్ సాస్వామ్ట్ ఇన్‌ఫ్రాటెక్ ప్రైవేట్ లిమిటెడ్.ఇ.నంప్లాట్ నం. 105ఎ లక్ష్మివాణి టవర్స్,మల్లయ్య టవర్, రాంబాగ్ ఎదురుగా, అత్తాపూర్, 500048	శ్రీ/శ్రీమతి సిద్దాపురం స్వరాజ్యలక్ష్మి ఇ.నం. 4692/3/2, తేజస్వినగర్ కాలనీ,శ్రీనికేత అత్తాపూర్ సమీపాన, హైదరాబాద్ తెలంగాణ 500480	సి-18 అడ్‌హక్ నుండి తేది:27.12.2023	10/18 నుండి 03/23	రూ. 2,75,468/-
30	52000660740001099	మెస్సర్స్ భవానీ ఎలక్ట్రికల్స్ ఇ.నం. 8-4-17/113, సాయిరాం నగర్, చంపాపేట్, సరూర్‌నగర్-500079	శ్రీ/శ్రీమతి మన్‌దీప్ పటేల్ ఇ.నం. 8-4-17/113, సాయిరాం నగర్, చంపాపేట్, సరూర్‌నగర్-500079	సి-18(అడ్‌హక్) తేది:17.04.2023	02/18 నుండి 06/22	రూ. 5,87,895/-
31	52000661990001001	మెస్సర్స్ భ్రమరాంబ మల్లికార్జున ఎంటర్‌ప్రైజెస్ ఇ.నం. 12-7-72/2,,ముష్కిపేట్ మూసాపేట,బాలానగర్, రంగారెడ్డి 500018	శ్రీమతి/శ్రీ మామిళ్ల లలిత ఎల్ఐజి 547 భరత్‌నగర్, మూసాపేట బాలానగర్	1) సి-18(అడ్‌హక్ తేది:31.08.2023 2)సి-18(అడ్‌హక్) తేది:31.08.2023	1)11/18 నుండి 11/21 2)07/22 నుండి 009/22	రూ. 1,35,828/- రూ. 9702/-
32	52000662120000999	మెస్సర్స్ మహ్మద్ అష్రఫ్ ఖాద్రీ ఇ.నం. 1-7-62, రిసల, ముషీరాబాద్, హైదరాబాద్ - 500020	శ్రీ/శ్రీమతి. ఖాద్రీ మహ్మద్ అష్రఫ్ ఇ.నం. 1-7-62, రిసల, ముషీరాబాద్, హైదరాబాద్ - 500020	సి-18 (అడ్ హక్) తేది:20.02.2024	01/19 నుండి 09/23	రూ. 2,80,665/-
33	52000665020001001	మెస్సర్ శ్రీ లక్ష్మి ఎలక్ట్రికల్స్ ఇ.నం. 290/సి, బికెగూడ, ఎస్సార్‌నగర్-500032	శ్రీ/శ్రీమతి సొంతం వినోద్ కుమార్ రెడ్డి ఇ.నం.ఇ.నం. 290/సి,	సి-18 (అడ్ హక్) తేది:09.05.2023	02/18 నుండి 02/22	రూ. 2,75,468/-
34	52000662900000699	మెస్సర్స్ శ్రీ బాలాజీ ఫ్యాబ్రికేషన్ ఇ.నం. 29-39, సాయిబాబానగర్, ఐడిఎ, జీడిమెట్ల కుత్బుల్లాపూర్, మండలం -500055	శ్రీ/శ్రీమతి సాహు పవన్‌కుమార్ 29-39, సాయిబాబానగర్, ఐడిఎ, జీడిమెట్ల కుత్బుల్లాపూర్, మండలం -500055	సి-18 (అడ్ హక్) తేది:13.03.2024	01/19 నుండి 09/23	రూ. 5,61,330/-
35	52000574070001401	మెస్సర్ శ్రీ వెంకటేశ్వర నర్సింగ్ హోమ్ నవాబ్‌పేట రోడ్, వేదగిరికాలేజ్, గ్రౌండ్ ఫ్లోర్, కొందుర్గు,మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ 509207	శ్రీ ఎస్.లక్ష్మణ్, మెస్సర్స్ వెంకటేశ్వరనర్సింగ్ హోమ్, నవాబ్‌పేట రోడ్, వేదగిరికాలేజ్, గ్రౌండ్ ఫ్లోర్,కొందుర్గు,మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ 509207	సి-18 (అడ్ హక్) తేది:18.08.2022	05/2017 నుండి 03/2022	రూ. 4,51,952/-
36	52000573340000999	మెస్సర్స్ బ్లూస్టార్ మ్యాన్‌పవర్ ఏజెన్సీ, సర్వేనం. 133/సి, ఫ్లాట్ నం. 303, రంగనాథం రెసిడెన్సీ, ప్రశాంతినగర్, దీప్తిశ్రీనగర్, మియాపూర్. 500049	శ్రీమతి ఉమారాణి , సర్వేనం. 133/సి, ఫ్లాట్ నం. 303, రంగనాథం రెసిడెన్సీ, ప్రశాంతినగర్, దీప్తిశ్రీనగర్, మియాపూర్. 500049	సి-18 (అడ్ హక్) తేది:29.03.2022	01/2017 నుండి 09/2021	రూ. 3,49,965/-
37	52000570790001099	మెస్సర్స్ ఎస్‌బి ఇంటీరియల్ డిజైనర్, 8-1-68/ఎ/21, వినాయక్‌నగర్, గోల్కొండ, షేక్‌పేట్,హైదరాబాద్-500008	శ్రీ బనిట స్విన్, 8-1-68/ఎ/21, వినాయక్‌నగర్, గోల్కొండ, షేక్‌పేట్,హైదరాబాద్-500008	సి-18 (అడ్ హక్) తేది:02.02.2022	11/2016 నుండి 03/2021	రూ. 3,32,970/-
38	52000708790001008	మెస్సర్స్ ట్రీయస్ టెక్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఎసీఇ రత్న పెరల్ అపార్ట్‌మెంట్స్ రాక్‌టౌన్‌కాలనీ,నాగోల్-500027	శ్రీ/శ్రీమతి శ్రీనివాస్‌రావు వేమూరి మెస్సర్స్ ట్రీయస్ టెక్ సొల్యూషన్స్ ప్రైవేట్ ఫ్లాట్ నం. 508,ప్లాట్ నం. 271-276, 3-12-92, ఎసీఇ రత్న పెరల్ అపార్ట్‌మెంట్స్, 8వ క్రాస్, రోడ్ నం. 2, రాక్‌టౌన్ కాలనీ, నాగోల్ హైదరాబాద్,తెలంగాణ-500068	సి-18 (అడ్ హక్) తేది:02.04.2025	03/20 నుండి 04/24	రూ. 157080/-
39	52000573590001099	మెస్సర్స్ నిరజహార ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ సర్వే నం. 425/ఎ1,ఏఏ1,426/ఎ1, కొత్తూరు గ్రా॥ ములుగు (మం), సిద్దిపేట మెదక్-509228	శ్రీమతి విద్యారాణి, సర్వే నం. 425/ఎ1, ఏఏ1,426/ఎ1, కొత్తూరు గ్రా॥ ములుగు (మం), సిద్దిపేట మెదక్- 509228	సి-18 (అడ్ హక్) తేది:11.04.2023	01/2018 నుండి 03/2022	రూ. 2,87,595/-
40	52000617600001302	మెస్సర్స్ వివేకానంద మోడల్ స్కూల్, శివానగర్, వరంగల్ 506002,	శ్రీ పాలరాపు సుమన్, సి/ఓ (మెస్సర్స్ వివేకానంద మోడల్ స్కూల్, శివానగర్, వరంగల్ 506002,) మొబైల్ నం. 9885777211	సి-18 (అడ్ హక్) తేది:13.05.2022	03/2017 నుండి 09/2021	రూ. 3,30,349/-
41	52000565270001002	మెస్సర్స్ యాతి ఫైర్ సెఫ్టీ ఇంజనీర్స్, ఇ.నం. 8-1-111/1, రోడ్ నం. 4,రాఘవేంద్ర నగర్, నిర్మలనగర్,కర్మన్‌ఘాట్, సరూర్‌నగర్, హైదరాబాద్-500079	శ్రీ భాస్కర్ భానాపూరం,ప్లాట్ నం. 20 మల్లికార్జుననగర్, పాత చైతన్య స్కూల్ సమీపాన, ఫిర్జాదిగూడ, ఉప్పల్,హైదరాబాద్ -500039	సి-18 (అడ్ హక్) తేది:13.08.2021	09/2016 నుండి 03/21	రూ. 4,81,173/-
42	52000570200001101	మెస్సర్స్ శ్రీ రాఘవేంద్ర హోటల్, ప్లాట్ నం. 108, డిఫెన్స్‌కాలనీ, సైనిక్‌పురి, సికింద్రాబాద్ -500087	శ్రీ జి.శివ ప్లాట్ నం. 108,డిఫెన్స్‌కాలనీ, సైనిక్‌పురి, సికింద్రాబాద్ -500087	సి-18 (అడ్ హక్) తేది:11.08.2022	05/2017 నుండి 03/22	రూ. 3,47,655/-
43	52000571030000503	మెస్సర్స్ ఎస్.ఎస్.ఇంజనీరింగ్ & రోలింగ్ షట్టర్స్, ఇ.నం. 22-103/3/1, ఫేజ్-iv ఐడిఎ, జీడిమెట్ల,హైదరాబాద్-500055	శ్రీమతి కవిలవాయి యశోద, ఇ.నం. 5-12-143, న్యూ లాల్‌బహదూర్‌నగర్, హనుమాన్ టెంపుల్, సమీపాన, ఐడిఎ, జీడిమెట్ల,కుత్బుల్లాపూర్, కెవి రంగారెడ్డి -500055	సి-18 (అడ్ హక్) తేది:13.05.2022	12/2016 నుండి 09/2021	రూ. 3,55,328/-
44	52000571060000999	మెస్సర్స్ శ్రీభో గ్రూప్, ఫ్లాట్ నం. 1, ప్లాట్ నం. 106&107, కృష్ణా అపార్ట్‌మెంట్, మధవపురి, కాలనీ,సైనిక్‌పురి, సికింద్రాబాద్-500094	శ్రీ రాజేశ్వర్‌రావు సున్నెంపుడి, ఫ్లాట్ నం. 1 ప్లాట్ నం. 106&107, కృష్ణా అపార్ట్‌మెంట్, మధవపురి,కాలనీ,సైనిక్‌పురి, సికింద్రాబాద్-500094	సి-18 (అడ్ హక్) తేది:18.08.2022	05/2017 నుండి 03/2022	రూ. 3,47,655/-
45	52000664980001099	మెస్సర్స్ సూర్య సోలార్ ఎనర్జీ సిస్టమ్స్,ఇ.నం. ఎల్ఐజి బి-272, డా॥ఎఎస్‌రావునగర్,ఈసిఐఎల్ హైదరాబాద్-500062	శ్రీ/శ్రీమతి కుమ్మరి దేవమరియమ్మ,ఇ.నం. 6-501, ద్వారకానగర్, చింతల్,కుత్బుల్లాపూర్ హైదరాబాద్-500055	సి-18 (అడ్ హక్) తేది:26.11.2022	02/18 నుండి 03/2022	రూ. 2,38,508/-
46	52000664970001001	మెస్సర్స్ సర్వీసెస్ కంపెనీ, ఇ.నం. 1-4-160/141, జెబి కాలనీ, సైనిక్‌పురి, మల్కాజిగిరి, హైదరాబాద్-500094	శ్రీ/శ్రీమతి అడిదాల సమర్ జోశ్వా ఇ.నం. 1-206, జ్యోతినగర్, బాలాజీనగర్, కాప్రా మేడ్చల్, మల్కాజిగిరి-500087	సి-18 (అడ్ హక్) తేది:09.05.2023	02/18 నుండి 03/2022	రూ. 2,74,189/-
47	52000662720001018	మెస్సర్స్ Ms G2s ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ సర్వీసెస్, ఫ్లాట్ నం. 15, ఫ్లాట్ నం. 102, ఇన్నర్ టవర్స్, బృందావన్ కాలనీ, ఏఎస్‌రావు నగర్, మేడ్చల్ తెలంగాణ-500062	శ్రీ/శ్రీమతి ఎస్.రమేష్, ఫ్లాట్ నం. 15, ఫ్లాట్ నం. 102, ఇన్నర్ టవర్స్, బృందావన్ కాలనీ,ఏఎస్‌రావు నగర్, మేడ్చల్ తెలంగాణ -500062	సి-18 (అడ్ హక్) తేది:03.04.2024	01/19 నుండి 09/2023	రూ. 2,80,665/-
48	52000661540000999	మెస్సర్స్ Acturum ఇంజనీరింగ్ & కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ ప్లాట్ నం. 3,4,9 &10,4వ అంతస్తు, వైష్ణవి తన్మయి ప్లాజా, గచ్చిబౌలి 500032	శ్రీ/శ్రీమతి కంచర్ల వరుణ్ , ఫ్లాట్ నం. 135 డూప్లెక్స్ 1, అత్తసిగ్ ఆబోడ్, గచ్చిబౌలి హైదరాబాద్-500032	సి-18 (అడ్ హక్) తేది:26.10.2023	09/18 నుండి 03/2023	రూ. 2,08,491/-
49	52000660840000999	మెస్సర్స్ ఆర్9ఎస్ సెక్యూరిటీ సర్వీసెస్ & మ్యాన్‌పవర్ ఏజెన్సీ, ఇ.నం. 12-468,మెడిలైఫ్ హాస్పిటల్ సమీపాన, మంచిర్యాల, తెలంగాణ-504208	శ్రీ/శ్రీమతి నాగరాజు బొల్లా ఇ.నం. 12-468,మెడిలైఫ్ హాస్పిటల్ సమీపాన, మంచిర్యాల, తెలంగాణ-504208	సి-18 (అడ్ హక్) తేది:25.05.2023	04/18 నుండి 01/22	రూ. 5,02,425/-
50	52000660350001099	మెస్సర్స్ స్నేహ మ్యూచ్‌వల్లి ఎయిడెడ్ కో-ఆపరేటివ్ త్రిఫ్ట్, సొసైటీస్, ఫెడరేషన్ లిమిటెడ్ మదం పరిషత్, స్నేహ సంగం, హయత్‌నగర్ హైదరాబాద్-501505	శ్రీ/శ్రీమతి కొలుకులపల్లి భారతి మదం పరిషత్, స్నేహ సంగం, హయత్‌నగర్ హైదరాబాద్-501505	సి-18 (అడ్ హక్) తేది:07.02.2024	12/18 నుండి 09/23	రూ. 2,88,173/-
51	52000658140000999	మెస్సర్స్ డి.మహేశ్వర్ ఎలక్ట్రికల్స్, ఇ.నం. 5-132,బోల్‌ఘాట్ పల్యాణ్, అచ్చంపేట, నడెంపల్లె మహబూబ్‌నగర్-509375	శ్రీ/శ్రీమతి మహేశ్వర్ దాయల్, ఇ.నం. 5-132, బోల్‌ఘాట్ పల్యాణ్, అచ్చంపేట, నడెంపల్లె మహబూబ్‌నగర్-509375	సి-18 (అడ్ హక్) తేది:24.11.2023	10/18 నుండి 03/23	రూ. 2,75,468/-
52	52000653940000999	మెస్సర్స్ నవదుర్గ స్టీల్స్, ఇ.నం. 8-1-206/8 ఫ్లాట్ నం. 326/ఎ, ప్రగతికాలనీ, శివంటెంపుల్ వెనుక వైపు మైలార్‌దేవ్‌పల్లి, రాజేంద్రనగర్-500077	శ్రీ/శ్రీమతి సిరిమల్ల వంశీకృష్ణ ఇ.నం. 8-1-206/8, ఫ్లాట్ నం. 326/ఎ, ప్రగతికాలనీ,శివంటెంపుల్ వెనుక వైపు మైలార్‌దేవ్‌పల్లి, రాజేంద్రనగర్-500077	సి-18 (అడ్ హక్) తేది:29.09.2023	08/18 నుండి 03/23	రూ. 2,61,435/-
53	52000665500000999	మెస్సర్స్ నవనీత ఎంటర్ ప్రైజెస్, ఇ.నం. 2-15-188, ప్రశాంతినగర్, బీరప్పగూడ, ఉప్పల్ రంగారెడ్డి-500039	శ్రీ/శ్రీమతి కడమంచి నవనీత, ఇ.నం. 15-2-78/19, కురుమగూడ, సైదాబాద్, హైదరాబాద్-500059	సి-18 (అడ్ హక్) తేది:23.04.2024	03/19 నుండి 09/23	రూ. 2,65,650/-
54	52000669980001001	మెస్సర్స్ ఎంఎస్ ఫర్నిచర్, ఇ.నం. 2-4-100, పిల్లర్ నం. 178, ఉప్పర్‌పల్లి మెయిన్ రోడ్, రాజేంద్రనగర్, హైదరాబాద్-500048	శ్రీ/ శ్రీమతి మహ్మద్ మొయిన్, ఇ.నం 2-4-100, పిల్లర్ నం. 178, ఉప్పర్‌పల్లి మెయిన్ రోడ్, రాజేంద్రనగర్, హైదరాబాద్- 500048	సి-18 (అడ్ హక్) తేది:03.04.2024	04/19 నుండి 09/23	రూ. 2,83,957/-
55	52000592340001099	మెస్సర్స్ టైగర్ ఫెసిలిటి ప్రైవేట్ లిమిటెడ్, నం. 16-72/20/101/7/2, సంతోష్‌నగర్, నగర్ కాలనీ, బాలాజీనగర్-500087	శ్రీ ఫిరోజ్‌ఖాన్,నం. 16-72/20/101/7/2, సంతోష్‌నగర్, నగర్ కాలనీ, బాలాజీనగర్, హైదరాబాద్-500087	సి-18 (అడ్ హక్) తేది:10.10.2022	10/17 నుండి 03/22	రూ. 15,19,576/-
56	52000595430000999	మెస్సర్స్ ఎస్ఎస్ ఎంటర్ ప్రైజెస్, ఇ.నం. 7-36, ఎస్‌బిఐ ఇస్నాపూర్ ఎదురుగా, ఇస్నాపూర్ క్రాస్ రోడ్, సంగారెడ్డి -502307 (మొబైల్ : 99598 44844)	శ్రీ/శ్రీమతి బి.ఆంజనేయులు సి/ఓ మెస్సర్స్ ఎస్ఎస్ ఎంటర్ ప్రైజెస్,ఇ.నం. 7-36 ఎస్‌బిఐ ఇస్నాపూర్ ఎదురుగా, ఇస్నాపూర్ క్రాస్ రోడ్, సంగారెడ్డి -502307 (మొబైల్ : 99598 44844)	సి-18 (అడ్ హక్) తేది:13.05.2022	06/17 నుండి 09/21	రూ. 3,12,428/-
57	52000595910001302	మెస్సర్స్ సెవంత్ డే అడ్వెంటిస్ట్ హై స్కూల్ ఫైజ్ ఎడ్యూకేషన్ ట్రస్ట్, బ్యాంక్ కాలనీ, అల్లిపూర్, జహీరాబాద్-502220 (మొబైల్ : 99665 25276)	శ్రీ/శ్రీమతి వెలుపుల సజ్జనరావు, ఎస్‌డిఏ హైస్కూల్, క్యాంపస్, బ్యాంక్ కాలనీ, జహీరాబాద్-502220 (మొబైల్ : 99665 25276)	సి-18 (అడ్ హక్) తేది:03.11.2023	10/18 నుండి 03/23	రూ. 2,75,468/-
58	52000609140001303	మెస్సర్స్ కె.ఆర్ మాస్టర్స్ ఎడ్యూకేషనల్ సొసైటీ నల్గొండ # 8-110, ఇందిరానగర్, విట్యాల్ -508114. మొబైల్ :90595 11190	శ్రీ/శ్రీమతి ఎండి ఫైజుద్దీన్ # 8-110, ఇందిరానగర్, విట్యాల్ -508114. మొబైల్ :90595 11190	సి-18 (అడ్ హక్) తేది:29.03.2022	03/17 నుండి 09/21	రూ. 4,68,930/-
59	52000648680000999	మెస్సర్స్ శ్రీరామ షెడ్యూల్డ్ క్యాస్ట్ లేబర్ కాంట్రాక్ట్ కో ఆపరేటివ్ సొసైటీ, ఇ.నం. 18-7-181/ఎ/19 జెటర్ గౌలిపుర, నల్లపోచమ్మ బస్తీ, ఐంద్లగూడ, హైదరాబాద్-500053	శ్రీ/ శ్రీమతి ఎం. శ్రావణ్ కుమార్ ఇ.నం. 18-7-181/ఎ/19,జెటర్ గౌలిపుర, నల్లపోచమ్మ బస్తీ, ఐంద్లగూడ, హైదరాబాద్-500053	సి-18 (అడ్ హక్) తేది:27.02.2023	11/17 నుండి 03/22	రూ. 605220/-
60	52000646070000606	మెస్సర్స్ అర్హ సన్స్, ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ 302,ఫ్లాట్ నం. 51, Wchs లేఅవుట్ నం. 2, జూబ్లీహిల్స్,హైదరాబాద్-500033	శ్రీ/ శ్రీమతి తప్పెట వంశీధర్ రెడ్డి శ్రీ/ శ్రీమతి తప్పెట వంశీధర్ రెడ్డి 302, ఫ్లాట్ నం. 51, Wchs లేఅవుట్ నం. 2, జూబ్లీహిల్స్,హైదరాబాద్-500003	సి-18 (అడ్ హక్) తేది:13.03.2024	10/19 నుండి 09/23	రూ. 221760/-
61	52000646010001099	మెస్సర్ గమ్యం టెక్నాలజీస్ నం. 6-3-1099/1/14 & 5, 2వ అంతస్తు, ఫ్లాట్ నం. 205, లక మెలోడి అపార్ట్‌మెంట్స్, రాజ్‌భవన్ రోడ్, సోమాజీగూడ, హైదరాబాద్-500082	శ్రీ/శ్రీమతి ఆదెపు రాజేంద్రప్రసాద్, ఫ్లాట్ నం. 511, 5వ అంతస్తు, వరుణ్ స్వర్గం విల్లా, సోమాజీగూడ హైదరాబాద్-500082	సి-18 (అడ్ హక్) తేది:06.08.2024	05/19 నుండి 03/24	రూ. 200460/-
62	52000649620000999	మెస్సర్స్ గణేష్ మ్యాన్‌పవర్ సర్వీసెస్, 1-9-168/36/3, దినాకర్‌నగర్, వెస్ట్ వెంకటాపురం, అల్వాల్, తిరుమలగిరి,హైదరాబాద్-500010	శ్రీ/శ్రీమతి గణేష్ పోలాజ్ (మేనేజింగ్ పార్ట్‌నర్) 1-9-168/36/3,దినాకర్‌నగర్, వెస్ట్ వెంకటాపురం అల్వాల్, తిరుమలగిరి,హైదరాబాద్-500010	సి-18 (అడ్ హక్) తేది:06.10.2023	09/18 నుండి 03/23	రూ. 3,39,570/-
63	52000612060000911	మెస్సర్స్ అంబిలి టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఫ్లాట్ నం. 402ఎ, 4వ అంతస్తు, బ్లాక్-డి, స్ప్లెండర్ అపార్ట్‌మెంట్, గాజులరామారం, జీడిమెట్ల, హైదరాబాద్ 500055. (మొబైల్ : 96180 64477)	శ్రీ/శ్రీమతి అనిరుధ్ అరకోటు, ఫ్లాట్ నం. 302, ప్లాట్ నం. 141, ఆదిత్య రాష్ట్రే, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్-500073,(మొబైల్ : 96180 64477)	సి-18 (అడ్ హక్) తేది:04.12.2021	03/2017 నుండి 03/2021	రూ. 9,21,690/-
64	52000593690001302	మెస్సర్స్ న్యూ స్కాలర్ హైస్కూల్, మోరంపల్లి బంజర్, బుర్గం పహాడ్ మండల్, ఖమ్మం, 507114 (మొబైల్ : 9177298298)	శ్రీ/శ్రీమతి ఎం.సౌందర్య, ఎంపి బంజర్, బుర్గం పహాడ్ మండల్, ఖమ్మం, 507114 (మొబైల్ : 9177298298)	సి-18 (అడ్ హక్) తేది:02.06.2023	05/2018 నుండి 03/2023	రూ. 2,50,404/-
65	52000707430001009	మెస్సర్స్ అనంత పవర్ & ఇన్‌ఫ్రా ఐఎన్‌సి, 8-2-293/82/103, ఫ్లాట్ నం. 103, సాయిదత్త రెసిడెన్సీరోడ్ నం. 12, బంజారాహిల్స్, హైదరాబాద్ 500034.	శ్రీ/శ్రీమతి రాజవర్ధన్ రెడ్డి, 8-2-293/82/103, ఫ్లాట్ నం. 103, సాయిదత్త రెసిడెన్సీ, రోడ్ నం. 12, బంజారాహిల్స్, హైదరాబాద్ 500034,	సి-18 (అడ్ హక్) తేది:28.04.2025	05/2020 నుండి 09/2024	రూ. 2,44,860/-
66	52000709140001099	మెస్సర్స్ ఎస్‌జెడి ఫ్యాకల్టీ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ ఫ్లాట్ నం. 403, ప్లాట్ నం. 145, మూన్‌లైట్ రెసిడెన్సీ, సిద్దార్థనగర్,హైదరాబాద్-500038	శ్రీ/శ్రీమతి వివేక్ సాంబశివ బొల్లం ఫ్లాట్ నం. 403, ప్లాట్ నం. 145, మూన్‌లైట్ రెసిడెన్సీ, సిద్దార్థనగర్,హైదరాబాద్-500038	సి-18 (అడ్ హక్) తేది:18.08.2022	02/2019 నుండి 03/2023	రూ. 1,88,925/-
67	52000579540000999	మెస్సర్ విజయలక్ష్మి ఎంటర్ ప్రైజెస్ ఎస్ఎఫ్ నం. 311/1/ఎఫ్, ఫ్లాట్ నం. ఎస్2, షాప్ నం. 2, విజేత ఆర్కేడ్, జ్యోతినగర్, కర్మన్‌ఘాట్, సరూర్‌నగర్ హైదరాబాద్-500079	శ్రీ రామిడి వి రమణారెడ్డి, ఎస్ఎఫ్ నం. 311/1/ఎఫ్, ఫ్లాట్ నం. ఎస్2, షాప్ నం. 2, విజేత ఆర్కేడ్, జ్యోతినగర్, కర్మన్‌ఘాట్, సరూర్‌నగర్ హైదరాబాద్-500079	సి-18 (అడ్ హక్) తేది:29.03.2022	02/2017 నుండి 09/2021	రూ. 6,84,915/-
68	52000579310000008	మెస్సర్స్ టామోటో ఎస్ హాస్పిటాలిటీ ఎస్ ఫుడ్ & బెవరేజ్ సర్వీసెస్ 11-14-261/4/106, గాయత్రి నిలయం, చిత్రా లేఅవుట్, ఎల్బీనగర్, హైదరాబాద్ 500074	శ్రీమతి కోట్ల గీత 11-14-261/4/106, గాయత్రి నిలయం, చిత్రా లేఅవుట్, ఎల్బీనగర్, హైదరాబాద్ 500074	సి-18 (అడ్ హక్) తేది:29.03.2022	02/2017 నుండి 08/2021	రూ. 6,50,670/-
69.	52000652320001099	మెస్సర్స్ క్లైంట్ స్పేస్ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఎస్ఆర్‌టి-141, ఇ.నం. 7-2-362, సనత్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ-500018	శ్రీ/శ్రీమతి మెట్టుపల్లి వరలక్ష్మి ఎస్ఆర్‌టి-141, ఇ.నం. 7-2-362, సనత్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ-500018	సి-18 (అడ్ హక్) తేది: 18-08-2022	11/17 నుండి 03/22	రూ. 6,35,481/-
70.	52000578520001099	మెస్సర్స్ టిఎస్‌వి ప్రాజెక్ట్స్, ఫ్లాట్ నం. 13, శ్రీ సాయి కాలనీ, కుత్బుల్లాపూర్, హైదరాబాద్-500054	శ్రీ మారేడు వను, ఇ.నం. 49-376/2, బాల్‌రెడ్డి నగర్, చింతల్, హైదరాబాద్-500055	సి-18 (అడ్ హక్) తేది: 18-08-2022	05/2017 నుండి 03/2022	రూ. 3,47,655/-
71.	52000713040001001	మెస్సర్స్ శ్రీ పంకజన్న సైదులు ఇ.నం. 13-501/108, రాఘవేంద్ర కాలనీ, కళ్యాణపురి కాలనీ, ఉప్పల్-500039 మొబైల్ నం. 9666747387	మెస్సర్స్ శ్రీ పంకజన్న సైదులు ఇ.నం. 13-501/108, రాఘవేంద్ర కాలనీ, కళ్యాణపురి కాలనీ, ఉప్పల్-500039 మొబైల్ నం. 9666747387	సి-18 (అడ్ హక్) తేది: 02-08-2022	08/17 నుండి 03/22	రూ. 3,22,953/-
72.	52000630390001099	మెస్సర్స్ భాగ్య వంతీ దేవి ఎలక్ట్రికల్ వర్క్స్, ఇ.నం. 13-3-670, ప్రగతి నగర్, జియాగూడ-500006	శ్రీ/శ్రీమతి తేజావత్ హరిలాల్ ఇ.నం. 13-3-670, ప్రగతి నగర్, జియాగూడ-500006	సి-18 (అడ్ హక్) తేది: 25-05-2023	04/18 నుండి 01/22	రూ. 2,55,833/-
